02-01Pg1fB.qxd:02-01Pg1fB.qxd 01/01/01 8:50 AM Page 1


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఒంగోలు, : fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-1-2025 గురువారం సంపుటి: 30 సంచిక: 335 పేజీలు: 12 వెల: 6.50





ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహాకుంభ్ కోసం సాధువులు వస్తున్న దృశ్యం

# ఫిల్మ్‌హబ్‌గా అమరావతి

>> ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా పనితీరు మార్చుకుని ముందుకెళ్లాలని సిఎం చంద్రబాబు సూచించారు. జగన్ నవరత్నాలు అంటూ ఇచ్చిన హామీల్లో సిపిఎస్ రద్దు, మద్యపాన నిషేధం, రూ.3వేల ఫింఛన్ అమలు చేయలేదని చంద్రబాబు మండిపడ్డారు. జగన్ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేదని కానీ తాము 1వ తేదీనే ఇస్తున్నామని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీని అమలు చేస్తూనే జగన్ విధ్వాంసాన్ని సరిచేస్తూ, ఆర్థిక కష్టాలు అధిగమిస్తున్నామన్నారు. కీలక పదవులు కూడా జగన్ ఒకే సామాజికవర్గానికి ఇచ్చారని విమర్శించారు. ఇప్పుడు రాష్ట్రం నుంచి ఉన్న కేంద్రమంత్రి ఒబిసి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు బిసి, సిఎస్, డిజిపి, టిటిడి ఇఒ ఇలా అన్ని కీలక పదవుల్లో బిసిలున్నారని వెల్లడించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు వచ్చినా బిసిలకే అగ్రతాంబూలం ఉంటోందని స్పష్టం చేశారు.

# ఆరు నెలల్లో ఏంచేసానంటే..

>> రేగా పిఠాపురం సమగ్రాభివృద్ధి కోసం పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కళ్యాణ్ వెల్లడించారు. అలాగే పిఠాపురం నియోజకవర్గ ప్రజల అవసరాన్ని గుర్తించి ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని.. అందుకు అవసరమైన సిబ్బంది, మౌలిక సదుపాయాల కోసం రూ. 39.75 కోట్ల వ్యయానికి ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. అలాగే సామాన్యులకు అందుబాటులో ఉండేలా, శ్రీపాద వల్లభుల ఆశీస్సులతో తక్కువ ఖర్చుతో పెళ్లిళ్లు జరిపించేందుకు వీలుగా రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో టిటిడి కళ్యాణ మండపం మంజూరు చేసినట్లు తెలిపారు. గొల్లప్రోలులో తాగునీటి సమస్య పరిష్కారం కోసం పైప్ లైన్, మోటార్ల మరమ్మత్తుల కోసం రూ. 72 లక్షల విలువైన పనులు చేపట్టామని.. విద్యార్థులకు చదువుతో పాటుగా, క్రీడలలో ఆసక్తి పెంపొందేలా నియోజకవర్గంలోని 32 పాఠశాలలకు క్రీడా సామాగ్రి కిట్లను సిఎస్ఆర్ నిధులతో అందించామన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేలా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కోసం సివిల్ అసిస్టెంట్ సర్జన్, మెడికల్ ఆఫీసర్, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఒక జనరల్ డ్యూటీ అటెండర్‌ను నియమించినట్లు వెల్లడించారు. అలాగే నూతన ఎక్స్‌రేయూనిట్ ఏర్పాటుచేశామని.. పిఠాపురం ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ కళాశాలలో ఆర్వో ప్లాంట్ మరమ్మత్తులు చేయించి తాగునీటి సౌకర్యం కల్పించినట్లు వివరించారు.ఇక ఎన్నో ఏళ్లుగా పెద్ద సమస్యగా మారిన గొల్లప్రోలు డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా.. డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేలా చర్యలు మొదలు పెట్టామని పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. గొల్లప్రోలు ప్రాథమికోన్నత పాఠశాల కోసం రూ. 4 లక్షల సిఎస్ఆర్ నిధులతో పైప్ లైన్ ద్వారా నూతన ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. గొల్లప్రోలు ఎంపిపి పాఠశాలలో 1.75 లక్షల సిఎస్ఆర్ నిధులతో పెండింగ్ పనులు పూర్తిచేశామని.. చేబ్రోలు సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో రూ. 2 లక్షల దిలీళి నిధులతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు పవన్ కళ్యాణ్ వివరించారు.ప్రభుత్వ పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా గత ఆరున్నర నెలల కాలంలో జరిగిన కార్యక్రమాలు, అభివృద్ధి పనుల వివరాలు తెలియజేశానన్న డిప్యూటీ సిఎం.. భవిష్యత్తులో కూడా మీ ప్రేమ, మద్దతు ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు.

# కొత్త యేడాది అంకితం

>> యోజన పథకాన్ని 69,515 కోట్లకు పెంచామని వివరించారు. ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీకి రూ.800 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. సాంకేతికతను ఉపయోగించి త్వరితగతిన రైతుల పంటలకు పంటబీమా చెల్లింపు విధానానికి ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ తోడ్పడనుందని కేంద్ర మంత్రి అశ్వినీవైష్ణవ్ సమగ్రంగా వివరించారు. కొత్తఏడాది ప్రారంభం అయిన తొలిరోజు భేటీ అయిన కేంద్రకేబినెట్‌ను రైతులకు అంకితం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజనకింద దేశవ్యాప్తంగా నాలుగు కోట్లమంది రైతులు లబ్ధిపొందుతున్నారని మంత్రి ఈసందర్భంగా గుర్తుచేశారు. అలాగే 50 కిలోల బస్తా డిఏపి రూ.1350కే రైతులకు ప్రభుత్వం అందజేయ నున్నదని అన్నారు. ఈ డిఏపి ఎరువులపై అదనపు భారం కేంద్రమే భరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. డిఏపి ఎరువుల సబ్సిడీకి అదనంగా 3850 కోట్లు కేటాయించామన్నారు. ఇక పిఎం ఫసల్‌బీమాలో భారీ స్థాయిలో టెక్నాలజీ వినియోగానికి కూడా నిధుల కేటాయింపు జరిపారు. క్లెయిమ్ సెటిల్‌మెంట్ వివరాలకోసం కొత్త ఫండ్‌ను ఏర్పాటుచేసింది. ఫండ్‌ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ (ఫియాట్)పేరిట రూ.824.77 కోట్లు కేటాయించింది. ఎస్‌టెక్, విండ్స్ పేరిట పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలకు, టెక్నాలజీ వినియోగానికి ఈనిధులు వెచ్చిస్తారు. ప్రస్తుతం ఎపి, అస్సాం, హర్యానా, ఉత్తరప్రదేశ్; ఎంపి, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఈ యెస్‌టెక్ వ్యవస్థను అమలుచేస్తున్నాయి. ఇతర రాష్ట్రాలు కూడా ఈ టెక్నాలజీ వ్యవస్థనే అనుసరిస్తున్నాయి. యెస్‌టెక్, క్రాప్ కటింగ్‌ప్రయోగాలు సంబంధిత అంశాలను ఇపుడు క్రమేపీ తొలగిపోతాయి. యెస్‌టెక్ క్లెయిమ్ అంచనా, సెటిల్‌మెంట్లు 2023-24కు కూడా జరిగినట్లు కేంద్రం ప్రకటించింది. మధ్యప్రదేశ్ అయితే నూరుశాతం టెక్నాలజీ ఆధారిత దిగుబడులను రాబట్టింది.



బుధవారం వెంకటేశ్వరస్వామివారి చిత్రపటాన్ని సిఎం చంద్రబాబుకు వేదపండితులు అందిస్తున్న దృశ్యం

## నూతన సంవత్సరం సందర్భంగా సిఎం చంద్రబాబుకు

# టిటిడి వేదపండితులు ఆశీస్సులు

**విజయవాడ,జనవరి 1 ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరం సందర్భంగా టిటిడి అర్చకుల ఆశీర్వాదం పొందారు సిఎం చంద్రబాబు. సిఎం చంద్రబాబును ఉండవల్లిలోని ఆయన నివాసగృహానికి వెళ్లి టిటిడి వేదపండితులు వేదఆశీర్వచనం అందజేశారు.ఆయురారోగ్యాలతో సిఎం చంద్రబాబు కలకాలం ప్రజా సేవలో ముందుకు సాగాలని వేదపండితులు ఆయనకు ఆశీస్సులు అందించారు. రాష్ట్రం దినదినాభివృద్ధి పొందాలని ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తమ ఆశీస్సులు వ్యక్తం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.తిరుమల పవిత్రను కాపాడే రీతిలో ప్రభుత్వం టిటిడికి ప్రభుత్వానికి సహకరిస్తుందని చంద్రబాబు తెలిపారు.స్వామి దర్శనానికి,సేవకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల కోసం మరిన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ శ్యామలరావు పాల్గొన్నారు. సిఎం చంద్రబాబుకు టిటిడి క్యాలెండర్, డైరీ, శ్రీవారి చిత్రపటాన్ని టిటిడి ఇఒ అందజేశారు.

# ఇక పిఎం కిసాన్ నిధి ఒక్కోరైతుకు రూ.10వేలు

**న్యూఢిల్లీ, జనవరి 1:** దేశవ్యాప్తంగా అమలుచేస్తున్నప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌యోజనకు కొత్తసంవత్సరంలో మోడీ మరికొన్ని జవసత్వాలు చేకూరుస్తున్నారు. పిఎం కిసాన్ సమ్మాన్ నిధికింద అన్నదాతలకు ఇప్పటివరకూ ఆరువేల రూపాయలు పెట్టుబడి సాయం అందిస్తున్నారు. రూ.2వేల చొప్పునమూడు విడతల్లో అందుతున్న ఈసాయం ఇకపై పదివేల రూపాయలు నేరుగా వారి ఖాతాల్లోనే జమచేయనున్నట్లు ప్రధానిమోడీ తన సోషల్‌మీడియా 'ఎక్స్'ఖాతాలో వివరించారు. రైతులను ఆదుకునేందుకు ఈ నిధిని పెంచామన్నారు. దీనివల్ల దేశంలో పదికోట్లమందికిపైగా సన్న, చిన్నకారు రైతులకు మేలు జరుగుతుంది. కొత్తసంవత్సరం ప్రారంభంలోప్రధాని స్వయంగా ఈ నిర్ణయాన్నిప్రకటించడంతో రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. రైతులకు పంటసాయం కింద విశిష్ట ప్రయోజనం అందిస్తున్న ఈపథకం కింద ఇప్పటివరకూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 18 వాయిదాలు చెల్లించింది. కొత్త సంవత్సరం ఫిబ్రవరిలో 19వ వాయిదా జమచేయాలని కూడా కేంద్రం కసరత్తులు ముమ్మరం చేసింది. అయితే ఈమొత్తం జమచేసేందుకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ త్వరలో ప్రవేశపెట్టే 2025-26 బడ్జెట్‌లోప్రకటించాల్సిన అవసరం ఉంది. ఈదిశగా బడ్జెట్‌లోకూడా ఈ పిఎం కిసాన్‌కు నిధులు కేటాయించేవిధంగా మోడీ సర్కారు ప్రయత్నాలుచేస్తున్నట్లు సమాచారం.

# మావోయిస్టు కీలక నేత తారక్క లొంగుబాటు

**గడ్చిరోలి(మహారాష్ట్ర), జనవరి 1:** మావోయిస్టు పార్టీకేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ భార్య విమలచంద్ర సిదాం అలియాస్ తారక్క మహారాష్ట్ర సిఎం ఎదుట బుధవారం లొంగిపోయింది. ప్రస్తుతం ఆమె మావోయిస్టుపార్టీ స్పెషల్‌జోనల్ కమిటీ సభ్యురాలిగా ఉన్నారు. పెదపల్లి జిల్లాకేంద్రానికి చెందిన మల్లోజుల కోటేశ్వరరావు,మల్లోజుల వేణుగోపాల్ అన్నదమ్ములు కాగా కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీ మావోయిస్టుపార్టీ సెంట్రల్‌కమిటీ సభ్యుడిగా పనిచేసారు. ఆయన పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు వదిలాడు. ప్రస్తుతం వేణుగోపాల్ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. తారక్క అలియాస్ విమల 1983లో పీపుల్స్‌వార్‌లోచేరారు. ప్రస్తుతం ఆమెపై నాలుగు రాష్ట్రాల్లో 170కి పైగా కేసులు నమోదయినట్లు పోలీసులు చెపుతున్నారు. రూ.కోటి వరకూ ఆమెపై రివార్డు కూడా ఉంది.

గడ్చిరోలిలో జరిగిన కార్యక్రమంలో తారక్క మరో 11 మంది మావోలతోకలిసి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ ఎదుట లొంగిపోయారు. రూ.1.03 కోట్ల రివార్డును సిఎం వారికి పంపిణీచేసారు. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన సి60 కమాండోలు అధికారులను కూడా సత్కరించారు. మావోయిస్టుల లొంగుబాటునేపథ్యంలో త్వరలోనే మహారాష్ట్ర నక్సల్స్‌నుంచి విముక్తిపొందుతుందని ఆశాభావం వ్యక్తంచేసారు.

గడ్చిరోలిజిల్లాలో మావోయిస్టుకార్యకలాపాలను పోలీసులు దాదాపుగా నిర్మూలించారన్నారు. ఉత్తర గడ్చిరోలి జిల్లాలో నక్సల్స్ కార్యకలాపాలను పోలీసులు మొత్తం కట్టడిచేసారని గడ్చిరోలి ప్రస్తుతం మావోయిస్టు కార్యకలాపాలకు దూరంగాఉందన్నారు. త్వరలోనే దక్షిణ గడ్చిరోలి నక్సల్స్‌నుంచి విముక్తి పొందుతుందన్నారు. రాజ్యాంగ సంస్థలద్వారానే తమకు న్యాయం జరుగుతుందని మావోయిస్టులు ఇపుడు విశ్వసిస్తున్నారని సీఎం ఫడ్నవిస్ అన్నారు.

# నేటినుంచే 'ఫార్ములా' విచారణ

## తొలుత బిఎల్‌ఎన్ రెడ్డి, రేపు అర్వింద్ కుమార్ హాజరు, 7న ఇడి ఎదుటకు కెటిఆర్

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసు కేసుపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) గురువారం నుంచి విచారణ ప్రారంభించనుంది. మొదటి రోజు విచారణకు హెచ్‌ఎండిఎ విశ్రాంత అధికారి బిఎల్‌ఎన్ రెడ్డి హాజరుకానుండగా మూడవ తేదీ నాడు సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్ హాజరు కానున్నారు. ఈ నెల ఏడవ తేదీన మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ నేత కెటిఆర్ హాజరవాల్సి వుంది. ఫార్ములా ఈ కార్ రేసులో 55 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులు ప్రైవేటు సంస్థకు బదిలీ అవడం, ఇందులో 45 కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీ రూపంలో వెళ్లడంతో దీనిపై ఎసిబి మొదట కేసు నమోదు చేయగా అనంతరం రంగంలో దిగిన ఈడీ అధికారులు ఇందులో మనీలాండరింగ్, ఫెమా సెక్షన్ల కింద నేరుగా కేసు నమోదు చేసి విచారణ చేబట్టింది.

రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫార్ములా ఈ కార్ రేసు కేసుపై ఓవైపు ఎసిబి విచారణ సాగుతుండగానే ఇడి దర్యాప్తు గురువారం నుంచి ప్రారంభం అవ నుండడంతో ఈ అంశం కొత్త మలుపులు తిరిగే వీలుంది. మొదట దీనిపై ఎసిబి అధికారులు కేసు నమోదు చేయడం తెలిసిందే. ఇందులో నిందితులుగా కెటిఆర్, అర్వి ంద్ కుమార్, బిఎల్‌ఎన్ రెడ్డిలను ఎసిబి చేర్చింది. వీరిపై అవి నీతి నిరోధక చట్టంలోని 13 (1) (ఎ), 13 (2), బిఎన్‌ఎస్ సెక్షన్ 409, 120 బి సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. ఇక ఈ కేసులో ఈ కేసులో నాటి మంత్రి కెటిఆర్‌పై ఎసిబి తీవ్రమైన అభియోగాలు మోపింది. కేబినెట్‌తో పాటు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా 55 కోట్ల రూపాయలను చెల్లించడం. ఇందులో 45 కోట్ల రూపాయలను విదేశీ సంస్థకు విదేశీ కరెన్సీ రూపంలో చెల్లించడం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని ఎసిబి అభియోగాలు మోపింది. దీనివల్ల హెచ్‌ఎండిఎకు మరో ఎనిమిది కోట్ల రూపాయలు నష్టంవాటిల్లిందని ఎసిబి వెల్లడించింది. ఈ కేసులో హెచ్‌ఎండిఎ నాటి బా స్‌గా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్, విశ్రాంత ఛీఫ్ ఇంజనీర్ బిఎల్‌ఎన్ రెడ్డిలు రూల్ బుక్‌ను అమలు చేయకుండా కెటిఆర్ చెప్పినదానికి గుడ్డిగా సంతకం పెట్టారని ఎసిబి అభియోగాలు మోపింది. ఈ కేసులో ఫిర్యాదిదారుగా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ దానకిషోర్ వాంగ్మూలా న్ని నమోదు చేయడంతో పాటు దీనిపై అప్పట్లో జరిగిన లావాదేవీల రికార్డులను జప్తు చేశారు. ఓవైపు ఎసిబివిచారణ సాగుతుండగానే గత నెల 28వ తేదీన ఇడి రంగంలో దిగి కెటిఆర్. అర్వింద్ కుమార్, బిఎల్‌ఎన్ రెడ్డిలకు నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని కోరడం సంచలనం రేపింది. దీనిపై విచారణకు దిగిన ఈడీ అధికారులు ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించిన కేసులో హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో గల ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు నుంచి బ్రిటన్‌లోని ప్రైవేటు సంస్థకు జరిగిన 45 కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ బదిలీ అడ్డగోలుగా జరిగిందని తేల్చారు. ఇదంతా మనీలాండరింగ్, ఫెమా ఉల్లంఘటన చట్టం కిందకు వస్తుందని ఈడీ ని ర్ధారించి దీనిపై కెటిఆర్, అర్వింద్ కుమార్, బిఎల్‌ఎన్ రెడ్డిలకు నోటీసులు ఇచ్చింది. ఆర్‌బిఐ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన విదేశీ కరెన్సీ చెల్లింపులు కచ్చితంగా పిఎంఎల్ఎ ఫెమా ఉల్లంఘన కిందకు వస్తుందని ఇడి భావిస్తోంది.

## రాజధానికి గుర్తింపు

>> ఏపీ రాజధాని అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం ప్రస్తుతం రూ.30,000 కోట్లకు పైగా విలువైన పనుల కోసం టెండర్లు పిలిచే దిశగా చర్యలు తీసుకుంటోంది. రాజధాని నిర్మాణంలో అంతర్జాతీ సంస్థల భాగస్వామ్యాన్ని పెంచుతామని చంద్రబాబు స్పష్టం చేసారు. ఇక సాధారణ అంశాలపై ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ 2024 చరిత్ర తిరుగరాసిన సంవత్సరమన్నారు.

## సిఎం చంద్రబాబు భేటీ

>> రాష్ట్రంలో శాంతి భద్రతల అంశాన్ని వారు చర్చించినట్లు చెబుతున్నారు.పోలవరం ప్రాజెక్టు అంశంకూడా ఇరువురిమధ్య ప్రస్తావనకు వచ్చిందంటున్నారు.ప్రాజెక్టునిర్మాణానికి విడుదలైన నిధులు, అంచనా అంశాలు సిఎం వివరించారు.

# సామాన్యునికే పెద్దపీట!

>>మదిలో ఉంది. ప్రతి భక్తుడు గోవిందుని దర్శనానంతరం తిరుగుప్రయాణంలో సంతోషంగా వెళ్లాలనే ఆకాంక్షతో అధికారులు కసరత్తు చేపట్టారు. రానున్న కొంతకాలంలో సాధారణ సర్వదర్శనమ్ భక్తులకేగాక టైమ్‌స్లాట్ సర్వదర్శనం భక్తులకు స్వామి దర్శనమ్ రెండుగంటల్లోపే చేయించాలని బలమైన నిర్ణయంతో ఉన్నారు. ఆలయంలోపల గంటకు సరాసరి 4,500మంది భక్తులకు ఆనందనిలయుడ్ని మహాలఘులో దర్శించుకునే వెసలుబాటు ఉంది.

**రెండుగంటల్లోపే స్వామి దర్శనమ్!:**

కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని క్షణకాలం దర్శనం కోసం దేశవిదేశాలనుండి రోజువారీగా తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపయింది.రోజూ లక్షమందివరకు భక్తులు వస్తున్నారు. వీరిలో దాదాపు 30వేలమందివరకు సాధారణ సర్వదర్శనమ్‌లోనే స్వామివారిని దర్శనం చేసుకొంటున్నారు.ఈ నేపధ్యంలో రోజువారీగా 80వేలమంది వరకు మాత్రమే భక్తులకు తిరుమలేశుని దర్శనమ్ చేయించే అవకాశం కలుగుతోంది. మిగిలిన మరో 30-40వేలమందిభక్తులు వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనో, ఆరుబయటే నిరీక్షణ తప్పడం లేదు. రెట్టింపవుతున్న భక్తులకు సకాలంలో ,తక్కువ సమయంలో ఆ దేవుని దర్శనమ్ చేయించాలనే మంచి ఆలోచనతో ఏఐ పనితీరు అమలుచేసే దిశగా అడుగులు వేస్తున్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లలోనికి అనుమతించిన భక్తులకు వీలైనంత వరకు 2-3గంటల్లోనే దర్శనమ్ ముగించేలా చూడటం ఇప్పుడు అధికారుల ముందున్న పెద్ద సవాల్. ఈనెలలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలు పూర్తయిన తరువాత ఏఐ పనితీరుపై వేగవంతం చేసి అమలుచేసేందుకు సంసిద్ధులవుతున్నారు.

# పేర్ని జయసుధ విచారణ

>> ట్టారు. ఆ క్రమంలో దస్త్రాల్లో ఉన్న బియ్యం బస్తాల నిల్వలకు.. గోడౌన్లలో ఉన్న సరకుకు భారీ తేడా ఉన్నట్లు గుర్తించారు. దాదాపు వేలాది బియ్యం బస్తాల తేడా ఉండడంతో... పేర్ని నాని సతీమణికి నోటీసులు జారీ చేశారు. వే బ్రిడ్జిలో సమస్యలు ఉన్నాయని.. అందువల్ల ఈ తేడా అంటూ పేర్ని నాని పౌర సరఫరాల శాఖ అధికారులకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. మళ్లీ అంతలోనే రేషన్ బియ్యం ఎంత మాయం అయిందో అంతకు నగదు చెల్లించేందుకు పేర్ని నాని సతీమణి జయసుధ సుముఖత వ్యక్తం చేశారు. దీంతో రూ.1.70 కోట్ల నగదు డీడీని ప్రభుత్వానికి చెల్లించారు. ఇంకోవైపు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ రంగంలోకి దిగి... తనిఖీలు చేపట్టారు. దాంతో మరిన్ని బస్తాలు మాయమైనట్లు గుర్తించి... ఆ నగదు కూడా చెల్లించాలంటూ పేర్ని జయసుధకు నోటీసులు జారీ చేశారు.

ఇంతలో ఈ వ్యవహారంలో పేర్ని జయసుధ అరెస్ట్‌కు రంగం సిద్ధమైంది. దాంతో ఆమె జిల్లా కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఆమెకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది కోర్టు. అయితే పోలీస్ విచారణకు సహకరించాలంటూ కోర్టు ఆమెకు సూచించింది. ఈ నేపథ్యంలో ఈ కేసు విచారణకు తన న్యాయవాదులతో కలిసి పేర్ని జయసుధ పోలీస్ విచారణకు హాజరయ్యారు. బియ్యం మాయం కేసులో పలువురిని పోలీసులు విచారించారు.ప్రస్తుతానికి జమసుధ విచారణ పూర్తయిందని,ఆమెను మరో పర్యాయం విచారణకు పిలిపించే అవకాశ ఉందని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏసు బాబు తెలిపారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 01/01/2025
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 902921
2nd Prize Rs.7000/- 05593
3rd Prize Rs.3500/-
11493 37262 42560 46308 55828
57853 69235 76566 85809 97112
4th Prize Rs.200/-
0689 1451 4591 5114 6546
6782 7256 7278 7455 8021
5th Prize Rs.100/-
0057 0440 3241 5212 6806
6922 7317 7530 8406 8676
6th Prize Rs.50/-
0044 1291 3130 4975 6434 8378
0065 1443 3215 5156 6721 8498
0395 1549 3396 5292 6793 8716
0419 1834 3410 5322 6930 8916
0439 1889 3464 5443 6942 8936
0569 2107 3551 5686 7189 8956
0605 2166 3863 5711 7672 8991
0613 2199 3870 5734 7698 9131
0616 2483 4009 5839 7783 9184
0784 2508 4077 5984 7813 9278
0786 2550 4294 6014 7842 9441
0820 2567 4316 6054 7935 9557
0952 2596 4354 6146 8134 9634
1085 2790 4400 6170 8277 9777
1095 2866 4430 6174 8322 9940
1111 2925 4557 6212 8353
1266 2994 4571 6296 8363

SINGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 454665
2nd Prize Rs.7000/- 11011
3rd Prize Rs.3500/-
20976 30701 33517 37293 43950
44116 49946 57404 81256 96741
4th Prize Rs.200/-
0466 2637 2897 3810 4203
4447 5188 5684 7942 9638
5th Prize Rs.100/-
0024 0419 0744 0900 1391
2407 4898 7770 8918 9229
6th Prize Rs.50/-
0179 1810 3180 5575 7163 8945
0269 1842 3189 5806 7175 8965
0414 1865 3394 5834 7253 8979
0503 1875 3398 6024 7365 9014
0521 2073 3512 6072 7394 9228
0545 2256 3918 6316 7407 9504
0884 2280 4057 6335 7425 9536
0968 2386 4072 6503 7705 9557
0974 2470 4298 6504 7796 9564
1268 2528 4800 6716 7806 9607
1350 2556 4810 6746 7952 9625
1360 2590 5015 6753 8022 9643
1601 2669 5107 6893 8053 9647
1695 2747 5314 6927 8054 9848
1707 2843 5345 6940 8388 9960
1741 2928 5518 7084 8750
1751 2988 5525 7090 8794

KUIL SERIES Dr No:27
1st Prize Rs.100000/- 847224
2nd Prize Rs.7000/- 10192
3rd Prize Rs.3500/-
11068 11204 22326 24001 39365
47903 59421 72049 80443 86741
4th Prize Rs.200/-
0287 0678 2679 3693 5161
5703 7047 8563 8753 9025
5th Prize Rs.100/-
0227 0677 1964 2574 3665
6187 6767 7990 8413 9391
6th Prize Rs.50/-
0075 1654 3111 4511 6459 8263
0100 1720 3177 4541 6514 8485
0375 1823 3196 4850 6795 8516
0475 1874 3225 4932 6824 8681
0505 1894 3226 4995 6846 8833
0788 1916 3258 5015 7003 8857
0872 2051 3452 5035 7090 8879
0889 2098 3469 5093 7181 9046
0951 2206 3550 5129 7314 9068
0954 2303 3659 5350 7475 9095
0987 2309 3806 5381 7524 9105
1027 2353 3839 5401 7633 9336
1086 2417 3860 5708 7673 9727
1463 2423 3894 5719 7863 9744
1493 2585 3958 5876 7920 9924
1555 2974 4338 6026 7933
1575 2978 4386 6183 8257

ROSA SERIES Dr No:27
1st Prize Rs.100000/- 433660
2nd Prize Rs.7000/- 15379
3rd Prize Rs.3500/-
31225 45483 46059 52682 54886
59265 76041 88654 97580 98438
4th Prize Rs.200/-
3784 5024 5214 5639 5928
6691 7431 7903 9264 9488
5th Prize Rs.100/-
0131 0205 1057 1571 4456
5941 6044 7595 8779 8886
6th Prize Rs.50/-
0055 2487 4052 5529 7193 8850
0160 2491 4053 5560 7247 8967
0495 2561 4130 5819 7425 9101
0611 2641 4194 5947 7606 9157
0663 2765 4436 5948 7743 9159
1111 2838 4455 6075 7806 9216
1161 2878 4643 6169 7892 9226
1267 2945 4677 6216 7900 9451
1302 2961 4720 6526 7981 9625
1311 3034 4741 6603 7995 9649
1747 3053 4799 6725 8109 9794
2124 3068 5124 6766 8114 9865
2129 3088 5281 6778 8266 9879
2244 3125 5318 6790 8614 9892
2295 3186 5397 6794 8721 9994
2406 3413 5455 6917 8818
2460 3719 5466 6994 8836

DEAR SERIES Dr No:27
1st Prize Rs.100000/- 572487
2nd Prize Rs.7000/- 87334
3rd Prize Rs.3500/-
19153 19233 36972 53511 58679
60101 82744 87071 93040 97094
4th Prize Rs.200/-
0598 3371 4451 5190 5736
6377 6483 8092 8287 8551
5th Prize Rs.100/-
0791 1419 3198 4867 5362
6723 7936 8177 9263 9806
6th Prize Rs.50/-
0181 1874 3697 6254 7978 9105
0343 1917 3731 6525 8006 9150
0368 2005 3865 6607 8007 9220
0405 2113 4242 6627 8107 9374
0559 2176 4601 6705 8128 9450
0584 2284 4606 6830 8164 9521
0617 2369 4618 6895 8282 9571
0743 2445 4745 6919 8302 9578
0757 2526 4749 6964 8324 9592
0899 2617 4808 7073 8389 9614
1113 2661 5037 7180 8454 9761
1164 2683 5414 7490 8456 9798
1210 2737 5511 7505 8702 9874
1238 2791 5538 7734 8745 9962
1258 2916 5881 7735 8808 9970
1432 3455 5910 7752 9008
1807 3472 6104 7967 9058

THANGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 828922
2nd Prize Rs.7000/- 60163
3rd Prize Rs.3500/-
00695 01262 02936 29564 31586
57615 63642 66350 74414 95437
4th Prize Rs.200/-
0598 2107 3684 3824 3877
4775 5226 5595 7127 7998
5th Prize Rs.100/-
1678 1831 2223 2242 3767
3860 4053 5944 8541 9054
6th Prize Rs.50/-
0039 1317 2920 5301 7399 8836
0089 1334 2944 5311 7557 8837
0198 1411 2960 5362 7613 8867
0333 1433 3038 5554 7722 9002
0378 1484 3275 5669 7724 9106
0415 1807 3285 5684 7848 9136
0463 1834 3294 5860 8029 9164
0508 1890 3675 6006 8098 9340
0658 2250 4153 6209 8166 9401
0772 2284 4315 6586 8168 9524
0867 2288 4385 6588 8188 9568
0895 2334 4401 6672 8220 9603
0975 2347 4691 7062 8348 9807
1075 2594 4714 7084 8387 9919
1101 2638 4773 7274 8535 9975
1238 2793 4959 7312 8585
1316 2851 4983 7394 8800

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/01/2025
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 967383
2nd Prize Rs.7000/- 18357
3rd Prize Rs.3500/-
02487 25823 30917 50398 50787
61689 67729 75250 83187 98248
4th Prize Rs.200/-
0103 0728 0879 1060 1367
1683 2114 5186 6651 9677
5th Prize Rs.100/-
0174 0336 1700 2807 5037
6820 7405 7906 8156 9590
6th Prize Rs.50/-
0064 2353 3950 5875 6632 8866
0083 2554 4231 5952 6636 8914
0197 2696 4364 5997 6728 9044
0232 2698 4390 6018 7037 9052
0450 2732 4581 6024 7229 9082
0664 2854 4631 6055 7496 9097
0786 2959 4740 6083 7557 9106
0788 3080 5009 6170 7651 9317
0817 3240 5053 6354 7669 9384
0883 3332 5509 6384 7768 9481
1300 3362 5548 6388 7892 9674
1531 3427 5566 6430 8176 9703
1609 3437 5600 6505 8288 9720
1811 3554 5646 6533 8510 9741
1924 3566 5815 6546 8678 9913
2154 3583 5826 6562 8728
2182 3871 5841 6569 8736

NALLANERAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 124307
2nd Prize Rs.7000/- 49676
3rd Prize Rs.3500/-
01922 12911 15168 34227 39732
43781 44279 84624 87456 98858
4th Prize Rs.200/-
0689 1541 1933 3305 5002
6442 6581 6800 7985 8521
5th Prize Rs.100/-
0969 1548 2485 3589 4062
5737 7193 8871 9064 9629
6th Prize Rs.50/-
0098 1763 3300 5416 6630 8059
0139 1961 3323 5468 6646 8163
0189 1971 3386 5541 6735 8203
0195 1982 3398 5575 6773 8405
0260 2052 3494 5686 6916 8417
0406 2087 3570 5746 7126 8444
0550 2273 3637 5789 7144 8575
0620 2347 3744 5891 7245 8745
0761 2418 3751 5896 7448 8760
0879 2481 3870 5912 7502 8772
0958 2672 3953 6035 7661 8864
1002 2750 3997 6101 7682 9078
1019 2826 4022 6199 7827 9294
1047 2866 4398 6240 7829 9474
1642 2935 4614 6355 7871 9479
1710 3176 4618 6381 7952
1743 3269 5174 6557 7976

KUMARAN SERIES Dr No:27
1st Prize Rs.100000/- 624682
2nd Prize Rs.7000/- 44966
3rd Prize Rs.3500/-
05892 10961 26134 39735 46023
48184 57950 66027 70503 93859
4th Prize Rs.200/-
0331 0529 1246 1550 1551
1938 2413 3133 5045 5487
5th Prize Rs.100/-
1009 1984 2701 2865 3910
5072 6182 7491 8422 8881
6th Prize Rs.50/-
0037 2122 3727 4570 6581 8735
0098 2134 3780 4764 6792 8820
0109 2350 3790 4782 6805 8846
0163 2423 3802 4814 6930 8857
0405 2447 3808 4878 7180 9037
0440 2607 3844 4896 7278 9092
0521 2800 3862 4934 7307 9190
0613 2955 3868 5183 7587 9296
0734 2977 3967 5292 7634 9335
0790 2986 4013 5416 7759 9485
1108 2998 4086 5519 7771 9548
1120 3022 4148 5590 7866 9573
1430 3334 4209 5603 7926 9657
1514 3347 4236 5921 8349 9878
1526 3362 4295 5947 8426 9921
1693 3376 4342 6322 8539
1731 3669 4398 6532 8714

VISHNU SERIES Dr No:27
1st Prize Rs.100000/- 236378
2nd Prize Rs.7000/- 62308
3rd Prize Rs.3500/-
05900 22898 35267 52984 66302
68295 71879 81973 87675 90642
4th Prize Rs.200/-
0187 0705 2316 2351 4854
6250 6930 7681 9069 9249
5th Prize Rs.100/-
1308 3621 4347 4827 5256
5504 6569 9034 9315 9614
6th Prize Rs.50/-
0053 1300 2273 4584 6850 8257
0238 1346 2514 4967 6973 8380
0364 1395 2534 5035 6978 8502
0601 1466 2730 5071 7164 8523
0607 1519 3442 5097 7250 8627
0638 1665 3471 5175 7251 8893
0745 1666 3719 5467 7288 8951
0749 2017 3778 5522 7323 8952
0768 2060 3920 5578 7685 8965
0780 2068 4087 5677 7693 9044
0941 2093 4153 5771 7708 9346
1022 2110 4239 5839 7939 9589
1063 2118 4298 5948 7983 9740
1087 2137 4418 6366 8080 9770
1097 2138 4492 6632 8193 9927
1215 2182 4537 6636 8236
1273 2195 4571 6693 8239

SWARNALAXMI SERIES Dr No:27
1st Prize Rs.100000/- 859206
2nd Prize Rs.7000/- 94110
3rd Prize Rs.3500/-
15705 26478 37573 48814 59770
61385 61722 72998 83159 83794
4th Prize Rs.200/-
0187 0343 0390 1199 4277
4583 5488 6285 6430 6558
5th Prize Rs.100/-
0049 0165 1486 2147 2654
3828 4989 5727 7642 8692
6th Prize Rs.50/-
0007 2392 4173 5714 7551 9175
0189 2447 4288 5828 7587 9304
0656 2487 4289 5897 7626 9312
0672 2515 4328 6068 7656 9331
0803 2604 4342 6118 7832 9417
0809 3237 4424 6231 7883 9459
0856 3402 4545 6266 8017 9474
1026 3409 4622 6270 8027 9484
1113 3604 4858 6305 8115 9514
1210 3647 4898 6628 8186 9540
1222 3688 5014 6651 8295 9690
1497 3747 5054 7052 8553 9745
1514 3787 5357 7071 8656 9757
1719 3795 5495 7113 8721 9780
1746 4022 5588 7166 8915 9914
2113 4044 5621 7174 9012
2314 4172 5700 7376 9023

LION SERIES Dr No:27
1st Prize Rs.100000/- 836264
2nd Prize Rs.7000/- 69486
3rd Prize Rs.3500/-
14436 25520 36738 47400 58702
69854 71401 71975 82832 93551
4th Prize Rs.200/-
0234 1161 1903 3518 4241
4769 6214 8250 8880 9940
5th Prize Rs.100/-
0376 0659 1717 3556 5476
5994 6523 8057 9864 9891
6th Prize Rs.50/-
0073 2011 4585 6484 7459 8805
0198 2208 5093 6526 7463 8883
0219 2427 5242 6564 7622 8983
0224 2499 5382 6614 7669 9024
0326 2664 5669 6629 7789 9038
0353 2736 5677 6660 7854 9124
0791 2838 5746 6933 7886 9175
0846 2877 5864 6989 7934 9208
1030 3227 6197 7062 8122 9277
1289 3301 6243 7086 8148 9297
1318 3415 6365 7188 8220 9308
1418 3599 6369 7200 8301 9550
1423 3690 6427 7233 8361 9562
1676 3918 6431 7408 8385 9683
1687 4272 6460 7417 8387 9926
1795 4331 6465 7438 8605
1976 4335 6475 7445 8715


## వారం - వర్జ్యం

తేది : 02-01-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
తదియ రా.1.09
శ్రవణం రా.11.10
వర్జ్యం : రా.3.02-4.34
దు.ఉ.10.28-11.22, 2) మ.2.54-3.38
శుభసమయం : ఉ.8.30-9.15,
సా.2.50-3.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. అందరిలోనూ గుర్తింపు లభిస్తుంది.

**వృషభం:**చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. భూములు కొనుగోలు.

**మిథునం:** కార్యాలయంలో చికాకులు కొంతవరకు తొలగిపోతాయి. వస్తులాభం.

**కర్కాటకం :** రాజకీయ, కళారంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. వృత్తిలో అభివృద్ధి సాధిస్తారు.

**సింహం:** ప్రయాణ సమయాలలో వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహించండి.

**కన్య :** వృత్తి, వ్యాపార కార్యాలయాలలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటు చేసుకున్నా సర్దుబాటు చేసుకొంటాయి.

**తుల :** కట్టుదిట్టమైన ప్రణాళికలు ఉన్నప్పటికీ సాంకేతిక లోపాలు చోటు చేసుకుంటాయి.

**వృశ్చికం:** అవసరాలకు తగినంత ధనమును కలిగి ఉంటారు. ఇంటా బయటా మీదే పైచేయిగా వుంటుంది.

**ధనుస్సు:**కలిసి ఉంటే కలదు సుఖం అని భావిస్తారు. అందరిని కలుపుకుంటారు.

**మకరం:** సోదరీ సోదరీమణులకు మీ ఇంటిలో ఆతిథ్యమిచ్చి గౌరవిస్తారు. వస్తుసేకరణ.

**కుంభం:** స్త్రీ సంబంధమైన తగాదాలు ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వాహన యోగం,

**మీనం :** పిల్లల విషయంలో మీరు ఆశించిన శుభఫలితాలు కనబడతాయి.సన్నియితుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

2-1Pg3exHMNWJQE.qxd:2-1Pg3exHMNWJQE.qxd 01/01/01 9:56 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు, : fb.com/vaartha
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
2-1-2025 గురువారం సంపుటి: 30 సంచిక: 335 పేజీలు: 12 వెల: 6.50

అతిపెద్ద సోలార్ వాల్ నిర్మిస్తున్న చైనా
సైబర్ నేరాలకు అడ్డాగా మారిన వాట్సప్ 11



## రైతు సంక్షేమానికే
# కొత్త యేడాది అంకితం

ఫసల్ బీమా యోజనకు కేటాయింపులు పెంపు

విండ్స్, ఎస్‌టెక్ వ్యవస్థల్లో ఈశాన్యానికి ప్రాధాన్యం

కేంద్ర కేబినెట్ నిర్ణయాలు

**న్యూఢిల్లీ, జనవరి 1:** కొత్తఏడాది ప్రారంభంనుంచే రైతుల సంక్షేమం కోసంఎన్డీయే సర్కారు కొత్త నిర్ణయాలు ప్రకటించింది. ఓపక్క ఢిల్లీ–పంజాబ్ సరిహద్దుల్లో రైతు జగ్‌జీత్‌సింగ్ ధల్లేవాల్ నిరవధిక దీక్ష చేస్తున్న సమయంలో కేంద్ర కేబినెట్ నిర్ణయాలు రైతాంగానికి ఊరటనిచ్చేవిగానే ఉన్నాయని నాయకులు పేర్కొంటున్నారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కేబినెట్ వివరాలను బుధవారం మీడియాకు వివరించారు. దేశవ్యాప్తంగా రైతులకోసం చేపట్టిన ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేబినెట్ తీర్మానించింది. ప్రధాని ఫసల్‌బీమా >>2

# ఫిల్మ్‌హబ్‌గా అమరావతి

గత 6 నెలల్లో 4 లక్షల కోట్ల పెట్టుబడులురాక

పోలవరంతో పాటు మరిన్ని భారీ ప్రాజెక్టులు

6 హామీల అమలులో సక్సెస్‌ఫుల్: సిఎం చంద్రబాబు



**విజయవాడ, జనవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఫిల్మ్‌హబ్‌గా మారుతుందని,ఇందుకు అడుగులు ముందుకు పడుతున్నాయని సిఎం చంద్రబాబు తెలిపారు.తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సిఎం చంద్రబాబు వివిధ అంశాలపై మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిన అవకాశాల వల్లే సినిమాలకు ఇప్పుడు హైదరాబాద్ హబ్‌గా మారిందని ఇప్పుడు సినిమాలకు ఓవర్సీస్ మార్కెట్ బాగా పెరిగిందని అన్నారు. అమరావతి నిర్మాణం పూర్తైతే సినిమాలన్నీ ఇక ఎపిలోనేనని అన్నారు. అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుందని వెల్లడించారు. అమరావతి నగరం భవిష్యత్తులో ఎంతో అభివృద్ధి చెందే నగరమని స్పష్టం చేశారు.

రాష్ట్రాన్ని కోలుకునేలా చేయటంతో పాటు సూపర్ 6 హామీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజల ఆకాంక్షలు కూడా పెరిగాయన్న చంద్రబాబు అన్ని రాత్రికి రాత్రే జరిగిపోవాలి అంటే సాధ్యం కాదు అనేది అందరూ గ్రహించాలన్నారు. ఆర్థిక పరిస్థితిని గాడిని పెట్టి అందరి సమస్యలూ పరిష్కరించాల్సిన బాధ్యత తనపై ఉందని తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు అన్నీ అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. పార్టీ ఎమ్మెల్యేలపై ఫిర్యాదులు వస్తే వారికి సామాజిక బాధ్యతను గుర్తు చేస్తూ, ప్రజలకు జవాబుదారీలా ఉండేలా కంట్రోల్ చేస్తున్నానని సిఎం వెల్లడించారు.

సామాజిక మాధ్యమాల్లో ఎవ్వరూ తప్పుడు పోస్టులు పెట్టకుండా చాలావరకూ నియంత్రించగలిగామని చెప్పారు. ఇంకా సమీక్షించుకుని ప్రజలకు ఏది మేలో అదే చేస్తామని స్పష్టం చేశారు. కొన్ని అంశాల్లో శ్రేణుల అభిప్రాయాలు, తన అభిప్రాయాలకు తేడా ఉంటోందని అన్నారు. సమాజానికి హానికరమైన వారిని మాత్రం వదిలేది లేదని తేల్చిచెప్పారు. సూపర్ 6 హామీలు నెరవేర్చేందుకు కృషి: అమరావతి, పోలవరంతో పాటు అనేక వ్యవస్థలను జగన్ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు గత 6 నెలలుగా శ్రమిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల్లో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని సిఎం వెల్లడించారు. జగన్ ఉండి ఉంటే పారిశ్రామిక వేత్తలు మళ్లీ రాష్ట్రం వైపు చూసేవారా అని ప్రశ్నించారు. జగన్ అసలు నైజం గ్రహించి ఆ పార్టీ నేతలు వైఎస్సార్సీపీని వీడుతున్నారని అన్నారు. నేతల చేరికల విషయంలో కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయన్న ఆయన నేతలు చేరికలపై కూటమి పార్టీలు మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

తెలుగుదేశం పార్టీ త్వరలోనే కోటి సభ్యత్వాలను నమోదు చేసుకుంటుందని సిఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆలోచనలు, అవసరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అందుకనుగుణంగా పరిపాలనా విధానాలను మార్చుకుంటున్నామని తెలిపారు. అధికారులు కూడా >>2

## అంతర్జాతీయ స్థాయిలో
# రాజధానికి గుర్తింపు

**విజయవాడ,జనవరి1, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం ఈ ఏడాది జనవరిని ప్రామాణికంగా తీసుకుని రాజధాని అభివృద్ధి చర్యలు చేపట్టిందని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.రాజధాని నిర్మాణం విషయంలో ఇప్పటికే నిర్ణయించిన ప్రణాళికా వ్యయానికి అనుగుణంగా నిర్మాణాలు సాగుతాయన్నారు. ఒక రికార్డు సమయంలో చరిత్రలో చిరస్థాయిగా నిలిచే రాజధాని నిర్మాణం ఉంటుందని ఆయన మీడియాతో స్పష్టం చేసారు. కొత్త ఏడాది ఆరంభం రోజున రాజధాని నిర్మాణాన్ని వేగవంతం చేసే దిశలో చర్యలు చేపట్టామన్నారు.అమరావతిని కేవలం రాష్ట్ర రాజధానిగా కాకుండా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే నగరంగా అభివృద్ధి చేయాలని సంకల్పించినట్లు వివరించారు.

హ్యాపీనెస్ట్ నిర్మాణం కోసం రూ. 818 కోట్లు

అమరావతికి రూ. 60 వేల కోట్లు వ్యయం

చరిత్ర తిరగరాసిన సంవత్సరం 2024: సింఎం చంద్రబాబు

నూతన సంవత్సర రిజల్యూషన్‌గా భావిస్తూ ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధుల సహకారంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు సంబంధించిన ఈటెండర్ల ప్రక్రియను ప్రారంభించింది. సిఆర్‌డిఎ ఈ మేరకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. హ్యాపీ నెస్ట్ నిర్మాణం కోసం ఇప్పటికే సిఆర్‌డిఎ రూ.818 కోట్ల అంచనా వ్యయంతో గత ఏడాది డిసెంబరు నెలలో టెండర్లు పిలిచింది. సీఆర్డీఏ చేపట్టనున్న ఈ గృహనిర్మాణ ప్రాజెక్టులో జీ+18 విధానంలో 12 టవర్లు నిర్మిస్తారు. మొత్తం 1,200 ఫ్లాట్లు ఉంటాయి. మొత్తం నిర్మాణ ప్రాంతం 20,89,260 స్క్వేర్ ఫీట్. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు నిర్మాణాన్ని నేలపాడు 2018లో ప్రారంభించాలని ప్రకటించగా, చాలా మంది ఆ ఫ్లాట్ల కోసం బుకింగ్ కూడా చేసుకున్నారు. ఇంకా పలు ఫ్లాట్లు అమ్మకానికి అందుబాటులో ఉన్నట్టు తాజాగా ప్రకటించింది. రీసెంట్‌గా ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు.. ప్రధాని మోదీతో చర్చించిన మేజర్ టాపిక్స్‌లో అమరావతి కూడా ఒకటి. తాజాగా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు సంబంధించిన ఈటెండర్ల ప్రక్రియను ప్రారంభించింది. ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు మొత్తం రూ.1,206 కోట్లు వ్యయంతో ప్రధాన మోలిక సదుపాయాల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించారు.

జోన్ 5బీ పరిధిలో రూ. 603 కోట్లతో రహదారులు, డ్రెయిన్లు, మంచినీటి సరఫరా, సీవరేజీ వ్యవస్థ, డక్ట్స్, ప్లాంటేషన్ పనులు చేపడతారు. వరదనీటి నిర్వహణ కోసం రూ. 1,585.96 కోట్లు కేటాయించగా వీటికి రెండు మూడు రోజుల్లో టెండర్లను పిలవాలని భావిస్తున్నారు. ఈ మేరకు ట్రంక్ ఇంఫ్రాస్ట్రక్చర్ పనులకు ఈ టెండర్లను ఇప్పటికే సిఆర్‌డిఎ తాజాగా ఆహ్వానించింది. ఈ నెల 21వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు టెండర్ల సమర్పణకు గడువుగా విధించింది. అలాగే జనవరి చివరి వరకు మరిన్ని టెండర్లు పిలిచే అవకాశం ఉంది. 2027 డిసెంబర్ నాటికి >>2

## నేడు కేబినెట్
# భేటీ

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** జనవరి 2వ తేదీన సిఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. అమరావతిలోని సచివాలయంలో మంత్రివర్గం భేటీ కానుంది. ఈ సమావేశంలో పలు విషయాలపై కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. ప్రభుత్వ ప్రాధామ్యాలైన పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణంతోపాటుగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి కూడా చర్చించనున్నట్లు సమాచారం.

ఎపిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేసేందుకు ఎపి ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించింది. ఎపి రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో హోంమంత్రి వంగలపూడి అనిత, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సభ్యులుగా కేబినెట్ సబ్ కమిటీని నియమించారు. ఈ మంత్రివర్గఉప సంఘం.. ఉచిత బస్సుప్రయాణం అమలుచేస్తున్న రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేయనుంది. ప్రస్తుతం ఢిల్లీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తున్నారు.

## గత ఆరు నెలల్లో
# ఏంచేసానంటే..


### జాబితా విడుదల చేసిన డి.సిఎం పవన్

### ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందిస్తున్నాం



**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఆరున్నర నెలలు గడిచిపోయింది. ఈ నేపథ్యంలో ఈ ఆరున్నర నెలల కాలంలో తాను ఏం చేశాననే వివరాలను ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. పిఠాపురం ఎమ్మెల్యేగా ఈ ఆరున్నర నెలల్లో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను నూతన సంవత్సరం సందర్భంగా పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పంచుకున్నారు. భవిష్యత్తులోనూ మీ ప్రేమ, అభిమానాలను ఇలాగే అందించాలని కోరారు. సమగ్ర అభివృద్ధి నివేదిక 2024 పేరుతో పవన్ కల్యాణ్ ఈ నివేదిక విడుదల చేశారు.

నూతన సంవత్సరం సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఆరున్నర నెలల కాలంలో పిఠాపురం ఎమ్మెల్యేగా తాను నియోజకవర్గ అభివృద్ధికి ఏమేం చేశాననే వివరాలను పవన్ కల్యాణ్ వెల్లడించారు. సమగ్ర అభివృద్ధి నివేదిక 2024 పేరుతో.. ఈ ఆరున్నర నెలల కాలంలో పిఠాపురం ఎమ్మెల్యేగా, ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రిగా చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను పవన్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. పిఠాపురం ఎమ్మె >>2



బుధవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌లో సిఎం చంద్రబాబు భేటీ అయిన దృశ్యం

## గవర్నర్ నజీర్‌తో
# సిఎం చంద్రబాబు భేటీ

### కొత్త సంవత్సరంలో ప్రభుత్వం చేపట్టే అంశాలపై చర్చించిన సిఎం

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలుసుకున్నారు. ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రాజ్ భవన్‌లో గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌తో సిఎం చంద్రబాబు మర్యాదపూర్వంకంగా భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి, గవర్నర్ పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్త ఏడాది ప్రభుత్వ లక్ష్యాలపై సిఎం చంద్రబాబు, గవర్నర్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం అనంతరం చంద్రబాబు రాజ్ భవన్‌కు చేరుకున్నారు. ఆయనకు గవర్నర్ కార్యాలయంలో సాదర స్వాగతం లభించింది.గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను చంద్రబాబు ఘనంగా సత్కరించారు.వీరిద్దరి నడుమ ఈ ఏడాది ప్రభుత్వం చేపట్టనున్న పలు అంశాలు చర్చకు వచ్చాయంటున్నారు. స్వర్ణాంధ్ర విజన్–2047 డాక్యుమెంట్,పీ–4పథకాలు,వివిధ పాలసీలు, అమరావతిలో ఆరంభం అవుతున్న భవన నిర్మాణ పనులు, ఇతర అంశాలపై వారి నడుమ ప్రస్తావనకు వచ్చినట్లు చెబుతున్నారు. >>2

# కొండపై సామాన్యునికే పెద్దపీట!

### కొత్త సంవత్సరం తొలి రోజున తేలికగా దర్శనం లభించేలా ఏర్పాట్లు

### ఇక రెండు గంటల్లోనే స్వామి దర్శనం జరిగేలా చర్యలు తీసుకొంటామన్న ఇఒ

**తిరుమల, జనవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆంగ్ల సంవత్సరం ఆరంభంలోనే (జనవరి1) తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనాలు సామాన్యభక్తులకే అధిక సమయం కేటాయించడం విశేషం. ఎక్కడా ఎలాంటి హడావిడి లేకుండా....ప్రముఖులు వచ్చినా సాధారణ రోజుల్లాగే విఐపి బ్రేక్ దర్శనాలు కల్పించడం నూతన ఆంగ్ల సంవత్సరం టిటిడి అధికారులు సామాన్యభక్తుడికే అధిక ప్రాధాన్యతనిచ్చారు. ప్రతి ఏడాది డిసెంబరు 31 అర్ధరాత్రి దాటిన తరువాత జనవరి 1వతేదీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి రాజ్యాంగపరిధిలోని వివిధ హోదాల్లో ఉన్నటువంటి ప్రముఖులు తిరుమలకు క్యూకడతారు. వీరికి దర్శన ఏర్పాట్లు,వసతి సౌకర్యం కల్పించడం తలకు మించిన భారంగా మారేది. అలాంటిది ఈ ఏడాది నూతన ఆంగ్ల సంవత్సరం ఆరంభంరోజే సామాన్యభక్తుల దర్శనాలకే టిటిడి ప్రాధాన్యత కల్పించడం జరిగింది. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు సూచనలతో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి బుధవారం ఉదయం తిరుమలలో భక్తుల దర్శనాలను స్వయంగా పర్యవేక్షించారు. ఎక్కడా ఇబ్బందులు కలగ కుండా చూశారు. ఇప్పటికే తిరుమలకు చేరుకున్న భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించకుండా ఉండేందుకు రెండు గంటల్లోనే శ్రీవేంకటేశ్వరస్వామిని సామాన్యభక్తులు దర్శించుకునే రోజులు దగ్గరలోనే రానున్నాయి. ఇందుకు



కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్–ఏఐ)ఉపయోగాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. వీరిలో 80వేలమందికి మాత్రమే మహాలఘులో దేవుని దర్శనం చేయించగలుగుతున్నారు. ఈ సంఖ్యను నూతన సంవత్సరంలో రోజుకు లక్షమంది వరకు శ్రీవారి దర్శనం చేయించాలనే లక్ష్యంతో టిటిడి అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. భారీగా భక్తులు కొండకు చేరుకున్నా వెలుపల క్యూలైన్లలోనేగాక వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనూ గంటల తరబడి వేచివుండాల్సిన అవసరాన్ని బాగా కుదించేపనిలో ప్రస్తుత టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి పట్టుసాధించారు. ఇప్పటికే తిరుమలలో ఏఐ పనితీరుపై పలు సంస్థలు ప్రయోగాత్మక వివరణ ఇచ్చారు. వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లను, క్యూలైన్లను పలు దఫాలుగా అదనపు ఇఒ చౌదరి స్వయంగా తనిఖీ చేశారు.

60 వేల మంది భక్తులుదాటితే క్యూలైన్లు చాంతాండంత దూరం వ్యాపించడం, సర్వదర్శనానికి రద్దీరోజుల్లో 24గంటల నుండి 30 గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితులు వున్నాయి. వీటన్నిటినీ అధిగమించేందుకు ఏఐ పనితీరు ఉపయోగించుకోవాలనేది ఆలోచనతో ఉన్నారు. ఏడుకొండలస్వామి క్షణకాల దర్శనమ్ సామాన్యభక్తుడికి ఇబ్బంది లేకుండా చూడాలనే తపన పాలకమండలి ఛైర్మన్‌తో బాటు టిటిడి ఇఒ,అదనపు ఇఒల >>2

## మావోయిస్టు నేత
# తారక్క లొంగుబాటు

2లో



పేర్ని నాని సతీమణి జయసుధను పోలీసులు విచారిస్తున్న దృశ్యం

## పేర్ని నాని భార్య
# జయసుధ విచారణ

### రేషన్ బియ్యం మాయం కేసు

**విజయవాడ, జనవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి పేర్ని జయసుధను పోలీసులు విచారించారు. ఈ విచారణలో భాగంగా బుధవారం మధ్యాహ్నం బందరు తాలుకా పోలీస్ స్టేషన్‌కు పేర్ని జయసుధ వచ్చారు. తన న్యాయవాదులతో కలసి విచారణకు వచ్చిన పేర్ని జయసుధను రాబర్ట్‌సన్ పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏసు బాబు విచారించారు. రేషన్ బియ్యం మాయం అంశంపై పేర్ని జయసుధ నుంచి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. రేషన్ బియ్యం మాయం కేసులో ఏ1గా పేర్ని జయసుధ ఉన్న సంగతి అందరికి తెలిసిందే. బందరు మండలం పొట్లపాలెంలో పేర్ని నాని తనభార్య పేరిట గోడౌన్లునిర్మించారు. అందులో రేషన్ బియ్యం బఫర్ నిల్వలను ఉంచారు. అయితే ఇటీవల వార్షిక తనిఖీల్లో భాగంగా సదరు గోడౌన్లలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారి కోటిరెడ్డి సోదాలు చేప >>2

వార్త

రాపిడిలేనిదే రత్నం ప్రకాశించదు.
అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు ఏ నాటికీ
పరిపూర్ణత పొందలేడు.

న-చార్లెస్ డీగాల్

# అంతుచిక్కని 'అదృశ్యా'లు!


దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల సంఖ్య సర్వత్రాఆందోళనకు గురి చేస్తున్నది. ఈకేసుల దర్యాప్తుల్లో అధికారులుఅంతగా శ్రద్ధచూపడంలేదనే విమర్శలు వెల్లుబుకుతున్నాయి. అదృశ్యమవుతున్నవారిలో అధికశాతం పిల్లలు, మహిళలుండడం ఆందోళన కలిగించేఅంశం. మహిళలను పూజ్య భావంతో చూసి గౌరవించే భారతావనిలో గతపదమూడేళ్లలో పదిలక్షల అరవైవేలమంది మహిళలు, బాలికలు అదృశ్యమయ్యారని ఇటీవల రాజ్యసభలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి వివరించారు. ఒక గౌరవ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయాలు వెల్లడించారు. జాతీయ నేర రికార్డుల బ్యూరో గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా గతమూడేళ్లలో రెండు లక్షల ఇరవై ఒక్క వేలమంది బాలికలు అదృశ్యమైనట్లు వివరించారు. తెలంగాణలో 2019-21 మధ్య ముప్పై నాలుగు వేల నాలుగువందల తొంభై మంది మహిళలు, ఎనిమిదివేల మంది బాలికలు అదృశ్యమయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఇరవైరెండువేల రెండువందల డెబ్భైరెండుమందిమహిళలు, ఏడువేల తొమ్మిదివందల మంది బాలికలు మిసయ్యారు. అంతేకాదు యేడాదియేడాదికి ఈఅదృశ్యాలు పెరుగుతున్నట్లు అధికార రికార్డులే చెబుతున్నాయి. వీటిని నిరోధించేందుకు ప్రభుత్వపరంగా ఎన్నిచర్యలు తీసుకుంటున్నా,ఎంత మంది అధికారులను నియమిం చినా ఆశించిన లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. మొన్న విశాఖపట్నంలో పన్నెండు మంది బాలికలను తరలిస్తున్న ఒక అంతరాష్ట్ర ముఠాను పోలీసులు పట్టుకొని వారి చెరనుంచి వారినివిడిపించారు. అయితే ఇంకెందరో వారివలలో చిక్కుకొని దుర్భర జీవితం గడుపుతున్నట్లు పోలీసులకు సమాచారం అంది ఆ కోణంలో దర్యాప్తునకు ముందుకు అడుగులు వేస్తున్నారు. అయితే రాజ్యసభలో వివరించిన వివరాలను విభేదిస్తూ ఆంధ్రప్రదేశ్ పోలీసు ఉన్నతాధికారి కొంతమేరకు వివరణ ఇచ్చారు. అదృశ్యమైనవారిలో అధికశాతం తిరిగి వస్తున్నారని, వారు అలా తిరిగివచ్చిన అంశాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయకపోవడం వల్లనే రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య అంతగా పెరుగుతున్నదని వివరించారు. ఆ అంకెలు అంత వాస్తవం కాకపోయినా ఈ మిస్సింగ్‌ల సంఖ్య యేడాదియేడాదికి పెరిగిపోతున్నదనేది కాదనలేనివాస్తవం. అందుకు రకరకాల కారణాలుండవచ్చు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితులను అర్థంచేసుకున్న దేశంలోని అనేక కోర్టులు సంబంధిత అధికారులకు నోటీసులిచ్చిన సంఘటనలు కూడా ఉన్నాయి. భారత్‌లో ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక చిన్నారి తప్పిపోతున్నట్లు అనధికార అంచనా. దేశ వ్యాప్తంగా యేటా సగటున అరవైవేల మందికి పైగా చిన్నారులు తప్పిపోతున్నారు. వారిలో నలభైశాతానికి సంబంధించి ఆచూకి కనుక్కోలేని పరిస్థితి. అన్నింటికంటే మించి అదృశ్యమవుతున్నవారిలో దాదాపు డెబ్బై శాతం బాలికలే ఉంటున్నారు. బీహార్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఇలాంటి మిస్సింగ్‌లు పెరిగిపోతున్నాయి. బీహార్‌లో తప్పిపోతున్న పిల్లల సంఖ్యగత ఐదేళ్లలో రెండువందల శాతానికి పెరిగిందని గణాంకాలుచెబుతున్నాయి.మరోవైపు ఎక్కువమందిబాలలు అదృశ్య మవుతున్న రాష్ట్రాల జాబితాలో తెలంగాణ ఏడో స్థానంలో ఉంటే ఆంధ్రప్రదేశ్ పన్నెండో స్థానంలోఉంది. అదృశ్యమైన వారికోసం ఆ కుటుంబ సభ్యులు యేళ్ల తరబడి కండ్లలో ఒత్తులుపెట్టుకొని చూస్తున్నారు. అనారోగ్యంతోనో ప్రమాదంలోనో ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కాలం గడిచేకొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర ఒత్తిడిలతో క్రమేపీ ఆ బాధను కొంతవరకు మరిచిపోతారు. పూర్తిగా ఆ వ్యక్తిలేనిలోటును మరిచిపోతారని చెప్పలేం కానీ, మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటారు. కానీ ఎవరైనాపిల్లలు కానీ,పెద్దలుకానీ అదృశ్యమైతే నెలలతర బడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో బతికి ఉన్నారో తెలియదు. బతికిఉంటేఎలాంటి కష్టాలు అనుభ విస్తున్నారో, తిరిగి వస్తారో రారో తదితర ఆలోచనాల్లో ఆ కుటుంబం అనుభవించే మానసికక్షోభ వర్ణనాతీతం.తెలుగు రాష్ట్రాల్లోకూడా ఎందరో పిల్లలేకాదు పెద్దలు కూడా అదృశ్యమై దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకడం లేదు. గుడులు,గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. ఇందుకు డబ్బుఎంత ఖర్చుచేస్తున్నారో చెప్పలేం. ఎన్నో కేసులు పోలీసులదృష్టికి కూడా రావడంలేదు. తీవ్రవాద ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో యువతీయువకుల అదృశ్యం గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజవేస్తున్నారు.యువతిపోయి తిరిగి వచ్చినా వివాహం, తదితర విషయాల్లో సమస్యలు వస్తాయని, రాకపోయినా మిగిలిన వారికి పెళ్లిసంబంధాలు కుదరడంలో కష్టాలు ఎదురవుతాయని నోరు విప్పలేకపోతున్నారు. అయితే ఈ కేసుల్లో కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడం లేదనే చెప్పొచ్చు. వారికి ఉన్న పనుల్లో ఒత్తిడి ప్రాధాన్యత దృష్ట్యా వీటిపైదృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్నపోలీసు విభాగానికి నేరాలతోపాటు ముఖ్యంగా అన్నింటికంటే మించివిఐపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో ఇటువైపుఅంతగా పట్టించుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధచూపాలి. అవసరం అనుకుంటే చట్టల్లో మార్పులు చేయాలి.పోలీసుశాఖలో దీనికో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా ప్రజల్లో వ్యవస్థపైనే విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

> కష్టాలనేవి కలకాలం ఉండవు,
> క్లిష్టసమస్యలు వచ్చినప్పుడు
> స్థిరచిత్తులై నిలవండి.



గోల్డ్‌స్మిత్

> జ్ఞానం సంపాదించుకోవాలని
> అంతా కోరుకుంటారు. కాని
> దానికి మూల్యం చెల్లించడానికి
> ఇష్టపడేవారే ఉండరు.



జువెనల్

## ప్రజావాక్కు



### అధికంగా యాంటీ బయోటిక్స్ వాడకం

వ్యాధుల పరిరక్షణలో కీలకపాత్ర పోషించేయాంటీ బయోటిక్స్ విచ్చలవిడి వాడకం పై భారతీయ ఆరోగ్య సమాఖ్య ఆందోళన వ్యక్తం చెసింది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, అవగాహన లోపం కారణంగా ఏడాదికి ఏడాది వీటివిచ్చలవిడి వినియోగం దేశంలో పెరుగుతూనే ఉంది. గత దశాబ్దకాలంలో 30శాతం వినియోగం పెరిగినట్టు 2021లో విడుదలైన ప్రపంచ యాంటిబయాటిక్స్ నివేదిక నిర్ధారించింది. నిపుణుల అంచనా ప్రకారం యాంటీ మైక్రో బియల్ రెసిస్టెన్స్ కారణంగా 2050 నాటికి ఏటా కోటిమంది మరణిస్తారని అంచనాలువెలువడ్డాయి. 2019లో ది లాన్సెట్ పత్రిక ప్రచురించిన అధ్యయన నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యధికంగా యాంటిబయాటిక్స్ వాడే దేశాల్లో మన దేశానిదే మొదటి స్థానం.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### వ్యవసాయరంగం సవాళ్లు

ఆర్థిక సర్వే ప్రకారం భారత దేశ జీడీపీలో వాటా 17.8 శాతానికి చేరిన ప్రభుత్వం నుండి వ్యవసాయ రంగం పైనపరిశోధనల రూపంలోను లేదాఇతర తోడ్పాటు మన దేశంలో చాలా తక్కువగా ఉంది అసలు ఉత్పత్తి దారుల సంఘాల ఊసు చాలా గ్రామాలలో లేనే లేదు. మరోవైపు చిన్న కమతాలరైతులకు తోడ్పాటులేదు కానీ వ్యవసాయం పైన ఆధారపడి జీవించే కుటుంబాల సంఖ్య దాదాపు 8 శాతంమేర పెరిగింది. ఇక పంటల వైవిధ్యం సంగతి సరే సరి. పంటల పరిశోధనలకు ఒక్క శాతంకన్నా తక్కువ నిధులు కేటాయిస్తున్నప్పుడు ఇక కొత్త వంగడాలు సృష్టి కానీ పంటల వైవిధ్యం గురించి ఆలోచించేది ఏముంది.

-భారత అవినాష్, జనగామ

### బియ్యం ఎగుమతులు చేపట్టాలి!

రాష్ట్రంలో రేషన్ బియ్యంఅక్రమంగా విదేశాలకు తరలిపోతున్న నేపథ్యంలో బియ్యంఎగుమతులను రాష్ట్ర ప్రభుత్వ సంస్థ మార్క్‌ఫెడ్ ద్వారా చేపట్టాలి. ఇటీవల కేంద్ర ప్రభుత్వంబియ్యంఎగుమతులపై ఉన్నఆంక్షలను తొలగించడం, వరి దిగుబడులు గణనీయంగా పెరగడంతో మార్కెట్‌లో రైతులకు మద్దతు ధరలభించాలన్నా, ప్రభుత్వంపై భారం తగ్గాలంటే ఎగుమతులు తప్పనిసరి.అలాగే బియ్యం రవాణా ద్వారా వేలాదిమంది ఉపాధిపొందుతున్నారు.

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### ప్రజలపై భారం మోపవద్దు!

రాష్ట్ర శీఘ్ర పురోభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం ఆహ్వానించదగిన పరిణామం. అయితే ఇదే సందర్భంలో మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారం మోపడం సరికాదు.గత ప్రభుత్వ తప్పిదాలతో విద్యుత్ చార్జీలు గణనీయంగా పెరిగాయి. ఇప్పుడు సర్దుబాటు పేరుతో మరింత పెంచడం దారుణం.అలాగే తాజాగా పిపిపి మోడల్‌లో రహదారులనుఅభివృద్ధి పరుస్తామంటున్నారు. ఇందువలన కూడా ప్రజలపై పెనుభారం పడుతుంది. రాజధాని రవాణా అవసరాల కోసం అంతర్వలయ రహదారి ప్రతిపాదన కూడా ప్రైవేటు భాగస్వామ్యంతో ముందుకు తీసుకు వస్తున్నారు. నిజానికి ఈప్రతిపాదనలో ఏమాత్రం హేతుబద్ధతలేదు. ఆయా గ్రామాలనుఇప్పటికేనిర్మితమై ఉన్నజాతీయ రహదారులు, ప్రతిపాదిత బాహ్య వలయ రహదారికి అనుసంధానించి, అందుకు కావలసిన రహదారులు,వంతెనలు నిర్మిస్తే సరిపోతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### టోల్ ఫీజుకు ఇన్సూరెన్స్ ఇవ్వాలి

మనం నిత్యంహైవే లపై ప్రయాణిస్తూ ఉంటాము. ఆ రోడ్డు మీద మన వాహనాలు తిరుగుతే దానికి అనుకూలంగా టోల్ ఫీజు కడుతున్నాం.ఇది ఎంతకాలం అనికట్టాలి.దానికి పరిమితి లేదా?ఎన్నిఏళ్లురోడ్ల నిర్మాణ వ్యయం వసూలుచేస్తారు. అసలు అన్ని ఎండ్లు నిర్వహణ కోసం పేద మధ్య తరగతి ప్రజలను. బాదడం అవసరమా. పోనీ ఆ టోల్ కట్టిన వారికి ఏదన్నా ఆ రోడ్డు పై ప్రమాదం జరిగితే వారికి ఇన్సూరెన్స్ ఇవ్వాలి. అలా కాకుండాఅనవసరంగా భారీ టోల్‌టాక్సులు వసూలు చేయడం వల్ల ప్రజలకు ఏంలాభం.?ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించాలి. ఇకపై టోల్‌టాక్స్ తీసుకున్న వారందరికీ ఆరోజుకు ఆ రోడ్డుపై ఉచిత ఇన్సూరెన్స్ ఇవ్వాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### కాలయాపన తగదు

ఆర్థిక శాస్త్రవేత్త, రిజర్వ్‌బ్యాంక్ గవర్నరు,ఇంకా అనేక పదవులకు వన్నె తెచ్చి, భారతదేశ ప్రధానిగా ఒక దశాబ్దం పాటు ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి, అనేక సంస్కరణలకు పునాదివేసి దేశాన్ని ఓ గాడిలో పెట్టిన దివంగత మహానేత డా.మన్మోహన్‌సింగ్ భారత రత్నకు ముమ్మాటికిఅర్హులే. తెలంగాణా శాసనసభ మొత్తం ఈఅత్యుత్తమ అవార్డుకు ఆమోదం తెలపడం, కేంద్రానికితెలియపరచడంసంతోషంచదగ్గ విషయం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మనవి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జనావాసాలపై పులుల దాడికి ఎవరు బాధ్యులు!

**క్షేత్రస్థాయి అటవీసిబ్బంది ఎప్పటికప్పుడు ట్రాప్ కెమెరాల ద్వారా, వాటి పగ్‌మార్క్‌లను ట్రేస్ చేయడం ద్వారా పులుల కదలికలను గుర్తిస్తూ ఆప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి. చేతుల్లో సెల్‌ఫోన్లతో గుంపులు గుంపులుగా పులులను వెంటాడుతో వాటిని రెచ్చగొట్టడం చేయకూడదని తెలియ జేయాలి. అదే విధంగా విచ్చలవిడిగా వనాల నరికివేతకు పాల్పడుతున్న కలప స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపాలి. పులుల దాడులకు రాజకీయ రంగు లద్దరాదు. అడవులకు సమీపంలో వుంటూ అడవి మృగాలను వేటాడుతున్న వేటగాళ్ళకు చట్టాలు, శిక్షలపై అవగాహన కల్పించాల్సి న బాధ్యత ప్రభుత్వానిదేయైనా అవసరమైన మేరకు వన్యప్రాణుల సంరక్షణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న స్వచ్ఛంద సేవాసంస్థల తోడ్పాటు ఆశించిన ఫలితాలను అందిస్తుందని చెప్పక తప్పదు.**



డాక్టర్ నీలం సంపత్

అడవులే మనుషులతోసహా సకల ప్రాణి కోటికి మూలాధారం.అన్ని రకాల కాలుష్యాలను తమఆహారంగా స్వీకరిస్తూ మానవ జీవన మనుగడతోపాటు సకల జీవజాతుల అస్థిత్వానికి ఊపిరులూదే సురక్షితమైనమంచి నీటితో పాటు మానవాళికి ప్రాణ వాయువు నందించే ఆరోగ్యకరమైన పర్యావరణానికి వెన్నుదన్నుగా నిలిచే దట్టమైన అడవులు ఈనాడు నాగరికత పేరిట మానవాళి, పారిశ్రామికాభివృద్ధి పేరిట ప్రభుత్వాలు కొనసాగిస్తున్న విధానాల మూలంగా అడవులు అంతరించిపోతున్నాయి.ప్రజల్లో విపరీతంగా పెరుగుతున్న పట్టణీకరణ మోజులో భాగంగా విచ్చలవిడిగా కలప వినియోగం మానవాళి అత్యాశ ఫలితంగా అడవులపై ఒత్తిడి పెరుగుతుంది. మరోవైపు అనర్హులైన వ్యక్తులు చేస్తున్న పోడు సేద్యం సైతం అడవుల విచ్ఛిన్నతకు కారణంగా మారుతోందనే అభిప్రాయం కూడా వుంది. ఫలితంగా ఒకప్పుడు కాకులు సైతం దూరడానికి అవకాశాన్నివ్వని కీకారణ్యాలు, సూర్యకిరణాలు సైతం తొంగి చూడడానికి సాహసం చేయని దట్టమైన అడవులు ఓవైపు గృహ నిర్మాణాలు, గృహోపకరణాల తయారీకోసం కలపనే అధికంగా ఉపయోగిస్తుండడం, మరోవైపు ప్రభుత్వాలే పారిశ్రామికాభివృద్ధి మిషతో అటవీరక్షణ చట్టాలను సరళతరం చేస్తూ కార్పొరేట్లకు ఎర్రతివాచీపరుస్తూ ఖనిజాల తవ్వకాల కోసం వేలాది చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం లో వున్న దట్టమైన అడవులు నరికివేతకు కారణమౌతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. పారిశ్రామికాభివృద్ధి నెపంతో క్వారీలు,గనుల తవ్వకాల కోసం చేస్తున్న,ఉపయోగిస్తున్న అత్యంత ఆధునిక యంత్రాలు చేసే రణగొణ ధ్వనులూ,పేలుళ్ల సవ్వళ్లకు భయపడుతున్న పులి, చిరుత పులి,ఎలుగు బంటి,తోడేలు లాంటి క్రూరమృగాలు అడవుల్లోని తమ సురక్షిత ఆవాసాలను ఒదిలి సురక్షితమైన నూతన ఆవాసాలను వెతుక్కునే క్రమంలోనో, ఆకలి తీర్చుకోవడం కోసమో అనివార్యంగా జనావాసాలలోనికి చొచ్చుకువస్తుండడం నిత్యకృత్యంగా మారుతోంది. భారత దేశంలో బ్రిటిష్ పాలనలో 1940 వ సంవత్సరంలో ఆనాటి అధికారిక లెక్కలప్రకారం 40,000లుగా వున్న పులుల సంఖ్య అనేక కారణాల నేపథ్యంలో 1972వ సంవత్సరం నాటికి 1872కి తగ్గిపోవడం ఆందోళనకరంగా పరిణమించిన నేపథ్యంలో 1973లోఇందిరా గాంధీ నేతృత్వంలోని ఆనాటి కేంద్ర ప్రభుత్వం పులుల సంరక్షణ కోసం తొమ్మిది టైగర్ ప్రాజెక్టుల ఏర్పాటు నిర్ణయం తీసుకోవడం జరిగింది.నేటికి ఆ టైగర్ రిజర్వ్ ఫారెస్టుల సంఖ్య 57కు చేరుకోగా తెలంగాణ రాష్ట్రంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కవ్వాల్ రిజర్వ్‌ఫారెస్ట్‌లు ఏర్పాటు జరిగిన వైనంగమనార్హం. అటవీ రక్షణతోపాటు పులుల సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న సమీకృత చర్యల ద్వారా నేడు 81 మిలియన్ల హెక్టార్ల పరిధిలో దట్టమైన అడవులతో 57 టైగర్ రిజర్వ్ పార్కులు ఏర్పాటు చేయబడి వాటి ద్వార పులుల సంఖ్య రెట్టింపు కన్నా ఎక్కువై 3682లకు చేరుకోవడం గమనార్హం. ప్రపంచస్థాయి పులుల సంరక్షణ తాలూకు అధ్యయనాల ప్రకారం ప్రపంచంలోని పులుల్లో 75పులుల ఆవాసంగా మన దేశమే కొనసాగుతుండడం గర్వకారణం.పులుల అంతర్థానానికి ప్రధాన కారణం అడవి దొంగలు, కలప స్మగ్లర్ల చేతుల్లో అభయారణ్యాలు సైతం రోజురోజూ తరిగిపోతుండడం ఫలితంగా పులుల ఆవాసాలు చెదిరిపోయే ప్రమాదం ముంచుకొస్తోంది.మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో పులిగోర్లు, చర్మానికున్న డిమాండ్ నేపథ్యంలో స్మగ్లర్లు, వేటగాళ్లు ఓ మాఫియాగా రూపాంతరం చెంది దట్టమైన



అరణ్యాలలో తమ ఆవాసాలలో సురక్షితంగా వున్న పులులను సైతం వేటాడుతున్న వైనం వైల్డ్‌లైఫ్ ప్రేమికులకుఆందోళన కలిగిస్తోంది. పులుల సంరక్షణ, అభివృద్ధియే ప్రాతిపదికగా భారత ప్రభుత్వం ప్రత్యేక కారిడార్ ద్వారా పులులను ఇతర ప్రాంతాలకు ఆహ్వానించి అక్కడ వాటి ఆవాసాన్ని సుస్థిరపరిచి వాటి పెంపునకు కృషి చేయడం జరుగుతున్న వైనంమనకు తెలిసినదే. ఈ క్రమంలోనే చత్తీస్‌ఘడ్, మహారాష్ట్రల నుండి 2014లో సిర్పూర్ అడవులలోకి ప్రవేశించిన ఫాల్గుణ తొలి విడతలో 4,మలి విడతలో మరో 4పిల్లలకు జన్మనిచ్చి సూపర్ మామ్‌గా పేరుతెచ్చుకోవడం గమనార్హం. ఆ సమయంలో సిర్‌పూర్ అడవులు 15 పులులతో పులుల సంరక్షణలో తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా మారడం గర్వకారణం. ఆ పులిపిల్లల్లో ఒకటైన 8 మాత్రం పెంచికల్ పేట్ రేంజ్ అడవిని తన శాశ్వత ఆవాసంగా మార్చుకుని అక్కడే జీవిస్తుందని ఆ ప్రాంత ప్రజలతో పాటు అటవీ శాఖ అధికారులు చెబుతుండడం గమనార్హం.ఐతే మరో వైపు ఫాల్గుణతో పాటు మిగతా పులుల జాడ తెలియకపోవడం బాధాకరమే. రెండేళ్ల క్రితం చెన్నూర్ కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని శంభీపూర్‌లో ఓ పెద్దపులి హతమైంది. పులుల మిస్సింగ్ కేసుల మిస్టరీ దృష్ట్యా అటవీశాఖ పనితీరు మరింత మెరుగుపడాల్సి వుందనే భావన సర్వత్ర వ్యక్తమోతోంది. నేడు తెలంగాణ రాష్ట్రంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో అటవీశాఖ అంచనాల ప్రకారం 34 పులులు ఆవాసాన్ని సుస్థిరంచేసుకుని జీవిస్తుండడం గమనార్హం. మరోవైపు సమీప గతంలో 15 పులులకు ఆవాసంగా కొనసాగిన కవ్వాల్ రిజర్వ్ అడవుల్లో కేవలం కే.8గా పిలవబడే ఒకే ఒక పులి కనపడుతుండడం అది కూడా ప్రభుత్వ లెక్కల్లోకి రాకపోవడం శోచనీయం.శాశ్వతంగా అంతర్ధానమయ్యే స్థితికి నెట్టివేయబడుతున్న టైగర్ సంరక్షణ కోసంప్రభుత్వం అనేక వన్యప్రాణి సంరక్షణ చట్టాలను రూపొందించడమే కాకుండ సాక్షాత్తు దేశ ప్రధాని అధ్యక్షతన నేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథారిటీని ఏర్పాటుచేయడం గమనార్హం.అందులో భాగంగానే టైగర్ ఆవాసాన్ని కోర్,బఫర్ జోన్‌లుగా వర్గీకరించి టైగర్ సంరక్షణ కోసం ఒక నిర్దిష్టమైన ప్రణాళికను తయారు చేసే క్రమంలో అడవికి ఎంతో సమీపంలో నివసించే ప్రజలతో సుహృద్భావ సంబంధాలను ఏర్పాటుచేసుకోవడం ద్వారా పెద్దపులి, చిరుత పులి, ఇతర వన్యప్రాణుల కదలికలను ఎప్పటికప్పుడు ప్రజల నుండి తెలుసుకోవడం జరుగుతుంది. వాతావరణంలో వచ్చే మార్పుల మూలాన కరువు పరిస్థితు లేర్పడినప్పుడు నీటికొరత ఏర్పడి పచ్చిక దొరకక శాఖాహార జంతువుల లభ్యత తగ్గిపోవడం ఫలితంగా మాంసాహార జంతువులు జీవించడానికి అవసరమైన శాఖాహార జంతువుల కొరత ఏర్పడి ఆకలితో నకనకలాడుతున్న మాంసాహార జంతువులు అనివార్యంగా జనావాసాలలోనికి ప్రవేశించే అవకాశముందని, దాని ఫలితంగానే మానవులకు, వన్యప్రాణులకు మధ్యఘర్షణ జరుగుతోందని వన్యప్రాణుల సంరక్షణనిపుణుల నిశ్చితాభిప్రాయం. మధ్య ఘర్షణ జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు సరైన అవగాహన కల్పించడం ద్వారా ఆ వైరుధ్యాలను నివారించాల్సి న బాధ్యతను అటవీశాఖ త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సి ఉంది. క్షేత్రస్థాయి అటవీసిబ్బంది ఎప్పటికప్పుడు ట్రాప్ కెమెరాల ద్వారా,వాటి పగ్‌మార్క్‌లను ట్రేస్‌చేయడం ద్వారా పులుల కదలికలను గుర్తిస్తూ ఆప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి. చేతుల్లో సెల్‌ఫోన్లతో గుంపులు గుంపులుగా పులులను వెంటాడుతో వాటిని రెచ్చగొట్టడం చేయకూడదని తెలియ జేయాలి. అదే విధంగా విచ్చలవిడిగా వనాల నరికివేతకు పాల్పడుతున్న కలపస్మగ్లర్లపై ఉక్కుపాదం మోపాలి. పులుల దాడులకు రాజకీయ రంగు లద్దరాదు. అడవులకు సమీపంలో వుంటూ అడవి మృగాలను వేటాడుతున్న వేటగాళ్ళకు చట్టాలు,శిక్షలపై అవగాహన కల్పించాల్సి న బాధ్యత ప్రభుత్వానిదేయైనా అవసరమైనమేరకు వన్య ప్రాణుల సంరక్షణ కోసం చిత్త శుద్ధితో పనిచేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల తోడ్పాటు ఆశించిన ఫలితాలను అందిస్తుందని చెప్పక తప్పదు. అదే విధంగా వన్య ప్రాణుల దాడుల మూలాన జరిగిన ప్రాణ నష్టానికి,పంటల నష్టానికి అటవీ చట్టాల ననుసరించి తగు నష్ట పరిహారాన్ని సత్వరమే చెల్లించాల్సి న బాధ్యతను ప్రభుత్వం,అటవీశాఖ త్రికరణ శుద్ధిగా నిర్వర్తించినప్పుడు ప్రజల విశ్వాసాన్ని పొందగలుగుతారు. ●

# సమస్యలతో సతమతమవుతున్న గిగ్ వర్కర్లు


డాక్టర్ మోటె చిరంజీవి

గిగ్ వర్కర్లుఅంటే వివిధ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా తాత్కాలిక, సౌకర్యవంతమైన ఉద్యోగాలలో పనిచేసే వ్యక్తులు. సాంప్రదాయ ఉద్యోగులుగా పరిగణించబడరు.గిగ్ కార్మికులు సాంప్రదాయ యజమాని, ఉద్యోగి సంబంధాల వెలుపల పనిచేసే స్వతంత్ర కాంట్రాక్టర్లు. వారు వారి షెడ్యూల్‌లు ఆసక్తుల ఆధారంగా ఇతర ఉద్యోగాలు చేస్తారు.ఉదాహరణకు ఉబర్, ఒలా కోసం రైడ్‌షేరింగ్ డ్రైవర్లు,జొమాటో స్విగ్గీ కోసం ఫుడ్ డెలివరీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, దినసరి కూలీలు, గృహ సహాయం చేసే కార్మికులు.ఇన్ని విధాలుగా పనిచేస్తారు. ఇది పూర్తిగా ఇంటర్నెట్ ద్వారా నిర్వహించబడుతుంది. వీరికి అస్థిరమైన ఆదాయం,ఉద్యోగ భద్రత లేకపోవడం,ఆరోగ్య బీమా లేదా చెల్లింపు సెలవులు వంటి ప్రయోజనాలకు పరిమిత యాక్సెస్ ఉంటుంది. భారతదేశంలో గిగ్ ఆర్థిక వ్యవస్థఉంది.అది వేగంగావిస్తరిస్తోంది. ఉపాధి విధానాల కోసం సాంకేతిక టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. కోవిడ్ సమయంలో ఈ మహమ్మారి అనేక సవాళ్లను తెచ్చిపెట్టింది. సాధారణ ఉద్యోగులకు రక్షణ కలిగి స్వతంత్ర కాంట్రాక్టర్‌లను నియమించుకోవడం వల్ల ఉద్యోగి ప్రయోజన ప్యాకేజీలు, పదవీ విరమణ ప్రణాళికలు అనారోగ్య సెలవులు వంటివి వుండవు. వీరికి లేబర్ కోడ్ ఉంటుంది. గిగ్ వర్కర్లు అంటే బుకింగ్‌పై పని చేసేవారు. దేశంలో దాదాపు 1.5 కోట్ల మంది గిగ్ వర్కర్లు ఉన్నారు. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, దేశంలో గిగ్ వర్కర్లసంఖ్య షార్ట్‌టర్మ్, మిడిటర్మ్‌లో దాదాపు 24 మిలియన్లు కాగా, లాంగ్‌టర్మ్‌లో 90మిలియన్ గిగ్ వర్కర్లు ఆర్థిక వ్యవస్థలో భాగమవుతారు. భారతదేశంలో మొదటిసారిగా, కొత్తగా ఆమోదించబడిన లేబర్ కోడ్‌లు అసంఘటిత రంగంలోని కార్మికులతో పాటు గిగ్ ప్లాట్ ఫారమ్ కార్మికులకు సామాజిక భద్రతను అందిస్తాయి. భారతదేశంలో నిరుద్యోగిత తీవ్రమవుతున్న సమయంలో గిగ్ ఎకానమీ అనే మాట తరచూవినిపిస్తోంది. చదువుకున్న వారు ఉద్యోగాలు దొరక్క, సరైన ఉపాధి అవకాశాలు లేక సతమతమవుతున్నారు. ఆర్థిక అవసరాల కోసం కొన్ని రోజులు, లేదా రోజులో కొన్ని గంటల సమయం స్విగ్గీ,ర్యాపిడో, వోలా, జోమాటో, అమెజాన్ డెలివరి వర్క్స్, ఫుడ్‌పాండా, ఉబర్ ఈట్స్‌వంటి సర్వీసుల్లో పని చేస్తు న్నారు. ఇలాంటి ఉపాధిని కల్పించే ఆర్థిక వ్యవస్థను గిగ్ ఎకానమీ అంటారు. చాలామంది యువత రోజువారి ఖర్చుల కోసం బైక్ రైడర్ వంటి పనులుచేస్తూ ఇన్‌స్టంట్ మనీ సంపాదిస్తున్నారు. ఇంటర్,డిగ్రీ సెకండియర్ నుంచి ఇలాంటి పని (గిగ్ వర్క్) చేస్తున్నారు. తన ఫ్రీటైమ్‌లో రైడ్స్‌చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు. రోజువారి అవసరాలకు అప్పటికప్పుడు డబ్బులు కావాలంటే ఎవర్ని అడగలేక, డబ్బులు కావాలనుకున్నప్పుడు యాప్ ఆన్‌చేసుకుని టార్గెట్ పెట్టుకుని డబ్బులు సంపాదిస్తారు.దీనిపైనే జీవితాంతం ఆధారపడాలని అనుకోరు. పైగా కాంపిటీషన్ బాగాపెరిగిపోయి ఆదాయంకూడాపడిపోయింది. దేశంలో గిగ్ ఎకానమీ పెరుగుతోందని నీతి ఆయోగ్ నివేదిక చెప్పింది. ఎప్పుడైనా, ఎక్కడనుంచైనా పని చేసుకునే అవకాశముండటంతో గిగ్ ఎకానమీ అన్ని రంగాల్లో పెరుగుతోందని తెలిపింది."గిగ్ వర్కర్లు ప్రస్తుతం దేశంలోని వర్క్ ఫోర్సులో 1.5శాతం మందిఉన్నారు.ఇదివర్కర్లకు,సంస్థలకు వినియోగదారులకు అందరికి ఉపయోగకరంగా ఉంది. ●

# ప్రజాస్వామ్య మౌలికతత్వానికి జమిలి వ్యతిరేకం!

నాదెండ్ల శ్రీనివాస్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఒకే దేశం ఒకే ఎన్నికలు అనే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఎన్నికల్లో సంస్కరణలు తీసుకువచ్చే ఉద్దేశంతో పార్లమెంట్, దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే లక్ష్యంతో ఈబిల్లు తీసుకొచ్చింది. ఈ బిల్లుకు 2024 డిసెంబర్ 12వ తేదీ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోని సభలో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది కేంద్ర ప్రభుత్వం. ఈ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందితే తర్వాత రాష్ట్రపతి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంటుంది. రాష్ట్రపతి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత ఈ బిల్లు అమల్లోకి వస్తే మాత్రం దేశంలో లోక్‌సభ,రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారు. ఆ తర్వాత100రోజుల్లో అంటే 3నెలల్లో దేశం మొత్తం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఉంటుంది. ఈ దిశగానూ కేంద్రంవడివడిగా అడుగులు వేస్తుంది. కానీ జమిలి ఎన్నికలు అనేవి పాలన సమాఖ్య స్వభావాన్ని దెబ్బతీస్తాయి. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వైవిధ్యాన్ని అణగగొక్కుతూ ప్రయోజనాల కంటే చాలా ఎక్కువగా ఉండే పరిపాలనా సంక్లిష్టతలను ప్రవేశపెడుతుంది. ఈ చర్య పార్లమెంటరీ వ్యవస్థ నుండి అధ్యక్ష వ్యవస్థగా మారడానికి నాంది కాబోతుంది. అంతేగాకుండా జాతీయ పార్టీల అధిపత్యానికి దారితీస్తూ ప్రాంతీయ పార్టీలకు ముగింపు ఘంటికలు కూడా మోగుతున్నాయి.ఒకే దేశంలో ఒకే ఎన్నికలు నిర్వహించడంవల్లరాష్ట్ర నిర్దిష్ట సమస్యలపై దృష్టితగ్గుతుంది, ఎందుకంటే ప్రాంతీయ ప్రయోజనాలను పక్కన పెట్టి జాతీయ ప్రయోజనాలు ఆధిపత్యం చెలాయిస్తాయి. జమిలీ ఎన్నికల వలన సమాఖ్య స్ఫూర్తి నిర్వీర్యం అవుతుంది. ఇంత విశాలమైన వైవిధ్యమైన దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎదురయ్యే సవాళ్లు చాలా ఎక్కువగానే ఉంటాయి. ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించడమనేది చట్టపరమైన రాజ్యాంగ సవాళ్లను లేవనెత్తుతుంది.అవి ఎలాగంటే ఒక రాష్ట్ర ప్రభుత్వంమధ్యంతర కాలంలో కూలిపోతే ఏమవుతుంది? జాతీయ చక్రానికి అనుగుణంగా తాజా ఎన్నికలు ఆలస్యమవుతాయా,తద్వారా అప్రజాస్వామికంగా నిబంధనలను పొడిగించడం లేదా తగ్గించడం జరుగుతుందా? లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను కలిపి నిర్వహించడం వలన ప్రస్తుతం ఉన్న అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేయవలసి ఉంటుంది. వీటిలో ప్రతి ఒక్కటి వేర్వేరు పదవీకాలాలను కలిగి ఉంటాయి. రాష్ట్రంలోని పాలక ప్రభుత్వం స్వచ్ఛందంగా సిఫారసు చేసి, గవర్నర్ ఆమోదం తెలిపినా లేదా రాజ్యాంగ యంత్రాంగానికి విఘాతం కలిగినా, కేంద్ర ప్రభుత్వ సిఫార్సు ద్వారా రాష్ట్రపతి పాలన విధించినా అసెంబ్లీని రద్దు చేయవచ్చు.




ఇవిపోతే ఏకకాల ఎన్నికల ప్రతిపాదనను అమలు చేయడానికి కూడా ఆర్టికల్స్ 83,85,172,174, 356తో కూడిన కనీసం ఐదు రాజ్యాంగ సవరణలు అవసరం. అయితే రాజ్యాంగాన్ని సవరించే ఏ బిల్లుఅయినా ఆ సభలోని మొత్తం సభ్యుల మెజారిటీతో ఆ సభలోని సభ్యులలో మూడింట రెండొంతుల కంటే తక్కువ కాకుండా హాజరై ఓటింగ్ ద్వారా మాత్రమే ఆమోదించబడుతుంది.మరి ఇప్పుడు ఎన్డీఏ 293 సభ్యుల బలంతోపోలిస్తే,పూర్తిగా హాజరైన లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ 362 కాబట్టి ప్రభుత్వం ఎన్డీయేతర బ్లాక్ నుండి 69ఓట్లను పొందాలి. ఇది జరిగే పనేనా? ఇకపోతే జమిలి ఎన్నికలతో ఎన్నికల ఖర్చు తగ్గుతుందనేది కేంద్ర ప్రభుత్వ వాదన. కేవలం 5 వేల కోట్ల రూపాయలు అవుతాయనే కారణంతో జమిలీ ఎన్నికలకు వెళ్లడం సరైన చర్యకాదు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లు మొత్తం దాదాపు 90 లక్షల కోట్ల రూపాయలు ఉంటుంది. ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నవారు 97 కోట్ల మంది ఉన్నారు. ప్రతీ ఐదేండ్లకోసారి విడతలవారీగా జరిగే ఎన్నికల కోసం దాదాపు10వేల కోట్ల రూపాయలు ఖర్చవుతున్నది. ఈ విధంగా లెక్కిస్తే ఒక్క ఓటరుపై కేవలం 20 రూపాయలు మాత్రమే ఖర్చవుతున్నది. ఇక రాజకీయ పార్టీలు చేసే ఖర్చు ప్రజలకు పునఃపంపిణీ జరుగుతున్నది. దీనివల్ల అనేకమందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. కాబట్టి దీన్ని ఖర్చుగా ఎలా భావిస్తాం? ఎన్నికల సంఘం విధించే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి)వల్ల ప్రభుత్వాలకు ప్రత్యేకంగా ఎలాంటి ఇబ్బందులు లేవు. ఎందుకంటే ఎంసిసి కేవలం కొత్త పథకాల ప్రకటనలు,అమలుకు మాత్రమే వర్తిస్తాయి.కాబట్టి బిజెపి తమకు అనుకూలంగా ఎన్నికలప్రక్రియను మార్చుకొనేందుకు ఈ ఒకేదేశం ఒకే ఎన్నిక అనే ఎజెండాను ముందుకు తీసుకొచ్చేబదులు కేంద్ర,రాష్ట్ర,స్థానికప్రభుత్వాలు ఏం చేయాలో రాజ్యాంగంలో స్పష్టంగా రాసిఉన్నది కాబట్టి పాలకులు దాన్ని అమలు చేస్తే చాలు, ఒకే దేశం,ఒకే ఎన్నికలు అనేభావన కొన్ని చిన్నప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, ఇది భారతీయ సమాజంలో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటుంది. ముఖ్యంగా ప్రతి రాష్ట్రం దాని సొంత రాజకీయ మార్గాన్ని అనుసరించే దేశంలో, ఏకకాల ఎన్నికలతో ఫెడరలిజం దెబ్బతింటుంది. ఉదాహరణకు కొంతమంది ఎమ్మెల్యేలు విధేయతలను మార్చుకోవాలని నిర్ణయించుకున్న తర్వాత ఒక నిర్దిష్టరాష్ట్రం మెజారిటీని పెంచినట్లయితే ఏమి చేయాలి? ఇలాంటి పరిస్థితుల్లో ఏకకాల ఎన్నికలను ఎలా కొనసాగించాలి? మొదట లోక్‌సభ ముందస్తుగా రద్దు చేయబడితేఒక దేశం,ఒకే ఎన్నికలు ఎలా పనిచేస్తాయి? అలాంటప్పుడు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేస్తామా? ప్రజాస్వామ్యానికి ఇది సిద్ధాంతపరంగా ఆచరణలో పనికిరానిదిగా అనిపిస్తుంది.లోక్‌సభ,అసెంబ్లీ ఎన్నికలు జరిగిన 100 రోజులలోపు పంచాయతీ ఎన్నికలను వేర్వేరుగా నిర్వహించడం అనేది జమిలీఎన్నికల సారాంశానికే విరుద్ధం. జమిలి ఎన్నికల విధానాన్ని అనుసరించడం అంటేప్రజాస్వామ్యమౌలికతత్వానికి వ్యతిరేకమే అవుతుంది.సార్వభౌమాధికారంప్రజలకు లేకుండా ఎన్నికలనుకేవలం ఒక ప్రక్రియలా,తంతులాభావించినట్టు అవుతుంది. ప్రజలబాధ్యత కేవలం ఐదేళ్లకు ఒకసారి ఓటు వేయడానికే పరిమితంచేసి ఆ తరవాత ప్రజలకు ఏ పాత్రలేకుండా చేయడమేఅవుతుంది. ఆ తర్వాత వ్యవహారం అంతా కార్యనిర్వాహక వర్గంచేతిలోనే ఉంటుంది. ●

## నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ

**ఒంగోలు టౌన్, జనవరి 1, ప్రభాతవార్త**



క్విస్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్విస్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ సూర్యకళ్యాణ్ చక్రవర్తి ముఖ్య అతిధిగా పాల్గొని 2025 క్యాలండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నత ఆశయాలకు విద్యా సంస్థలు ప్రారంభించామని, అంకిత భావంతో అధ్యాపకులు విధులు నిర్వర్తిస్తున్నారని, తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు విద్యార్థులు చదువులలో రాణిస్తుండటం సంతోషాన్ని ఇస్తున్నదన్నారు. కార్యక్రమంలో నిడమానూరి శ్రీచరిత, ప్రిన్సిపాల్స్ డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ కిషోర్‌బాబు, కమలేశ్వరి, డీన్‌లు, డైరెక్టర్‌లు, హెచ్‌ఓడిలు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**ఒంగోలు టౌన్, జనవరి 1, ప్రభాతవార్త**



ఎపిటిఎఫ్ డైరీ, టేబుల్ క్యాలెండర్‌ను రెయిన్‌బో డెంటల్ కేర్ డైరెక్టర్ డాక్టర్ ఎం.భగవాన్ ఆవిష్కరించి ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.వెంకటరావు, బి.అశోక్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి కెవిజి కీర్తి, ఐఫియా నేతలు ఎం.రాఘవరావు, పివి సుబ్బారావు, ఎ.అమ్మయ్య, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

## జిల్లా సమస్యలపై దృష్టి పెట్టాలి - శ్రీపతి సతీష్ డిమాండ్

**ఒంగోలు టౌన్, జనవరి 1, ప్రభాతవార్త**

కొత్త ఏడాదిలో జిల్లా అభివృద్ధి పట్ల ప్రజలకు ఆశలు ఉన్నాయని, పెండింగ్ అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీపతి సతీష్ డిమాండ్ చేశారు. స్థానికంగా తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేసి నీటి విడుదల, కనిగిరి నిమ్జ్, దొనకొండ పారిశ్రామిక కారిడార్, ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం భవన నిర్మాణం గురించి ఎమ్మెల్యేలు నోరు మెదపకుంటే ఉద్యమించడం ఖాయం అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌తో ఒరిగేది శూన్యమని కూటమి నేతలు తెలుసుకోవాలన్నారు. పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రిపై సర్వత్రా నిరసన వ్యక్తమైతే, ఎన్‌డిఎ భాగస్వామ్య నేతగా సిఎం చంద్రబాబు ఖండించకపోగా, గతంలో తాను చేసిన వ్యవసాయం దండగ వ్యాఖ్యలను వక్రీకరించినట్లుగానే ఉందని చెప్పడం బాధ్యతారాహిత్యం అన్నారు. బుడమేరు ఘటనతో నీటిపారుదల రంగాన్ని నిర్లక్ష్యం చేసినట్లు తేలిపోయిందని, రాజధాని అభివృద్ధి జపం చేస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నారు. జరుగుమల్లి మండలంలో అకాల వర్షాల వల్ల మినప పంట నష్టాన్ని పరిశీలించామని, ఎకరాకు రైతుకు రూ.10వేలు, కౌలు రైతుకు రూ.15వేలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు.

## సోషల్ ఆడిట్ గడువు పొడిగింపు

**ఒంగోలు టౌన్, జనవరి 1, ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణ సంబంధించి ఎస్సీల జనాభా, వారి వివరాలపై సోషల్ ఆడిట్ జనవరి 7 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అభ్యంతరాలు ఏమైనా ఉంటే గ్రామ, వార్డు సచివాలయాల్లో సమర్పించాలి. ఈ నెల 11 వరకు అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. సమగ్రంగా వివరాల సేకరణ అనంతరం 17న కులగణన తుది జాబితా ప్రదర్శించడం జరుగును.

## కారు డ్రైవింగ్ నందు ఉచిత శిక్షణ

**ఒంగోలు టౌన్, జనవరి 1, ప్రభాతవార్త**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామీణ ప్రాంత యువకులకు కారు డ్రైవింగ్ నందు నెల రోజుల శిక్షణ ఇస్తున్నట్లు రూడ్‌సెట్ డైరెక్టర్ శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6 నుండి శిక్షణ ప్రారంభం అవుతుందని, 18-45 సంవత్సరాల వయస్సు గల వారు ఎల్‌ఎల్‌ఆర్‌తో హాజరు కావాలని తెలిపారు. శిక్షణా కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించబడుతుందని, మరిన్ని వివరాలకై 9573363141 సెల్ నంబర్ సంప్రదించాలని తెలిపారు.

## నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ

**ఒంగోలు టౌన్, జనవరి 1, ప్రభాతవార్త**



ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎపి ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్ నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆర్‌జెడి వివి సుబ్బారావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని, సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తారక్‌నాథ్‌తో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**



2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త మండవ మురళీకృష్ణను అయన వ్యాపార సహచరులు,ఆత్మీయులు, ప్రముఖులు, కమ్మవారి సేవా సంఘం సభ్యులు ,కవులు కళాకారులు, సాంస్కృతికసంస్థల ప్రతినిధులు ఆయన కార్యాలయంలో కలిసి మండవ మురళీకృష్ణను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి ఆయనను అభినందించారుబొకేలు అందజేసి శాలువాలతో సత్కరించారు. కమ్మవారి సేవా సంఘం గౌరవాధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఆలా హనుమంతరావు, కోశాధికారి గార్లపాటి శ్రీనివాసరావు, సభ్యులు దుగ్గిన సభ్యులు దుగ్గినేని వెంకటరావు,మోటుపల్లి వెంకటేశ్వర్లు,గోగినేని వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు మన్నం సుబ్బారావు, మండవ సుబ్బారావు, చైతన్య స్వర భారతీ అధ్యక్షులు గాయకుడు నూకతోటి శరత్ బాబు, విద్యార్థి జేఏసీ రాయపాటి జగదీష్ పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు.

## బ్రిలియంట్ కంప్యూటర్స్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**




స్థానిక అంజయ్య రోడ్డు లోని బ్రిలియంట్ కంప్యూటర్స్ సంస్థలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనం గా జరిగాయి. బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ డ్రా. షేక్ న్యామతుల్లాబాషా మరియు ఎండీ డ్రా. తాహురాలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ న్యామతుల్లా గారు గత 30 సంవత్సరాలుగా సంస్థను ఆదరిస్తున్న ఒంగోలు ప్రజలకు తమ కృతజ్ఞతలు తెలుపుకుంటూ నూతన సంవత్సరం సందర్భం గా 100 మంది పేద విద్యార్థులకు ఉచిత జాబ్ ఓరియేంటెడ్ కంప్యూటర్ శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. అందుకోసం ఈనెల 4వతే దీలోపు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. విద్యార్థులు విద్యార్థినులు అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలోసమన్వయకర్త కోటేశ్వరరావు, నాగార్జున, డైరెక్టర్ అఖిల్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.“

## మాదిగ ఉద్యోగుల క్యాలండర్ ఆవిష్కరణ

**ఒంగోలు టౌన్, జనవరి 1, ప్రభాతవార్త**



ఎంఇఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గుంటూరులో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో మహాజన నేత మంద కృష్ణమాదిగ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత ఎంఆర్‌పిఎస్ ఘన విజయం అని, రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ ఆడిట్ సత్ఫలితం ఇస్తుందని, మాదిగ సమాజాన్ని ఉద్యోగులు ముందుండి నడిపించాలని, జాతి జన సంక్షేమం ధ్యేయంగా పనిచేయాలన్నారు. సమా వేశంలో ఎంఇఎఫ్ జాతీయ అధ్యక్షులు ఆచార్య శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి భిక్షాలు, ప్రకాశం జిల్లా అధ్య క్షులు కత్తి ఐజాక్, అన్ని రాష్ట్రాల నుండి ఎంఇఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## పారిశ్రామికవేత్త శిద్దాను సత్కరించిన నూతన వాసవి క్లబ్ నేతలు

**సంతనూతలపాడు, జనవరి 1, ప్రభాతవార్త**



నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పారిశ్రామికవేత్త వాసవి క్లబ్‌లు ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటీవ్ వైస్ ప్రెసిడెంట్ శిద్దా సూర్య ప్రకాష్‌రావును ఒంగోలులోని ఆయన కార్యాలయంలో సంతనూతలపాడు నూతన వాసవి క్లబ్ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా 2025 సంవత్స రానికి కేసీజీఎఫ్ ఎన్నికైన వాసవి క్లబ్ నూతన నియామక పత్రాలను వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావు, గ్రంధి లక్ష్మీ ప్రసాదరావులు పారిశ్రామిక వేత్త శిద్దా సూర్య ప్రకాష్‌రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షులు వేమూరి శేషారావు, సెక్రటరీ వి.ఆంజనేయులు, ఉపాధ్యక్షులు వేమా శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు జి.బద్రి నారాయణ, చక్కా సుబ్బరాయుడు, ఎస్‌వీవీ మల్లిఖార్జునరావు, మాజీ సెక్రటరీ సీహెచ్ రాము, రీజియన్ ఛైర్మన్ సీహెచ్ సత్యనారాయణ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం మిన్నంటిన సంబరాలు









**- మంత్రులు, ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారుల నివాసాల వద్ద శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరిన ప్రజలు**

**- లాయర్‌పేట షిర్డీసాయిబాబా హారతి సేవలో మాగుంట, దామచర్ల**

**ఒంగోలు, ప్రభాతవార్త**

కొత్త సంవత్సరంలోకి అడుగిడే క్షణాలను జిల్లా ప్రజానీకం నూతనోత్సవంతో ఆశ్వాదించారు. మంగళవారం రాత్రి మిన్నంటేలా సంబరాలు సాగాయి. ఆనందోత్సవాల నడుమ కొత్త ఏడాది 2025కు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సాదర స్వాగతం పలికారు. మైమరింపించేలా సాగిన న్యూఇయర్ పార్టీలో అంతా కలిసి సందడి చేశారు. ప్రత్యేకంగా వినోద కార్యక్రమాలను, పసందైన విందును ఆస్వాదిస్తూ స్వాగత నృత్యంతో ఆనంద తీరాలను చవిచూశారు. ఆటపాటలు నృత్యప్రదర్శనలు కామెడి, గేమ్స్ తదితర వాటితో పాటు మధుర గీతాలు, కళాకారుల ప్రదర్శనలతో అనుక్షణం ఆనందోత్సవాలతో న్యూ ఇయర్ పార్టీ కోలాహలంగా సాగింది. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. ఊరువాడ పండుగ చేసుకున్నారు. మంగళవారం రాత్రి నుంచే పెద్దఎత్తున నగరం, పట్టణాలు, మండల కేంద్రాల్లో దుకాణాలు వినియోగదారులతో కిటకిటలాడాయి. అర్ధరాత్రి దాటాక నగరంలోని చర్చి సెంటర్ వద్ద యువత సందడి చేశారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఉత్సాహంగా కేక్‌లు కోసికొని ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు.ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు లాయర్ పేటలోని సాయిబాబా గుడిలోని 2025 నూతన సంవత్సర సందర్భంగా నిర్వహించూ హారతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో దర్శి ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ చుండూరి రవిబాబు ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు. ఈసందర్భంగా కార్యకర్తలు, నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో వైసీపీ నాయకులు, మహిళలు హాజరయ్యారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి నివాస గృహం అయిన రామ్‌నగర్ రెండో లైన్‌లో మాగుంట అభిమానులు నిర్వహించిన 2025 నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా నుంచి అధిక సంఖ్యలో కూటమి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు మాగుంటకు తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులను, కార్యకర్తలను మహిళ నాయకులను అందరిని కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తలిపారు. ఈ సందర్భంగా అందరి కలిసి కట్టి అభివృద్ధికి, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని, కొత్త సంవత్సరంలో మీకు అన్ని మంచి జరుగుతాయని ఆయన ఆకాంక్షించారు. జనసేన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, జనసేన నాయకులు కందిమళ్ళ రవిశంకర్ ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలు, నాయకులు కలిసి అభివాదం తెలుపుకున్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను కూడా జిల్లా ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగరపాలక సంస్థలో ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, నగర మేయర్ గంగాడ సుజాత, కమీషనర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ కేక్‌నుకట్‌చేశారు. అనంతరం ఒకరికొకరు అభివాదంచేసుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో జడ్పీఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నగర వైసీపీ అధ్యక్షులు కటారి శంకర్, కొత్తపట్నం ఎంపీటీసీల అంజిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం అధ్యక్షులు ఏ.రవీందర్‌రెడ్డి, వైసీపీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పోలీసు తీసుకున్న నిర్ణయాల వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా న్యూఇయర్‌ను గ్రాండ్ సెలబ్రటీగా చేసుకున్నారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌కు జిల్లా ప్రజాప్రతినిధులు అందరూ అభినందనలు తెలిపినట్లు సమాచారం. ఎక్కడికక్కడ జిల్లాలో గొడవలకు తావు లేకుండా చర్యలు చేపట్టారు. ఏదీ ఏమైనా కూటమి ప్రభుత్వంలో మొదటి నూతన సంవత్సరం కావడం, భారీగా జరుపుకోవడం విశేషం.









## ఎమ్మెల్యే బియన్‌ను గజమాలతో సత్కరించిన మాజీ సర్పంచ్ అంకారావు

**సంతనూతలపాడు, జనవరి 1, ప్రభాతవార్త**



ఒంగోలులోని ఎమ్మెల్యే కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బుధవారం సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్‌ను సంతనూతలపాడు మాజీ సర్పంచ్, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ రంపతోటి అంకారావు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌తో కూడిన వారి తల్లిదండ్రుల చిత్రపటాన్ని మాజీ సర్పంచ్ అంకారావు ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత జనార్ధన్ ఆధ్వర్యంలో బైబిల్‌లు, గిఫ్ట్‌లు పంపిణీ

**సంతనూతలపాడు, జనవరి 1, ప్రభాతవార్త**



సంతనూతలపాడులోని అంబేద్కర్ నగర్ నందు గల ఇండియన్ పెంతికొస్టు చర్చిలో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్ ఆధ్వర్యంలో 200 మంది దైవస్తులకు బైబిల్స్, గిఫ్ట్‌లు పంపిణీ చేశారు. మొదట పాస్టర్ జనార్ధన్ ఆధ్వర్యంలో చర్చిలో ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, సంతనూతలపాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు, నీటి సంఘం అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు చిట్టెంశెట్టి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రంజన్ మిశ్రా జిల్లా పర్యటనపై సమీక్ష

**ఒంగోలు, ప్రభాతవార్త**



షెడ్యూల్డ్ కులముల ఉప వర్గీకరణపై అభిప్రాయ సేకరణ కోసం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమీషనర్ ఈనెల 5,6వ తేదీలలో జిల్లాలో పర్యటించనున్నది. ఈ నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు డీఆర్వో బి.చిన్న ఓబులేషు అధ్యక్షతన బుధవారం ప్రకాశం భవనంలో జరిగిన సమావేశంలో అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాజీవ్ రంజన్ మిశ్రా ఈనెల 5వ తేదీ మధ్యాహ్నం 12గంటలకు ఒంగోలుకు చేరుకుంటారని, అనంతరం ఎస్సీ కాలనీలో పర్యటిస్తారని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.లక్ష్మానాయక్ తెలిపారు. ఆ మరుసటి రోజు ఆరో తేదీన ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాల్‌లో ఉదయం 10గంటలకు జిల్లా అధికారులతో రాజీవ్ రంజన్ మిశ్రా సమీక్షిస్తారని, అనంతరం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు దళిత ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాలు, ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తారని ఆయన వివరించారు. ఈ దృష్ట్యా ఏర్పాటు చేసిన ఈ సమన్వయ సమావేశంలో శాఖల పరంగా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత ఉన్నతాధికారులకు డీఆర్వో దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని దళిత ఉద్యోగుల వివరాలను ఉప కులాలతో సహా గురువారం సాయంత్రం లోగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారికి సమర్పించాలని డీఆర్వో ఆదేశించారు. అదే విధంగా రాజీవ్ రంజన్ మిశ్రా పర్యటనకు సంబంధించిన బందోబస్తు, వసతితో పాటు వినతుల స్వీకరణకు సంబంధించిన ఏర్పాట్లపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని ఆయన చెప్పారు. రాజీవ్ రంజన్ మిశ్రా పర్యటనకు సంబంధించి గ్రామాలలో దండోరా వేయించి ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ డీఆర్వో ఆదేశించారు. జిల్లాలోని షెడ్యూల్ కులముల ప్రజలు, ఉద్యోగులు, కుల సంఘాల నాయకులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని సహకరించాలని ఆయన కోరారు.

# మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు









**ఒంగోలు, ప్రభాతవార్త**

మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో తమ అభిమాన నాయకుడు శిద్దా రాఘవరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లాల నుండి అభిమానులు, శ్రేయోభిలాషులు భారీగా తరలి వచ్చారుజ్యోతి గ్రానైట్ ఎక్స్‌పోర్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సి ఓ.ఓ.ఎమ్. శివరామ్ పవన్,ఫ్యాక్టరీ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా రాఘవరావు దంపతులు కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ.ఎమ్. శివరామ్ ఆధ్వర్యంలో భారీ గజమాల ను శిద్దా రాఘవరావు దంపతులు వేసి శుభాకాంక్షలు తెలియచేసారు. అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శిద్దా రాఘవరావు దంపతులకుకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం రా ష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా కు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఒంగోలు బాపూజీ మార్కెట్ కాంపెక్స్ అసోసియేషన్, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్, సిల్వర్ మర్చంట్ అసోసియేషన్, చాంబర్స్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, వాసవి క్లబ్, వాసవి మహిళలు, ఆర్యవైశ్య యువ జన సంఘం ప్రతినిధులు శిద్దా రాఘవ రావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. బల్లికురవ లక్ష్మి గ్రానైట్ మేనజర్ ఉప్పుటూరి కృష్ణ, చందోలు మణికంత, షేక్ గౌస్ బాష, ఆడిటర్ అద్దంకి మురళి కృష్ణ, గూడూరు శ్రీనివాసరావు, వాసవి గ్రానైట్, సుదర్శన్ గ్రానైట్, గోల్డెన్ గ్రానైట్ సిబ్బంది, దర్శి శిద్దా యూత్ ఆధ్వర్యంలో గజమాలతో శిద్దా రాఘవరావు దంపతులకు సత్కార్యం చేశారు.

మాజీ ఎమ్.ఎల్.ఏ.దివి శివరామ్,శిద్దా పాండురంగారావు, శిద్దా పెద్దబాబు, కృష్ణ సాయి గ్రానైట్ శిద్దా హనుమంతరావు ఆపిల్ గ్రానైట్ శిద్దా సూర్య ప్రకాశ రావు,శిద్దా బాలాజీ,శిద్దా సురేష్, రంగమన్నార్, షా హల్ చలువాది హనుమంతరావు, గుప్తాస్ వీరబాబు, అలహరి చెంచల రావు,గ్రానైట్ పరిశ్రమకు చెందిన ప్రముఖులు రావిపూడి లక్ష్మీ నారాయణ,సత్య గ్రానైట్ సుధాకర్, శిద్దా ప్రసాద్,శిద్దా సాయి బాబు,శిద్దా ప్రసాద్,,,సి.ఐ.లు,,జిల్లా మైనింగ్ అధికారి,,సరస్వతీ విద్యా సంస్థల ఛైర్మన్ రమణారెడ్డి,చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమలకు చెందిన ప్రముఖులు బొమ్మిశెట్టి కిరణ్,గ్రంధి శ్రీహరి,నూకల సురేంద్ర కుమార్,పబ్బిశెట్టి రవి, హనుమంత్,హంస గ్రానైట్ చంద్ర,గౌస్ బాషా, చందోలు మణికంత,,దర్శి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోలా ఉదయ్ భాస్కర్, బొగ్గవరపు సుబ్బారావు, కరూర్ వైశ్య బ్యాంక్ సిబ్బంది, సిటీ యూనియన్ బ్యాంకు ఒంగోలుకు చెందిన వాణిజ్య వర్తక సంఘాలకు చెందిన ప్రముఖులు పెద్ద ఎత్తున తరలివచ్చి శిద్దా రాఘవరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. శ్రీశైలం దేవస్థానం, వల్లూరు దేవస్థానం, కోటప్పకొండ దేవస్థానం వేద పండితులు, సంత పేట సాయి మందిరం నిర్వాహకులు అలహరి చెంచల రావు శిద్దా రాఘవరావు దంపతులకు,వేద ఆశీర్వాదాలు,తీర్థ ప్రసాదాలు అందచేసారు..ఐద్వా ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్ ను శిద్దా రాఘవరావు ఆవిష్కరించారు. విశ్వ హిందు పరిషత్ ఒంగోలు వారు శిద్దా రాఘవరావు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కళ తప్పిన నూతన సంవత్సర వేడుకలు

## - పల్లెలోనూ ,పట్టణాల్లోనూ కనిపించని నూతన సంవత్సర హడావిడి
## - అధిక శాతం ఇళ్ళకే పరిమితమైన యువత




**అద్దంకి రూరల్ ,జనవరి 1 , ప్రభాతవార్త**
యావత్తు సమాజం ఎదురుచూసే నూతన సంవత్సర వేడుకలు కళ తప్పాయి. గతంతో పోల్చి చూస్తూ దాదాపు యువత కూడా అదకశాతం ఇళ్లకే పరిమితమయ్యారు. పల్లెల నుండి పట్టణాలవరకు ఎక్కడా 2025 నూతన సంవత్సర వేడుకలు ఉవ్వెత్తున జరుపుకున్న దాఖలాలు కనిపించలేదు. నూతన సంవత్సర వేడుకలు అనగానే ఉత్సాహంగా ఉరకలెత్తే యువత కూడా ఈ సారి అధికశాతం ఇళ్లకే పరిమితమయ్యారని చెప్పవచ్చు. నియోజకవర్గంలో ఈ సారి వైసీపీ క్యాడర్ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. అదికార కూటమి నేత అద్దంకి శాసన సభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ నూతన సంవత్సర వేడుకలకు దూరంగ ఆఉండటంతో అదికార పార్టీలో ఎక్కడా ఉత్సాహం కనిపించలేదు. వైసీపీ ఇన్‌చార్జి పానె ంచిన్న హనమిరెడ్డి అద్దంకిలోని నియోజకవర్గ కార్యాలంలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనడంతో క్యాడర్‌లో కాస్త ఛలనం కనిపించింది.

### ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లోనూ కనిపించని నూతనోత్సాహం
నియోజకవర్గంలో ఏ ఒక్క ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లోనూ కూడా ఈ సారి నూతన సంవత్సర వేడుకల హడావిడి కనిపించలేదు. సాదారణంగా ప్రతి ఏటా నూతన సంవత ్సరం రోజుల కనిపించే వ్యాపార వర్గాల్లోనూ అంతటా నిర్లిప్తతే కనిపించింది.

### ప్రవేటు విద్యా సంస్థల్లో నామ మాత్రంగా
నూతన సంవత్సర వేడుకలకు యావత్తు ప్రజానికం నుండి ఆసక్తికర సంకేతాలు లేక పోగా ప్రవేటు విద్యాసంస్థల్లో మాత్రం నామమాత్రంగా మొక్కుబడిగా నూతన సంవత్సర వేడుకలు జరిపాయి. సంతమాగూలూరు మండలంలో మన బాలభారతి ఇంగ్లీషుమీడియం హైస్కూలు లో అకడమిక్ డైరెక్టర్ ఒంటెద్దు అంజిరెడ్డి అధ్యక్షతన నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ కార్యకమంలో పాఠశాల కరస్పాండెంట్ ముప్పాళ్ళ వెంకటేశ్వర్లు, నిర్వహణ కమిటి సభ్యులు దుగ్గెంపూడి పవన్ కుమార్ పాఠశాల సిబ్బంది పాల్గొని నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.

### వ్యాపారస్తుల్లో నిరుత్సాహం - మిగిలిపోయిన తినుబండారాలు
ప్రజలు నూతన సంవంత్సర వేడుకల పట్ల ఆసక్తి కనబరచక పోవడంతో ముఖ్యంగా వ్యాపార వర్గాల్లో నిరుత్సాహం నెలకొంది. నూతన సంవత్సర వేడుకల ఆఫర్ అంటూ ముఖ్యంగా హోటల్ యజమానులు రక రకాల ఆఫర్లు విస్తృత ప్రచారంచేసి తినుబండారాలు సిద్ధం చేసినా అవి అధిక శాతం మిగిలి పోవడంతో నూతన సంవత్సర ప్రారంభం తమకు నిరాశే మిగిల్చిందని అంటున్నారు.

## రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్
## యౌలానా ముస్తాక్ అహ్మద్‌కు కొమ్మాలపాడు నేతల శుభాకాంక్షలు



**అద్దంకి రూరల్ ,జనవరి 1 ,ప్రభాతవార్త**
రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కారోపరేషన్ చైర్మన్ యౌలానా ముస్తాక్ అహ్మద్‌కు నూతన సంవ్సర వేడుకల సందర్భంగా కొమ్మాలపాడు నేతల చైర్మన్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినివారిలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మోతాదు భాషా,వబాపట్ల జిల్లా మైనార్టీ సెల్‌కార్యదర్శి బాజీమసూద్, కొమ్మాలపాడు గ్రామ యువనాయులు మన్నేపల్లి ఖాదర్ మస్తాన్ తదితరులు ఉన్నారు.

## గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ అధ్యక్షులుగా రావిరేల శ్రీనివాసరావు(వాసు)



**అద్దంకి రూరల్ ,జనవరి 1 , ప్రభాతవార్త**
సంతమాగులూరు గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ అధ్యక్షులుగా రావిరేల శ్రీనివాసరావు(వాసు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంతమాగులూరు తాహాశీల్దార్ కార్యాలంలో బుధవారం డిప్యూటీ తాహసీల్దార్ రాఘవరావు అధ్యక్షతన జరిగిన గ్రామ రెవెన్యూ అదికారుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రావంగ ఆఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా రావిరేల శ్రీనివాసరావు(వాసు),ఉపాధ్యక్షులుగా సయ్యద్ కరీం, కార్యదర్శిగా బయ్యవరపు శ్యామ్యూల్, ప్రెజరర్‌గా శ్రీలత, సహయ కార్యదర్శిగా రామబ్రహ్మం, కార్యవర్గ సభ్యులుగా ఈహెచ్‌కే చైతన్య, బి.సీ.హెచ్.బిక్షాలు, కాశయ్య, కాశిరెడ్డి, రాధికాకృష్ణవేణి,లు ఏకగ్రీవంగా ఎనుకున్నారు. నూతన కమిటికి తాహసీల్దార్ కె.రవిబాబు, మండల నాయకులు తేలప్రోలు రమేష్, చేవూరి వాసరెడ్డి, ఎంపీపీ ఎనుబర్ల యల్లమంద,మండల సర్పంచుల సంఘ అధ్యక్షులు పుట్టవారిపాలెం సర్పంచ్ సన్నెబోయిన గురుబ్రహ్మం తదితరులు అభినందనలు తెలిపారు. నూతన కమిటి తమ హక్కులతోపాటు భాద్యతలను కూడా గుర్తెరిగి నిర్వహంచాలని నేతలు సూచించారు.

## సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేసిన కూటమి పాలకులు

### - అద్దంకి వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి
### - అద్దంకి వైసీపీ కార్యాలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
### - ఉత్సాహంగా పాల్గొన్న అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు
### - ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అద్దంకి అభ్యర్ధిని నేనే




**అద్దంకి రూరల్ ,జనవరి 1 , ప్రభాతవార్త**
సూపర్ సిక్స్ పేరుతో కూటమి పాలకులు ప్రజలను మోసం చేశారని అద్దంకి వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి అన్నారు. అద్దంకి వైసీపీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నూతనసంవత్సర వేడుకలు జరిపారు.నూతన సంవత్సర పార్టీ కేలండర్‌ను చిన్న హనిమిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండాలు, గ్రామాల నేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సన కేక్‌ను కార్యాకర్తల కేరింతల నడుమ పానెం చిన్న హనిమిరెడ్డి కట్ చేసి నేతలకు కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పేరుతో ఎన్నికల సమయంలో రాష్ట్రప్రజలను కూటమినేతలు మాయజేసి అధికారం లోకి వచ్చారాన్నరు. అనంతరం పాలన పగ్గాలు చేపట్టి ఆరు మాసాలు దాటుతటుతున్నా ఏ ఒక్క పథకమూ అమలు చేయలేదన్నారు. కాకిలెక్కలు కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజాలను మోసం చేస్తున్నారని విమిర్శంచారు. అద్దంకి నియోజకవర్గంలో నాయకత్వ మార్పుపై వస్తున్న వదంతులను ఎవ్వరూ నమ్మవద్దని ఎన్నికలు ఎప్పుడు జరిగా అద్దంకి వైసీపీ అభ్యర్ధిగా తానే ఉంటానని పానెం చిన్న హనిమిరెడ్డి స్పష్టం చేవారు.

## నాయకుల ఇళ్ళ దగ్గర నూతన సంవత్సర వాతావరణ సందడి

### - శుభాకాంక్షలు తెలపడానికి పోటీలుపడిన పార్టీ శ్రేణులు




**యర్రగొండపాలెంరూరల్, జనవరి 1, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం నాయోజకవర్గ 5మండలాల పరిధిలో యర్రగొండపాలెం క్యాంపు కార్యాలయాలు కొత్త సంవత్సర శుభాకాంక్షలను తెలిపే ప్రజలతో కిటకిటలాడాయి. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పట్టణంలోని సాయిబాబా గుడిదగ్గర శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ నివాసం వద్ద తెల్లవారు జాము నుంచే ఆ పార్టీ శ్రేణులతో జాతరను తలపించింది. అదేవిధంగా నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు విడిది తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరిగింది. ఉదయం నుంచే ఆ పార్టీ శ్రేణులు ఎరిక్షన్ బాబుకు అభినందనలు తెలపడానికి పోటీలు పడటంతో ఆ రహదారులలో ట్రాఫిక్ స్తంభించిపోయింది. రెండు పార్టీల వారు తమను అభినందించడానికి వచ్చిన ఆ పార్టీ శ్రేణులకోసం విందు భోజనాలను ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ వారు వెజిటబుల్ పలావు వండి వార్చితే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఏకంగా చికెన్ బిర్యానీల విందు ఏర్పాటు చేశారు. ప్రజలు ఆ పార్టీకి చెందిన శ్రేణులు ఎమ్మెల్యే చంద్రశేఖర్ వైపునకు కదిలి వచ్చాయి. మరోవైపు ప్రభుత్వ అధికారులు, ఆ పార్టీశ్రేణులు ఎరిక్షన్ బాబు వద్దకు వచ్చి అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి చెందిన రెండవగ్రూపుకు చెందిన శ్రేణులు అధికారులతోపాటు సామాన్య ప్రజలు ప్రముఖ వైద్యులు మన్నె రవీంద్రకు అభినందనలు తెలపడానికి పోటీపడ్డారు. మధ్యవర్తిగా ఉండే ప్రజలు ముగ్గురు నాయకుల దగ్గరకు తిరుగుతూ కనపడ్డారు. నాయకుల క్యాంపు కార్యాలయాల దగ్గరే భోజనాల సదుపాయం ఉండటంతో పట్టణంలోని హోటళ్ళు వెలవెలబోతూ కనిపించాయి.

# ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర ప్రశంసనీయమైనది

### - గొట్టిపాటి కమల్‌కిషోర్



**బల్లికురవ, జనవరి 1, ప్రభాతవార్త**
ప్రజాస్వామ్యంలో దైనందిక జీవితంలో వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర ప్రశంసనీయమని టీడీపీ యువ నేత గొట్టిపాటి కమల్ కిషోర్ అన్నారు. బుధవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కార్యాలయంలో ఆయన వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అక్షరాన్ని ఆయుధంగా మలుచుకుంటూ వార్త దినపత్రిక ప్రజల పక్షాన చేస్తున్న పోరాటం మరువలేనిదని అన్నారు. ఎప్పటికప్పుడు ఇదే తరహాలో ప్రజల పక్షాన నిలుస్తూ వార్త దినపత్రిక ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. టీడీపీ సీనియర్ నాయకులు క్లష్టర్ ఇన్‌ఛార్జీ మల్లీనీడి గోవిందరావు మాట్లాడుతూ సమస్యలకు వేరవకుండా సమస్యలకు పరిష్కారం చూపే దిశగా వార్త దినపత్రిక ముందుకు సాగటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాలం వీరాంజనేయులు, సుబ్బారావు, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

### - సంతాపం తెలిపిన జనసేన జిల్లా కార్యదర్శి




**సంతమాగులూరు, జనవరి 1, ప్రభాతవార్త**
పాతమాగులూరు గ్రామానికి చెందిన అన్నెం బ్రహ్మేశ్వరరావు(48) నర్సరావుపేట మండలం పరిధిలో లక్ష్మీపురం గ్రామ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నరసరావుపేట ఆర్టీసీ డిపోలో కంట్రాక్ట్ బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి డ్యూటీ దిగి బస్సు బస్టాండ్ ఆవరణలో నిలిపివేసి తన సొంత గ్రామమైన పాతమాగులూరు మోటారు సైకిల్‌పై వస్తుండగా ఎదురుగా అతివేగంగా లారీ ఢీ కొట్టడంతో మృతి చెందాడు. నర్సరావుపేట గ్రామీణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి చల్లా కృష్ణ మృతికి సంతాపం తెలిపారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన దామచర్ల సత్య



**పొన్నలూరు, జవనరి 1, ప్రభాతవార్త**
ప్రజాస్వామ్యంలో దైనందిక జీవితంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర ప్రశంసనీయమని రాష్ట్ర మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. బుధవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ అక్షరాన్ని ఆయుధంగా మలుచుకుంటూ వార్త దినపత్రిక ప్రజల పక్షాన చేస్తున్న పోరాటం మరువలేనిదని అన్నారు. ఎప్పటికప్పుడు ఇదే తరహాలో ప్రజల పక్షాన నిలుస్తూ వార్త దినపత్రిక ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొండపి వార్త ఆర్సీ ఇన్‌ఛార్జ్ పల్లపోతు మాల్యాద్రి, కొండపి, టంగుటూరు, సింగరాయకొండ మండలాల వార్త రిపోర్టర్లు శ్రీనివాసరావు, పి.దేవదాసు, సుధాకరరావు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**జరుగుమల్లి, జనవరి 1, ప్రభాతవార్త**
మాజీ మంత్రి వర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయం వద్ద ఘనంగా 2025 నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా జరుగుమల్లి మండలం వైసీపీ నాయకులు డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండల కన్వీనర్ బత్తిన మధన మనోహరరావు, సమాచార విభాగం అధ్యక్షులు కనపర్తి శేషారెడ్డి, దుంపా అనిల్ కుమార్‌రెడ్డి, పిన్నిక శ్రీనివాస్, కొర్రపాటి వెంకటేశ్వర్లు, స్వర్ణ మధు, వైసీపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో నూతన సంవత్సర వేడుకలు


**జరుగుమల్లి, జనవరి 1, ప్రభాతవార్త**
మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరమును పురష్కరించుకుని మండల కేంద్రమైన జరుగుమల్లి బేతేలు ప్రార్ధన మందిరంలో క్రైస్తవులు ఉదయం నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రార్ధన నిర్వహించారు. ఈ సందర్భంగా బేతేలు ప్రార్ధన మందిరం సంఘ కాపరి నంబూరి యోహాను మాట్లాడుతూ 2024 సంవత్సరం అంతయు కృపా క్షేమములతో కాచి కాపాడిన ఆ దేవుడు 2024 సంవత్సరం కూడా ఆ నజరేయుడైన ఏసుక్రీస్తు ప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరి మీద ఉండాలని ప్రతి ఒక్కరూ సంతోష ఆయురారోగ్యాలతో కాపాడాలని ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్ధన అంనతరం స్వీట్లు, పలహారాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సంఘ విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఫ్లెక్సీలు చించివేత



**యర్రగొండపాలెం రూరల్, జనవరి 1, ప్రభాతవార్త**
పట్టణంలోని జాతీయ రహదారి రోడ్డు డివైడర్లపై ఏర్పాటు చేసిన తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చించివేతకు పాల్పడ్డారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మార్కాపుర రోడ్డు కొత్తపల్లి స్టేజ్ మాజీ మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయం దగ్గర నుంచి ఫైర్ స్టేషన్ మలుపు వరకు ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, వివిధ హోదాలలో ఉన్న నేతలు కట్టిన దాదాపుగా 30కి పైగా ఫ్లెక్సీలను ఎవరో కావాలనే అదేపనిగా కక్షకట్టి చించివేశారు. ఫ్లెక్సీలను చించిన దుండగులు సిసి కెమెరాలు లేని ప్రాంతాలను ఎంచుకొని అర్ధరాత్రి చించివేసినట్లుగా తెలుస్తుంది. వీటిని ఉదయం గమనించిన ఎరిక్షన్ బాబు వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పిచ్చి పైశాచిక చేష్టలను గమనించిన ప్రజలు ఇక్కడ తెలుగుదేశంపార్టీలో రెండు గ్రూపులు ఉన్నప్పటికీ ఇది ముమ్మాటికి గ్రూపుల ఆధిపత్యం పనికాదని అదేపార్టీకి అదే గ్రూపులకు చెందిన వారి పనేనని చర్చించుకుంటున్నారు. ప్రతిపక్షంగా వైసిపి పార్టీవారు మాట్లాడుతూ ఇలాంటి దిక్కుమాలిన పనులకు మా పార్టీ వొడిగట్టదని, అసలు ఇక్కడ ఒక తెలుగుదేశం పార్టీ ఉందనే ఆలోచన మాకు లేదని కొట్టిపారేస్తున్నారు.

## మండల బిజేపి అధ్యక్షులుగా బాదం కిషోర్ ఎన్నిక



**కంభం రూరల్, జనవరి 1 ,ప్రభాతవార్త**
కంభం మండల బిజేపి అధ్యక్షులుగా బాదం కిషోర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజేపి జిల్లా కోశాధికారి బాదం మనోహర్ తెలిపారు.జిల్లా బిజేపి కార్యాలయం ఆదేశాల మేరకు కంభం పట్టణంలోని బిజేపి కార్యాలయంలో జిల్లా బిజేపి కోశాధికారి బాదం మనోహర్ ఆధ్వర్యంలో బుధవారం కంభం మండల బిజేపి అధ్యక్షులుగా బాదం కిషోర్‌ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బిజేపి నాయకులు, కార్యకర్తలు కంభం మండల నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బాదం కిషోర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ అసెంబ్లీ కన్వీనర్ పళ్లెం శ్రీనివాసులు, బోండిగ మురహరి, సెట్లం సాయిరెడ్డి, సంజీవుల వెంకటేశ్వర్లు, కనుమర్లపూడి బాలసుబ్బయ్య, పులిపాటి చెన్నకేశవులు, మహేశ్రామ గురవయ్య, మరియు పలువురు బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజాయితీని చాటుకున్న షాపు యజమాని



**మార్కాపురం రూరల్, జనవరి 1, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని మార్కాపురం పట్టణ ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉన్న ఎన్ఎస్ కాంప్లెక్సులోని మహేష్‌కు చెందిన నిత్యావసర సరుకుల దుకాణంలో సరుకులు కొనుగోలు చేసేందుకు వచ్చిన ఆర్అండ్‌బి రిటైర్డ్ సూపరింటెండెంట్ పులుకూరి జయరావు తన చేతికి ఉన్న బంగారు ఉంగరాన్ని పొరపాటున షాపులో జారవిడుచుకున్నాడు. ఇంటికి వెళ్ళి తన ఉంగరం పోయిన విషయాన్ని గమనించి షాపుకు వెళ్ళి యజమాని మహేష్‌కు తెలియజేశారు. గమనించిన షాపు యజమాని మహేష్ 4రోజుల తరువాత షాపులోని వస్తువులను సర్దుతుండగా బంగారు ఉంగరం కనిపించడంతో పోగొట్టుకున్న వ్యక్తిని గుర్తించి సమాచారం తెలిపి అందజేసి అతని నిజాయితిని చాటుకున్నాడు. ఉంగరం తిరిగి ఇచ్చి తన నిజాయితీ చాటుకున్న యజమాని మహేష్‌ను పలువురు అభినందించారు.

# ఘనంగా మరియమాత దివ్య మాతృత్వ పండుగ



**మార్కాపురం రూరల్, జనవరి 1, ప్రభాతవార్త**
స్థానిక రైల్వే స్టేషన్ రహదారిలోగల ఆర్‌సిఎం చర్చి నందు మరియమాత దివ్య మాతృత్వ మహోత్సవమును ఆ చర్చి ఫాదర్ జాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సదర్భంగా మంగళవారం అర్ధరాత్రి చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్ధనలో ఆయన సందేశం ఇస్తూ మరియమ్మకు దేవదూత వచ్చి అమ్మ! భయపడకుము నీవు దేవుని అనుగ్రహమును పొంది ఉన్నావు పరిశుద్ధాత్మ వలన నీవు గర్భము ధరించి ఒక శిశువుకు జన్మనిస్తావని ఆ శిశువుకి యేసు అనే పేరు పెట్టుము అని చెప్పిందని అన్నారు. ఆయన మహనీయుడైన మహోన్నతుని కుమారునిగా పిలవబడతాడని ఆయన రాజ్యమునకు అంతమే ఉండదని దేవదూత పలికిందని ఆయన అన్నారు. జనవరి ఒకటవ తేదీన ఖమరియమాత దేవుని తల్లి' అనే పండుగను ప్రపంచంలోని కతోలికులందరూ జరుపుకుంటారని ఆయన అన్నారు. మరియమాత జన్మనిచ్చిన ఏసుక్రీస్తులో దైవత్వము, మానవత్వము సంపూర్ణముగా కలిగి ఉన్నారని ఆయన అన్నారు. అనంతరం కేకును కట్ చేసి క్రైస్తవులందరికీ మరియమాత దివ్య మాతృత్వమహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్యా స్త్రీలు పాటర్ ఫిలో, అచల, శిరీష, ఉపదేశి, జేమ్సులు పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. పెద్ద ఎత్తున భక్తులు, గుడిపెద్దలు తదితరులు పాల్గొని మరియమాత కృపకు పాత్రులు అయ్యారు.

# ప్రతిక్షణం ప్రశ్నించే పేపర్ 'వార్త' పేపర్

### - క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, జనవరి 1 ,ప్రభాతవార్త**
ప్రతిక్షణం సమాజంలో జరిగే సంఘటనలపై ప్రశ్నించే పేపర్ వార్త పేపర్ అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. 2025వార్తదినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గిద్దలూరు పట్టణ వార్త రిపోర్టర్ వేములపాటి శేఖర్ ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో వార్తలను నిష్పక్షపాతంగా ప్రచురితం చేస్తున్న వార్త యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రతిక్షణం ప్రజలపక్షాన ఉండి ప్రజలకోసం పోరాటం చేసే పేపరు వార్త పేపర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిష్టులు, తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఏడాదిలో ప్రజల జీవితాల్లో సంతోషాలు వెల్లివిరియాలి

### - వైసిపి సమన్వయకర్త కెపి నాగార్జునరెడ్డి



**గిద్దలూరు, జనవరి 1, ప్రభాతవార్త**
నూతన ఏడాదిలో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని మార్కాపురం మాజీ శాసనసభ్యులు, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెపి నాగార్జున రెడ్డి ఆకాంక్షించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున గిద్దలూరు పట్టణంలో ఉన్న వైసిపి కార్యాలయం నందు బుధవారం ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది తీపి, చేదు సంఘటనలను జ్ఞాపకాలుగా పెట్టుకుని కొత్త ఆశలతో నూతన ఏడాదిలో అభివృద్ధి వైపు సాగుదామని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బిజేపి అధ్యక్షులు ఉదయశంకర్



**గిద్దలూరు, జనవరి 1 ,ప్రభాతవార్త**
నూతన సంవత్సరం 2025 వార్త దినపత్రిక క్యాలెండర్‌న భారతీయ జనతాపార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయశంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిద్దలూరు పట్టణ రిపోర్టర్ వేములపాటి శేఖర్ ఆధ్వర్యంలో ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ నిజాలను నిర్భయంగా ప్రచురితం చేస్తున్న పత్రిక వార్త పత్రిక అని అన్నారు. ఈ సందర్భంగా వార్త పత్రిక పాత్రికేయులను, యాజమాన్యాన్ని, సిబ్బందిని ప్రత్యేంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్త పత్రిక పాత్రికేయులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**గిద్దలూరు, జనవరి 1, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 2025 నూతనసంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి నియోజకవర్గ ప్రజానీకం తెలుగుదేశం, జనసేనా, బిజేపి నాయకులు, కార్యదర్శులు, అభిమానులు బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం 7 గంటల నుండే నియోజకవర్గంలోని 6మండలాల నుంచి కార్యకర్తలు బారీగా తరలిరావడంతో కార్యాలయం వద్ద కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. పేద విద్యార్థులకు సహకారం అందించాలని పూలదండలు, శాలువాలు వద్దని పిలుపునివ్వడంతో పలువురు నాయకులు, కార్యకర్తలు పుస్తకములు, పెన్నులు ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కొత్త సంవత్సరం గిద్దలూరు ప్రజానీకం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది ముందుకు సాగాలని గిద్దలూరు కొత్త పుంతలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ప్రజలకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ,బిజేపి, జనసేనా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

## పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**గిద్దలూరు, జనవరి 1 ,ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి, వైసిపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాసంలో 2025 నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి వైసిపి కార్యకర్తలతో పాటు పిడతల అభిమానులు ఇంటికి చేరుకొని వారిరువురికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పలువురు పూలమాలలు, శాలువాతో వారిని సత్కరించారు. గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు వారి కుటుంబ సభ్యులకు, వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డితోపాటు ప్రవీణ్ కుమార్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే కందులకు శుభాకాంక్షలు తెలిపిన

## రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని, అధికారులు



**కొనకనమిట్ల, జనవరి 1, ప్రభాతవార్త**
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి మార్కాపురంలోని ఆయన నివాస గృహంలో బుధవారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని పూలమాలలు వేసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలోతెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ మోరబోయిన బాబురావు, మాజీ మండల కన్వీనర్లు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కే.నరసింహారావు, వి.వెంకటరామిరెడ్డి, నాయకులు ఏదుబాటి వెంకటనారాయణ, సర్పంచ్ పెరికే సుఖదేవ్, మాజీ సర్పంచ్‌లు కోనంకిసాల్మన్,డి.శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు బాసాపతినాయుడు,కాటమరాజు, భీమాంజనేయ రెడ్డి, ఎం.చెన్నారెడ్డి, రంగస్వామి,నీటి సంఘం అధ్యక్షులు లక్ష్మయ్య, పలువురు నాయకులు తహాశీల్దార్ ఏ.సురేష్, డిప్యూటీ తహాశీల్దార్ అరుణ, వీఆర్వోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పొదిలి ఏఎంసీ మాజీ చైర్మన్ రామలింగయ్య గుండెపోటుతో మృతి

## – నివాళులర్పించిన ఎమ్మెల్యే కందుల, పలువురు నాయకులు




**కొనకనమిట్ల, జనవరి 1, ప్రభాతవార్త**
పొదిలి మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య గుండెపోటుతో మంగళవారం రాత్రి పొదిలిలో ఆయన నివాస గృహంలో మృతి చెందారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. రామలింగయ్య భౌతికకాయాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బుధవారం సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చప్పిడి రామలింగయ్య తనకు అన్న లాంటి వారని, సరైన సమయంలో మంచి సలహాలు వారి నుండి పొందేవాడినని చినమనగుండం గ్రామ సర్పంచ్‌గా, కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షునిగా పొదిలి ఏఎంసీ చైర్మన్‌గా పదవులు చేపట్టి ఆదర్శవంతంగా ప్రజల కోసమే పని చేశారని గుర్తు చేశారు. గత 35 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి ఎంతో కష్టపడి పని చేశారని, అటువంటి వ్యక్తి లేకపోవడం పార్టీకి తీరనిలోటని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని వారిని ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, మండల టీడీపీ కన్వీనర్ మోరబోయిన బాబురావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, మండల మాజీ కన్వీనర్లు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వరికూటి వెంకటరామిరెడ్డి, కనకం నరసింహారావు, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, మాజీ సర్పంచ్‌లు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోటేశ్వరరావు, కోనంకి సాల్మన్, ఈర్ల బాల వెంకటేశ్వర్లు, పొదిలి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ కే.కళావతి, నాయకులు ఏదుబాటి వెంకట నారాయణ, నాయకులు పరిటాల సుబ్బయ్య, పి.తిమోతి, ఇజ్రాయిల్, చెన్నకేశవులు, మువ్వా కాటమరాజు, పి.సంతోష్, మాలపాటి వెంకటరెడ్డి, సీఐటీయు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రమేష్, వీఆర్వో కిలారి సుబ్బారావు, రిటైర్డ్ వీఆర్వో ఏ.తిరుపతిరెడ్డి, పలువురు పొదిలి మండల టీడీపీ కన్వీనర్ మీగడ ఓబుల్‌రెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కొనకనమిట్ల, జనవరి 1, ప్రభాతవార్త**
మండలంలోని కొనకనమిట్ల, గొట్లుగట్టు, పెద్దారికట్ల, చిన్నారికట్ల గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా యువత కేక్ కట్ చేసి వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు, ఇళ్ల ముంగిట మహిళలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగులతో ముగ్గులు వేశారు.

### మాజీ ఎమ్మెల్యే ఉడుముల ఇంటా నూతన సంవత్సర వేడుకల సందడి :



పొదిలిలో నివాసముంటున్న కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వైకాపా కార్యకర్తలు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, రేగడపల్లి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వరరెడ్డి, వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి సంజీవరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు శ్రీరామ్ శ్యాంసన్, రాగి గురవయ్య, మాజీ సర్పంచ్ జి.గురవారెడ్డి, సర్పంచ్ పిన్నిక పిచ్చయ్య, కొనకనమిట్ల, పొదిలి, పలు మండలాలల్లోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, అధికారులు మాజీ ఎమ్మెల్యే ఉడుములను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పొదిలి మాజీ ఎంపీపీ కే.నరసింహారావు, మాజీ జడ్పీటీసీ సాయి రాజేశ్వరరావు, వైకాపా పట్టణ అధ్యక్షురాలు నూరాన్ బేగం, పలువురు పాల్గొన్నారు. మార్కాపురంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, ఇన్‌ఛార్జీ అన్నా రాంబాబు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిలను మండల వైసీపీ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ మంత్రి సురేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైకాపా నేతలు



**పొన్నలూరు, జనవరి 1, ప్రభాతవార్త**
మాజీ మంత్రి, కొండపి వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్‌కు మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు సింగరాయకొండలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి





**మార్టూరు, జనవరి 1, ప్రభాతవార్త**
పల్నాడు, బాపట్ల జిల్లాల బోర్డర్ వద్ద ఒంగోలు వైపు వచ్చే మార్గంలో మోటారు సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తులను లారీ గుద్దింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు కొల్లు రాము, పల్లపు గోపి, కోట్ల ఉమాలలో ఇద్దరు వ్యక్తులు కొల్లు రాము, పల్లపు గోపిలు అక్కడికక్కడే మృతి చెందారు. ఇంకొకరిని 108 చిలకలూరి పేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# శత జయంతి వేడుకలు

**మద్దిపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
కామ్రేడ్ నల్లూరి అంజయ్య విద్యార్థి దశ నుండే తాను అమరుడయ్యే వరకు ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కమ్యూనిజం మాస పత్రిక సంపాదకులు సీపీఐ సీనియర్ నాయకులు ఎంసీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కామ్రేడ్ నల్లూరి అంజయ్య జన్మించి 100 సంవత్సరాలు అయినందున భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలలో అడుగు పెట్టడంతో దీంతో సీపీఐ శతవసంతాలుగా కుల మత రహిత సమాజం కోసం ఆర్థిక సమానతత్వం కోసం సామాజిక న్యాయం కోసం ఎంతో మంది త్యాగాలు చేశారని ఆయన అన్నారు. పరిధిలోని పెద్దకొత్తపల్లి, అంజయ్య నగర్, నర్సాయపాలెం గ్రామాలలో అరుణ పతకాలు ఆవిష్కరిస్తూ బైక్ ర్యాలీ నిర్వహిస్తూ వారం సాయంత్రం మారెళ్ళ గంటపాలెం నల్లూరి అంజయ్య స్థూపం వద్ద శత జయంతి సభను నిర్వహించినట్లు పత్రికా ప్రకటనలో ఎంసీ వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**మద్దిపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
మంగళవారం అర్ధరాత్రి నుంచే నూతన సంవత్సరం వేడుకలను ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నాఉ. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం, నూతన సంవత్సర వేడుకల నందు మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంతిబాబు కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ అభిమానులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీడీపీ నాయకులు ఒంగోలు మంగమూరు రోడ్డులోని ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకల్లోప ఆల్గొని ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌ను పూలమాలలు, బొకేలు, శాలువాతో సత్కరించి, కేక్‌ను కట్ చేసి మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జయంతిబాబు ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంతిబాబు, వెల్లంపల్లి ఎంపీటీసీ దుర్గా భవాని, ప్రధాన కార్యదర్శి ముత్తనపల్లి రామలింగయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జీస్ దేవభక్తుని ప్రసాదరావు, పాటిబండ్ల అజయ్‌బాబు, తెలుగు యువత అధ్యక్షులు చుండూరి రఘురాం, యూనిట్ ఇన్‌ఛార్జీలు మండవ గోపిచంద్, టీడీపీ నాయకులు ముళ్ళూరి మురళి, డాప్పా శేషయ్య, మల్లిపెద్ది బాలకృష్ణ, పారా నరసింహారావు, గ్రామ సర్పంచ్‌లు మండవ శివానందరావు, కాకర్ల విజయ్, రాయపాటి శేషయ్య, మల్లవరం గ్రామ పార్టీ అధ్యక్షులు మార్నెని రాఘవేంద్రరరావు(రాఘవ), గ్రామ పార్టీ అధ్యక్షులు బోడపాటి రామకృష్ణ, పోకూరి శ్రీనివాసరావు, చెరుకూరు శ్రీనివాసరావు, అడ్డాల పని, రావి వరప్రసాదరావు, చింతల శ్రీనివాసరావు, కడియాల రఘుబాబు, నల్లూరి రామచంద్రయ్య, నారిపెద్ది వరహాల చౌదరి, మార్నెని కృష్ణారావు, నైనాల భావన్నారాయణ, నారిపెద్ది అనిల్, బోయపాటి వెంకయ్య, నాగరాజు,ఐటీడీపీ నాగరాజు,రూపస్ పాల్, ఎస్సీ సెల్ రెబ్బవరపు ప్రభాకర్, బీసీ సెల్ సుద్దపల్లిఅనిల్,కొమ్మాలపాటిసుబ్బారావు, టీడీపీ మండల,గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదిరిన కొత్త సంవత్సర ఆగమన వేడుకలు

## – శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకుల నివాస గృహాల ముందు బారులు తీరిన అధికారులు, కార్యకర్తలు, అభిమానులు



**మార్కాపురం, జనవరి 1, ప్రభాతవార్త**
ఉల్లాసం, ఉత్సాహం, యువత కేరింతల మధ్య కొత్త సంవత్సర ఆగమణ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. తెలుగుదేశం పార్టీ, వైసీపీ, జనసేన పార్టీల నాయకులు పట్టణంలో ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ భారీ ఎత్తున ప్లెక్సీలు ఏర్పాటుచేయడంతో పట్టణంలోకొత్తకళ సంతరించుకుంది. సంవత్సరం చివరి రోజు అయిన డిసెంబర్ 31అర్ధరాత్రి వరకు పూల, పండ్ల, మిఠాయి దుకాణాలు కొనగోలుదారులతో కిటకిటలాడాయి. రాజకీయ పార్టీల నాయకులు వారి నివాస గృహాల వద్ద కార్యకర్తలు, అభిమానుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి బాణసంచా కాల్పులతో రాత్రి 12గంటలకు కేక్‌ను కట్ చేశారు.ప్రియతమ నాయకుడిని కలిసేందుకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారితో ఎమ్మెల్యే నివాస ప్రాంగణం కిటకిటలాడింది. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నివాసం వద్ద కూటమి నాయకులు ఉమ్మడిగా కొత్త సంవత్సరం వేడుకలలో పాల్గొన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఇమ్మడి కాశీనాథ్ కేక్‌లు కట్ చేసి ఎమ్మెల్యే కందులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో కందుల రామిరెడ్డి, డాక్టర్ మౌలాలి, సుబ్బారావు, కనిగిరి బాల వెంకటరమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వైకాపా ఆధ్వర్యంలో :

వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో వైకాపా సోషల్ మీడియా వైకాపా కార్యాలయం వద్ద 500 కేజీల భారీ కేక్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఒంగోలు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. చెవిరెడ్డిని ఆహ్వానిస్తూ అన్నా రాంబాబు అభిమానులు, కార్యకర్తలు పార్టీ రంగుతో కూడిన భారీ హారాన్ని ప్రొక్లైన్ వేసి స్వాగతించారు.ఈ సందర్భంగా సమన్వయకర్త అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలు మాట్లాడుతూ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,జగనన్న ఆశయాలకు సంకల్పానికి తోడునీడగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకులు డాక్టర్ మీర్జా షంషేర్ అలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణలతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్త క్యాలెండర్ ఆవిష్కరణ



**మద్దిపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించే మార్గంగా తెలుగు జాతీయ దినపత్రిక వార్త ప్రజల పక్షాన నిలబడిందని సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వర రావు(బాబు) పేర్కొన్నారు. బుధవారం నాడు ఒంగోలు పేర్నమిట్ట పరిధిలోని సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం ఆవరణంలో వార్త దినపత్రిక క్యాలెండర్‌ను జనసేన పార్టీ నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు నున్నా బాల సుబ్రహ్మణ్యం, పలువురు జనసేన పార్టీ నాయకులు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కందుకూరు వాసు, మద్దిపాడు మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆరె వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శులు తిరుమలశెట్టి చిరంజీవి, అంగలకుర్తి నరసింహారావు, సంయుక్త కార్యదర్శి రావి వజియ్‌కుమార్, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**మద్దిపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
స్థానిక ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ వాకా అరుణ – కోటిరెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి వైసీపీ నాయకులు కేక్‌ను కట్ చేసి ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయం నందు ఎంపీడీఓ వి.జ్యోతికి మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, గ్రామ పంచాయతీ సచివాలయ కార్యాలయాల సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ ఎం.సుజన్ కుమార్‌కు కార్యాలయం నందు తహశీల్దార్ ఎం.సుజన్‌కుమార్‌కు కార్యాలయ సిబ్బంది, గ్రామంలోని వీఆర్వోలు, వీఆర్‌ఏల సంఘాల ప్రతినిధులు, స్థానిక పోలీసు స్టేషన్ నందు ఎస్సై బి.శివరామయ్యకు నాయకులు కిందస్థాయి సిబ్బంది, విద్యాశాఖ వనరుల కార్యాలయం నందు ఎంఈఓ-1 ఎంవీఆర్ ఆంజనేయులు, ఎంఈఓ-2 మేడబలిమి శ్రీనివాసరావుకు మండలంలోని జిల్లా, మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు నూతన సంవత్సర సందర్భంగా కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో కార్యాలయాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వీఆర్‌ఏలు, ఉపాధ్యాయులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎంపీపీ కార్యాలయంలో జరిగిన వేడుకలు నందు వైసీపీ మండల అధ్యక్షులు అప్పారావు, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకటరావు, కోఆప్షన్ సభ్యులు మహ్మద్, ఏడుగుండ్లపాడు ఎంపీటీసీ సభ్యులు ప్రభుదాసు, సర్పంచ్‌లు బెజవాడ శ్రీరామ్‌మూర్తి(రాము) నారా వెంకట సుబ్బారెడ్డి, బొమ్మల రామాంజనేయులు, పురాలశెట్టి నాగమల్లేశ్వరి, వైసీప ఈనాయకులు జయమ్మ, లక్ష్మీ నారాయణ, రావూరి ప్రసన్నాంజిరెడ్డి పాల్గొన్నారు.

# టీడీపి కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**సంతనూతలపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ అన్ని రంగాలలో పని చేస్తున్న ప్రజలు అష్టైశ్వర భోగభాగ్య సుఖశాంతులుకలగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, కే.పరశురామిరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు,మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్, టీఎన్‌టీయుసీ మండల అధ్యక్షులు మండాది వెంకటేశ్వర్లు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి తాటితోటి నరసింహారావు, టీడీపీ సంతనూతలపాడు గ్రామఅధ్యక్షులు బొడ్డుశంకర్‌బాబు,టీడీపీ నాయకులు నలుమోతు శ్రీనివాసరావు,సాదినేని శ్రీరామమూర్తి ,అబ్బూరి శ్రీనివాసరావు,కుంచాల ఆంజనేయులు,మొలకలపల్లి శ్రీనివాసరావు,నువ్వుల శ్రీనివాసరావు, గుంటూరురంగనాయకులు,నల్లగట్లసుబ్బారావు,మనుబోతుబ్రహ్మయ్య,ఎన్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# జడ్పీచైర్మన్, ఎమ్మెల్యే బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలను సత్కరించిన వైసీపీ నేతలు



**సంతనూతలపాడు, జనవరి 1, ప్రభాతవార్త**
ఒంగోలులోని వైసీపీ కార్యాలయంలో బుధవారం నాడు నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి లను వైసీపీ నాయకులు సంతనూతలపాడు సిండికేట్ రైతు సొసైటీ మాజీ అధ్యక్షులు దుంపా యల్లమందరెడ్డి, వైసీపీ నేత కత్తినేని శ్రీనివాసరెడ్డి తదితరులు సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే రంతుల్లా, వైసీపీ నాయకులు ఎస్‌కే మస్తాన్, కరుకుసుబ్బారావు, కే.నాగాంజనేయులు, వల్లెపుశ్రీను, సుబ్బు పాల్గొన్నారు.

# గతాన్ని విడిచి పెట్టాలి

## – వర్తమానంపై దృష్టి పెట్టాలి – దేవుని మార్గంలో నడవాలి



**పెద్దదోర్నాల, జనవరి 1, ప్రభాతవార్త**
మానవులుగా తప్పిదం చేసి ఉంటాం. నీ తప్పిదాలను తప్పించి నీ నా కొరకు పాప విమోచన కలిగించిన ఏసుక్రీస్తు పై దృష్టి పెట్టి దేవుని మార్గంలో నడవాలని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరక్టర్లు డీపీ ఏసయ్య, డి.సుధీర్‌బాబు అన్నారు. గతాన్ని విడిచిపెట్టి వర్తమానంపై దృష్టి పెట్టి ప్రతి ఒక్కరూ దేవుని మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. స్థానిక క్రీస్తు సంఘం చర్చిలో సంఘ కాపరి డి.సుధీర్ బాబు అధ్యక్షతన బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటి నెల మొదటి రోజు, సంవత్సరాల ప్రాధాన్యతలు వివరించారు. నోవాహు పడవ 601వ సంవత్సరం మొదటి నెల మొదటి తేదీన నీళ్లలో ఉన్న పడవ భూమి మీదకి రాగా భూమి ఆరి ఉన్నట్లు గురినంచారు. హిజ్కియా రాజు మొదటి నెల మొదటి రోజున మందిరాన్ని బాగు చేసినట్లుగా ఉంది. దేవుని మాట విన్న నోవాహు నిందరహితుడుగాను, నీతిమంతునిగాను ఉన్నందుకు తన కుటుంబం రక్షించబడినట్లుగా చూస్తున్నాం. రాజుగా ఉన్న హిజ్కియా కూడా తన్ను తాను తగ్గించుకొని దేవునికి విధేయుడినిగా ఉన్నందుకు ఆయుష్షుకాలం పెంచినట్లుగా చూస్తున్నామని వివరించారు. గతాన్ని విడిచి వర్తమానంపై దృష్టి పెట్టి దేవుని మార్గంలో నడవాలని సందేశం అందించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి విశ్వాసులందరికి పంపిణీ చేశారు.

# గొల్లపాలెం చేరుకున్న రామదండు



**కురిచేడు, జనవరి 1, ప్రభాతవార్త**
రామేశ్వరంలో బయలుదేరిన రామదండు పది రోజుల క్రితం దర్శి మండలం కొత్తరెడ్డిపాలెంకు చేరుకుంది. మూడు రోజుల నాడు కురిచేడు మండలం పేరంబొట్ల వారిపాలెంకు చేరుకోగా బుధవారం నాడు పేరంబొట్లవారి పాలెం, కాటంవారిపల్లి మీదుగా ఈ రామదండు మండలంలోని గొల్లపాలెనికి చేరుకుంది. ఈ క్రమంలో కాటంవారిపల్లిలో రామదండుకు భారీ స్థాయిలో ఊరేగింపు, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.

# కురిచేడులో వార్త క్యాలెండర్ ఆవిష్కరణ



**కురిచేడు, జనవరి 1, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన కురిచేడులో ఎంపీడీఓ సతీష్‌బాబు చేతుల మీదుగా వార్త దినపత్రిక క్యాలెండర్ బుధవారం నాడు ఆవిష్కరింపబడింది. మండలంలోని ప్రజలందరూ నూతన సంవత్సరం లోఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వార్త దినపత్రిక ప్రజల పక్షాన నిలిచే పత్రిక అని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నాయక్, ఏపీటీఎఫ్ నాయకుడు ఎస్ఎం భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందులను అభినందించిన మండల పరిషత్ సిబ్బంది



**మార్కాపురం, జనవరి 1, ప్రభాతవార్త**
నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఎంపీడీఓ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సిబ్బంది ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని కలిసి ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.శ్రీనివాస్ రెహమాన్‌లతో పాటు పలువురు కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఏబీసీ హైస్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు



**తాళ్లూరు, జనవరి 1, ప్రభాతవార్త**
స్థానిక ఏబీసీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నూతనసంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తరగతుల వారీగా కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు డ్యాన్స్‌లు వేసి ఆనందంతో గడిపారు. కరస్పాండెంట్ తూము శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సభను నిర్వహించారు. కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏబీసీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల పురోగతికి ప్రత్యేకప్రణాళిక పని చేస్తున్నారని, విద్యార్థులు ఉపాధ్యాయులను సక్రమంగా ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు కే.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో గొప్ప లక్ష్యాలను ఏర్పాటు చేసి సాధించే దిశగా కృషి చేయాలని సందేశం ఇచ్చారు. డైరక్టర్ కాలేషాబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షనతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. అనంతరం నూతన వేడుకలను భారీ కేక్ కట్ చేసి ప్రారంభించారు. చిన్నారులు నృత్యాలు చేసి సంతోషంగా గడిపారు. ఎంఈఓ జి.సుబ్బయ్యను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**సీఎస్‌పురం, జనవరి 1, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన సీఎస్‌పురంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు 2025 నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానుల నడుమ కేక్‌ను కోసి పంచిపెట్టారు. అనంతరం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జీసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో కనిగిరి తరలివెళ్లి వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌కు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్‌ను కోయించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, పార్టీ టీయూసీ జిల్లా అధ్యక్షులు మితికాల గురవయ్య, మాజీ అధ్యక్షుడు మేకల బాలు యాదవ్, సర్పంచ్ బొట్లా చిరంజీవి, మిరియం వెంకటేశ్వర్లు, మన్నేపల్లి పెద్దన్న, కత్తుల పల్లి రమణారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వార్త నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**యర్రగొండపాలెం,జనవరి 1,ప్రభాతవార్త**
యర్రగొండపాలెం నియోజకవర్గకేంద్రంలో బుధవారం వార్త నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఘణంగా నిర్వహించడం జరిగింది.ప్రకాశం గుంటూరు జిల్లా బ్రాంచ్‌మేనేజన్ అల్లురెడ్డి ఆధ్వర్యంలో య ర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చేతుల మీదుగా వార్త నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యంపిపి దొంత కిరణ్‌గౌడ్,వైసిపి నాయకులు యర్రగొండపాలెం వార్త ఆర్సి ఇన్‌చార్జి షేక్.మహబుబ్‌బాష,పాల్గొన్నారు.

తెలుగుదేశంపార్టి కార్యాలయంలో య ర్రగొండపాలెం వార్త ఆర్‌సి ఇన్‌చార్జి షేక్.మహబుబ్ బాష,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్త కాలెండర్ ఆవిష్కరణ కార్యాక్రమానికి ముఖ్యఅతిధిగా యర్రగొండపాలెంనియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్ చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు చేకూరి సుబ్బారావు,కామెపల్లె వెంకటేశ్వరుల్లు,యర్రగొండపాలెం సాగునీటి సంఘం అధ్యక్షులు కొప్పర్తి వెంకటరెడ్డి,షేక్.మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.యంపిడివొ కార్యాలయంలో యంపిడివో శ్రీనివాసులు ఆవిష్కరించడం జరిగింది.నూతన సంవత్సర శుభాక్షాంక్షలు తెలిపారు.

# వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్ముకోండి

**దొనకొండ,జనవరి 1,ప్రభాతవార్త**
ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరి పంట కోతలు ప్రారంభమ య్యాయని ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని గిట్టుబాటు ధరపొందాలని మండల వ్యవసాయ అధికారి ఎన్.లక్ష్మీనారాయణ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సంవత్సరం 400 ఎకరాల్లో వరి పంట వేశారని ఎకరాకు 30 నుండి 35 బస్తాలు దిగుబడులు వస్తున్నాయని తెలిపారు. బుధవారం కొచర్లకోట రైతు సేవాకేంద్ర పరిధిలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని రైతులకు ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాన్ని చందవరం గ్రామంలో ఏర్పాటు చేశారని మద్దతు ధర గురించి వివరించారు. బహిరంగ మార్కెట్లో బస్తాధర 1500 ఉండగా ప్రభుత్వం రూ.1725/-లకు నాణ్యత ప్రమాణాన్ని సరిగ్గా ఉంటే కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు 1648 బస్తాల వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం ద్వారా కొన్నట్లు తెలిపారు. వరి సాగు చేసిన రైతులందరు రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకుని సంప్రదించికొనుగోలుకి షెడ్యూల్ఇప్పించుకోవాలని కోరారు. కొచర్ల



కోటవ్యవసాయసహాయకులు డి.ఈశ్వర్‌రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్యులు

**కనిగిరి, జనవరి 1, ప్రభాతవార్త**



కనిగిర తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయం అమరావతి మైదానం లో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలు, అధికారులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు సందడిగా వచ్చి ఉగ్రకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి పట్టణంలోని ఆర్యవైశ్యులుఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొలిపర్తి మారుతి కుమార్, కొప్పరపు సత్యాలు, కోట సురేష్‌బాబు, కనిగిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మామిడి రమేష్, చలువాది బాబు, పైడిమర్రి సత్యనారాయణ, పాలువాది జయరామ్, కుటుంబ సభ్యులతో కలిసి ఉగ్ర పాల్గొని ఘనంగా సన్మానించారు. కోట సురేష్‌బాబు, సుధారాణి దంపతులు ఇటీవల ప్రారంభించిన దామిని క్లాత్ షోరూం క్యాలెండర్‌ను ఉగ్ర చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ఐవీ నారాయణ, రాచపూడి వెంకటేశ్వర్లు ఉగ్రను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ కనిగిరి ప్రజలు నూతన సంవత్సరంలో అందరికి శుభాలు కలగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపాలిటీ సిబ్బంది

**కనిగిరి, జనవరి 1, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అమరావతి మైదానంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది ఎమ్మెల్యే ఉగ్రను కలిసి ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కమీషనర్ డానియల్ జోసెఫ్ ఎమ్మెల్యే ఉగ్రకు ఆకర్షణీయమైన రంగులతో గేసిన ఉగ్ర చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, టీపీఓ స్వర్ణకుమార్, శానిటరి ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, జనన మరణ లెక్కింపు అధికారి చెన్నకేశవ, ఏఈ కోటేశ్వరరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ షరీఫ్, ఉద్దీన్, మెప్మా ఈఎంటీ రఘు, మున్సిపల్ సిబ్బందితో పాటు సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## కనిగిరిని కనకపట్టణంగా తీర్చిదిద్దుతా - ఎమ్మెల్యే ఉగ్ర

### - వైభవంగా ఉగ్ర ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**కనిగిరి, జనవరి 1, ప్రభాతవార్త**



కనిగిరి ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చినట్లు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరిని కనక పట్టణంగా తీర్చిదిద్దామని అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు మౌలిక వసతులు కల్పించే విధంగా చొరువ చూపుతానన్నారు. బుధవారం కనిగిరిలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం ఉగ్ర శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం, శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానంలో పూజలు చేసిన అనంతరం అమరావతి గ్రౌండ్స్‌కు చేరుకున్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నూతన సంవత్సరంలో పూల దండలు, బొకేలు, స్వీట్స్, పండ్లు తీసుకురాకుండా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి సహకరించాలని హుండీ ఏర్పాటు చేసి విరాళాల సేకరణ చేశారు. శుభాకాంక్షలు తెలిపేందుకు క్యూ కట్టిన నేతలు, అభిమానులు, అధికారులతో అమరావతి మైదానం కిక్కిరిసిపోయింది. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కూటమి శ్రేణులు, అభిమానులు, ఖోఖో క్రీడాకారులు, బదిరులు ఉదయం 8గంటల నుంచి తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి కోసం ఏర్పాటు చేసిన హుండీలో మొదటగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 50 వేల రూపాయలు వేయడం జరిగింది. శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన వారు ఎవరికి తోచిన సహాయం వారు అందజేసి ఉగ్ర నరసింహారెడ్డి చేపట్టిన కార్యక్రమంకు బాసటగా అభివృద్ధికి అండగా ఉంటామని విరాళాలు రూపంలో తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ ప్రజానీకానికి కూటమి శ్రేణులకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఏపీ ఎన్జీవో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి

**కనిగిరి, జనవరి 1, ప్రభాతవార్త**



ఏపీ ఎన్జీవో క్యాలెండర్‌ను కనిగిరి ఆర్డీఓ జి.కేశవర్ధన్‌రెడ్డి బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో కనిగిరి తాలూకా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెల్లి వెంకట రమణారెడ్డి ప్రధాన కార్యదర్శి ఎస్‌వి నరసింహారావు, ట్రెజరర్ ఎస్‌కే హాజరత్ అలీ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆర్డీఓకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ ఎన్జీవో అహర్నిశలు కృషి చేస్తుందని సంఘం నాయకులు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ఉద్యోగులకు మంచి జరగాలని ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో పాలకవర్గ సభ్యులతో పాటు కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పారిశుధ్య కార్మికులతో నూతన సంవత్సర వేడుకలు

**కనిగిరి, జనవరి 1, ప్రభాతవార్త**



కనిగిరి మున్సిపాలిటీలో మంగళవారం రాత్రి మున్సిపల్ శానిటరి ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ కనిగిరి పట్టణాన్ని శుభ్రం చేసి పారిశుధ్య కార్మికులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. పారిశుధ్య కార్మికుల వల్లనే పట్టణమంతా స్వచ్ఛ కనిగిరిగా మారిందన్నారు. పట్టణ పురవీధుల్లో చెత్తను రోడ్ల పక్కన వేయకుండా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. పారిశుధ్య కార్మికులతో భారీ కేక్ కట్ చేసి కార్మికులకు తినిపించారు. అనంతరం కార్మికులు శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఘనంగా సన్మానించారు. కనిగిరి ప్రజలంతా నూతన సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ శానిటరీ అసిస్టెంట్ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బైరెడ్డి

**పామూరు, జనవరి 1, ప్రభాతవార్త**



కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధితో పరుగులు పెట్టిస్తున్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఈ నూతన సంత్సరంలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, ఇప్పటికే అభివృద్ధికి మారుపేరుగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేరు మారు మ్రోగుతుందని, ఆరు నెలల కాలంలో కనిగిరి ప్రాంత అభివృద్ధికి ఎన్నో నిధులు, కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను ప్రకాశం జిల్లాలోనే కార్పొరేట్ వైద్యశాలగా తయారు చేసిన ఘనత డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి దక్కుతుందని బైరెడ్డి జయరామిరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుమ్మకొండారెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ అంజమ్మకృష్ణారెడ్డిలను సన్మానించిన మండల విలేకర్లు

**నాగులుప్పలపాడు, జనవరి 1, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడు మండల ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి దంపతులకు మండల విలేకర్లు మర్యాదపూర్వకంగా కలిసి బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

## చీమకుర్తిలో ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు

**చీమకుర్తి , జనవరి 1, ప్రభాతవార్త**







చీమకుర్తిలో నూతన సంవత్సర వేడుకలను పలువురు ఆనంద ఉత్సాహాల మధ్య జరుపుకున్నారు. యువకులు మంగళవారం సాయంత్రం నుంచి డీజేలతో పార్టీ ఏర్పాట్లు చేసుకున్నారు. పలు వ్యాపార సముదాయాలను విద్యుత్తులైట్లతో అలంకరించారు. దేవాలయాల్లో ప్రత్యేక అలంకారాలతో సిద్ధం చేశారు. బుధవారం తెల్లవారుజాము నుంచి దేవాలయాలకు వెళ్లి స్వామి దర్శనాలు చేసుకుని, నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలని కోరుకున్నారు. మాజీ మంత్రి సిద్ధ రాఘవరావు వారి సతీమణి లక్ష్మీపద్మావతి లతో హరిహర క్షేత్రంలో మంగళవారం అర్ధరాత్రి అయ్యప్ప స్వామి పడి భజన నిర్వహించారు. ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో నూతన సంవత్సర ఆరంభాన్ని సూచిస్తూ, ఒకే కట్ చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ వెంకారెడ్డి, టిడిపి నాయకులు కాట్రగడ్డ రమణయ్య, గోల్డెన్ మేనేజర్ ఏ గిరిబాబు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల సుబ్బారావు, వాసవి యూత్, మహిళా సంఘం నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సిద్దా దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున బాణ సంచాను కాల్చారు. చీమకుర్తి బూచేపల్లి కమలాకర్ రెడ్డి పార్కులో జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వారి సతీమణి నందిని లు కేకులు కట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి, బూచేపల్లి కమలాకర్ రెడ్డి ఘాట్లను సందర్శించి తొలుతగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భూచేపల్లి అభిమానులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, వైస్ చైర్మన్ బాపతు వెంకటరెడ్డి, మాజీ చైర్ పర్సన్ చల్ల అంకులు పలువురు పుష్పగుచ్చాలని ఇచ్చి గజమాలలు వేసి బూచేపల్లి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. మద్దిపాడు ఏఎంసీ మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి వారి సతీమణి పిచ్చమ్మ తో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారి నివాసం అభిమానులతో సందడిగా మారింది. పలువురు గజమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న వార్త దినపత్రిక

### - ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు

**పామూరు, జనవరి 1, ప్రభాతవార్త**



ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి వార్తల రూపంలో తెలియజేస్తూ సమస్యల పరిష్కారంలో ప్రధాన భూమిక పోషిస్తున్న వార్త దినపత్రిక ప్రముఖ పాత్ర పోషిస్తుందని కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు ప్రశంసించారు. నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా కనిగిరి అమరావతి గ్రౌండ్‌లో వేలాది మంది అభిమానులు, కార్యకర్తల నడుమ వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉగ్ర నరసింహారెడ్డి, యారవ శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబద్దత, నిజాయితీతో వార్త పత్రిక ప్రజల పక్షాన ఎల్లవేళలా నిలుస్తుందని కితాబునిచ్చారు. విలేకర్లు సైతం వాస్తవాలను వెలికితీసేందుకు కృషిచేస్తుండటం పట్ల ఆయన ప్రశంసించారు. లేనిపోని ఆరోపణలు ఎవరో చెప్పిన విధంగా కథనాలు అల్లే విధానం వార్త పత్రికకు లేదని, అందుకే ప్రతి ఒక్కరూ వార్త పత్రికను అభిమానిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉగ్ర అభిమానులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన సంఘ పెద్దలు

**టంగుటూరు, జనవరి 1, ప్రభాతవార్త**




మండల కేంద్రమైన టంగుటూరులోని నూతన సంవత్సరం సందర్భంగా అరుంధతి నగర్‌లోని నూతన ఎరుషలేము క్రైస్తవ ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి నూతన సంవత్సర ఆ్యలెండర్‌ను ఆవిష్కరించారు. విశ్వాసులు, యవ్వనస్తులు పాల్గొన్నారు. అనంతరం ప్రార్థించి నూతన సంవత్సరం నూతన సందేశం సంఘ పెద్ద జి.సాంబయ్య నూతన సంవత్సర సందేశం ఇచ్చి కేక్‌ను కట్ చేశారు. పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి పెద్ద ఆర్.బాలయ్య, టి.విక్టర్, కే.బాలకోటయ్య బహుమతులు అందజేశారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి స్వామి

**టంగుటూరు, జనవరి 1, ప్రభాతవార్త**



కొండపి నియోజకవర్గంలోని కొండపిలో వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల రిపోర్టర్ పి.దేవదాసు, పొన్నలూరు, సింగరాయకొండ మండల రిపోర్టర్లు పాల్గొన్నారు.

**మంత్రి స్వామి, దామచర్ల సత్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు**





టంగుటూరు మండల నాయకులు మర్యాదపూర్వకంగా దామచర్ల సత్యను, అదేవిధంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయస్వామిని టంగుటూరు మండల నాయకులు, మాజీ సర్పంచ్ బెల్లం జయంతిబాబు, మండల పార్టీ అధ్యక్షులు కామని విజయ్‌కుమార్, ఎంపీపీ చదలవాడ చంద్రవేఖర్, పార్టీ నాయకులు మంత్రి నివాసం వద్ద కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఏపీవో సుభాషిణి దామచర్ల సత్యను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నీటిని పంపిణీ చేసే యంత్రం బహుకరణ

**నాగులుప్పలపాడు, జనవరి 1, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పుగుండూరులో ఇమ్మానియేల్ బాప్టిస్టు చర్చికి లక్కెనబోయిన బర్నబా జ్ఞాపకర్థం వారి అక్క భావలు కొలకలూరి అభిగయేలు విజయ్‌లు బుధవారం నీటిని పంపిణీ చేసే యంత్ర పరికరాన్ని బహుకరించారు. ఈ యంత్రం ద్వారా చర్చికి వచ్చే వారికి చల్లని నీటితో దాహార్తి తీరుతుందన్నారు. చర్చికి దాతలు సహకరించడం అభినందనీయమని సంఘ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ రాఘవరావు, సంఘ పెద్దలు కొలకలూరి సుబ్బారావు, ఓమనగుంట వెంకటరావు, మాదుగుల కృపారావు, కాకుమాను భక్తవత్సలం, కొలకలూరి అంకయ్య, గద్దె నాగేశ్వరరావు, గూడవల్లి దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి లక్ష్మీ నివాసంలో అంగరంగ వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

### - గొట్టిపాటి లక్ష్మీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు, కార్యకర్తలు

**దర్శి, జనవరి 1, ప్రభాతవార్త**





దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కడియాల లలిత్ సాగర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఐదు మండలాల నుంచి భారీ స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని తన అభిమాన నాయకులకు శుభాకాంక్షల తెలియజేయాలని బారులు తీరారు. ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు బొకేలు తీసుకురావద్దని పేద విద్యార్థులకు అందజేసేందుకు ఉపయోగపడే నోటు పుస్తకాలు, పెన్నులు పెన్సిళ్లు జామెంట్రీ బాక్సులతో శుభాకాంక్షలు తెలపాలని ముందస్తు సమాచారం ఇవ్వడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు నోట్ పుస్తకాలు పెన్నులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ పత్రికా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయ డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు పథకాలు అందించే బాధ్యత నాది అని అన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి పని చేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు పెన్షన్ దార్లకు ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టి ప్రతి కుటుంబంలో భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు గొట్టిపాటి లక్ష్మీ కడియాల లలిత్ సాగర్ కడియాల రమేష్‌లకి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు

### - కేక్ కట్ చేసి శివప్రసాద్‌కి తినిపిస్తున్న వెంకాయమ్మ - హాజరైన వైసీపీ నాయకులు, కార్యకర్తలు

**దర్శి, జనవరి 1, ప్రభాతవార్త**




దర్శిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు పార్టీ కార్యకర్తలు, నాయకులు కన్నుల పండుగగా జరిగాయి. శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రాసద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ నందినమ్మలకు ఐదు మండలాల నుండి వచ్చిన కార్యకర్తలు, నాయకులు అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయంలో అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి పలువురుకు పంచిపెట్టారు. తమ అభిమాన



నాయకుడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు అధిక సంఖ్యలో బారులు తీరి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ ప్రజలకు పారనఈట నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఈ నూతన సంవత్సర వేళ అందరూ సంతోషంగా సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీ సర్పంచ్ టీడీపీల చేరిక

### - ఆహ్వానించిన టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ

**ముండ్లమూరు, జనవరి 1, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో బుధవారం టీడీపీ కార్యాలయం వద్ద ముండ్లమూరు మండలం, ఉల్లగల్లు పంచాయతీ వైసీపీ సర్పంచ్ జనమాల నాగేంద్రం, పిచ్చయ్య టీడీపీలో చేరారు. సర్పంచ్‌తో పాటు వైసీపీ నాయకులు రాచపూడి వెంకటేశ్వర్లు, పులి చెంచయ్య, జనమాల సునీల్, జంగం రమేష్; దార్ల రమేష్, కొండా ఆదాము, కొండా రామయ్య, అంబటి డామ్, కత్తి అంజయ్య, కుమ్మటి హనుమంతరావు, వేమూరి రాజేష్, కొండా ఓసన్న, పిట్ల వెంకాయమ్మ, దార్ల యాకోబు, ఉమ్మడి విజయందర్‌రావు, దాసరి సల్మాన్, దార్ల పుష్పరాజ్, ఉమ్మడి కోటేష్, దార్ల పాలుకుమార్, అక్కిదాసరి బాలరాజు, ఉమ్మడి వాసు, యోగేష్, దాదాపు 25 మంది వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉల్లగల్లు టీడీపీ నాయకులు రెడ్డిమాసు రాఘవులు, మాజీ సర్పంచ్ జిల్లెలమూడి చౌదరి, సాయి, కొండవీటి బాలయ్య, కావలి పూర్ణచంద్రరరావు, పర్వతనేని ఆంజనేయులు, జిల్లెలమూడి వెంకటేశ్వర్లు, జిల్లెలమూడి శ్రీను, వాతల వెంకట సుబ్బారెడ్డి, షేక్ మస్తాన్ వలి, మరితబాబు తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్

**దర్శి, జనవరి 1, ప్రభాతవార్త**



వార్త దినపత్రిక దర్శి నియోజకవర్గ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్త దినపత్రిక యాజమాన్యానికి పత్రిక పేక్షకులకు, అభిమానులకు, వార్త దినపత్రిక రిపోర్టర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్త దినపత్రిక రిపోర్టులు, దర్శి నియోజకవర్గ టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## లక్కీ శారీష్ షాప్ ప్రారంభోత్సవం చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, జనవరి 1, ప్రభాతవార్త**



దర్శి పట్టణం ఎల్‌పీ రోడ్డులో లక్కీ శారీష్ షాపును బుధవారం దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ప్రారంభించారు. షాపు యాజమాన్యం లక్ష్మీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సై నాగరాజుకి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు


**ముండ్లమూరు, జనవరి 1, ప్రభాతవార్త**



నతన సంవత్సరం పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల నుంచి పలువురు నాయకులు, అధికారులు, పోలీసు సిబ్బంది ముండ్లమూరు ఎస్సై వై.నాగరాజుని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ గ్రామస్తులు ప్రత్యేకంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండంలోని ప్రజలు సుఖసంతోషాలతో నూతన సంవత్సరంలో జీవించాలని పాడి పంటలతో ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్‌కి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**దర్శి, జనవరి 1, ప్రభాతవార్త**



దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యలకు 2025 నూతన సంవత్సరంసందర్భంగా నారపుశెట్టి నివాసంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అభిమానులు ఇరువురికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దర్శి నియోకవర్గంలోని ప్రజలు సుఖ సంతోషాలతో వ్యాపార అభివృద్ధిలో పాడి పంటల అభివృద్ధిలో ముందుకు సాగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

02-01Pg5exHMNWJQEKL.qxd:02-01Pg5exHMNWJQEKL.qxd 01/01/01 9:45 AM Page 1



# రూ. 24 కోట్ల సీఎంఆర్‌ఎఫ్ నిధులు విడుదల

## 1,600 మంది పేదలకు అందనున్న ఆర్థికసాయం

**విజయవాడ,జనవరి1.ప్రభాతవార్త ప్రతినిధి:** నూతన సంవత్సరం తొలిరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు లబ్ది చేకూర్చేలా సీఎంఆర్‌ఎఫ్ నిధుల విడుదలకు సంబంధించిన ఫైలుపై మొదటి సంతకం చేశారు. సీఎంవో పరిధి కార్యాలయం ప్రత్యేక ఉన్నతాధికారి తీసుకుని ఫైల్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించిన తరువాత సంతకం చేసారు.దీంతో సీఎం చంద్రబాబు సంతకంతో 1,600 మంది దరఖాస్తుదారులకు రూ. 24 కోట్ల మేర నిధులు విడుదల కానున్నాయి. గత ఏడాది అధికారం చేపట్టిన దగ్గర నుంచి డిసెంబర్ 31 వరకు రూ. 100 కోట్లకు పైగా సీఎంఆర్‌ఎఫ్ నిధులు పేదవర్గాలకు ఇచ్చారు. 7,523 మందికి లబ్ది కలిగింది. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా చేసిన సంతకంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు సీఎం ఆర్‌ఎఫ్ కోసం విడుదల చేసిన నిధుల మొత్తం రూ. 124.16 కోట్లకు చేరింది.



రూ. 24 కోట్ల సీఎంఆర్‌ఎఫ్ నిధుల విడుదల ఫైల్‌పై సంతకం చేస్తున్న చంద్రబాబు

# నేటి నుంచి విజయవాడ పుస్తక మహోత్సవం

## - ప్రారంభించనున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఇందిరాగాంధీ మైదానం వేదికగా 35వ పుస్తక మహోత్సవం ఈ నెల రెండవ తేది సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభం కానుంది. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుస్తక మహోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. 234 స్టాళ్లతో అనేకమంది ప్రచురణకర్తలు ఈ మహోత్సవంలో పాల్గొననున్నారు. సాహితీ నవజీవన్ బుక్ లింక్స్ అధినేత పిడికిలి రామకోటేశ్వరరావు పేరును ఈ పుస్తక మహోత్సవ ప్రాంగణానికి పెట్టారు. ప్రధాన సాహితీవేదికకు ఈనాడు వ్యవస్థాపకులు దివంగత రామోజీరావు పేరు పెట్టారు. విద్యార్థుల కార్యక్రమాలు జరిగే ప్రతిభా వేదికకు ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటాపేరు పెట్టారు. ఈ పుస్తక మహోత్సవం 2వ తేదీనుంచి 12వ తేదీ వరకు జరుగనున్నాయి. నేటి తరానికి పఠనంపై ఆసక్తి పెంచేందుకు ఏటా నగరంలో నిర్వహించే పుస్తక ప్రియుల పాదయాత్రను జనవరి 6న సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నారు. మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాల నుంచి ఆరంభించి.. పుస్తక మహోత్సవ ప్రాంగణానికి పాదయాత్ర చేరుకుంటుంది. సాహితీ ప్రముఖులు, పుస్తక ప్రియులు ఇందులో పాల్గొంటారు. . ఈ పుస్తక మహోత్సవం మూడున్నర దశాబ్దాల మైలురాయిని ఘనంగా దాటనుంది. ఏటా సంక్రాంతికి ముందు జరిగే అతిపెద్ద పండగ పుస్తక మహోత్సవమే. ఈ ఏడాది 35వ పుస్తక మహోత్సవానికి పెద్దఎత్తున సన్నాహాలు చేశారు. దీనికి నగరం మధ్యలో ఉన్న ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానం వేదిక కావడంతో నిర్వాహకులు, పుస్తక ప్రియుల్లోనూ నూతనోత్సాహం సంతరించుకుంది. ఇప్పటికే 234కు పైగా ప్రచురణ సంస్థలు స్టాళ్ల ఏర్పాటుకు పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ పుస్తక ప్రపంచంలో ప్రత్యేకంగా 153 స్టాల్ శ్రీశ్రీ పుస్తకాల కేటాయించారు. శ్రీశ్రీ సాహిత్యనిధి ఆధ్వర్యంలో శ్రీశ్రీ అభిమాని సింగపల్లి అశోక్‌కుమార్ ఈ స్టాల్ నిర్వహిస్తునాంనరు. ఆధునీక తెలుగు కవిత్వాన్ని మలుపు తిప్పి గెలుపు తెచ్చిన శ్రీశ్రీ మహాప్రస్థానం వజ్రోత్సవం సందర్భంగా శ్రీశ్రీ అనువదించిన ఆంగ్ల మహాప్రస్థానం ఈ పర్యాయం స్టాల్‌లో ప్రత్యేకం ఉంటుంది. పుస్తక ప్రదర్శనలో ఉండే స్టాళ్లలో ప్రతి పుస్తకంపై తప్పనిసరిగా 10శాతం రాయితీ ఇస్తారు. పుస్తక మహోత్సవం నిబంధన ప్రకారం ప్రతి పుస్తకంపైనా రాయితీ ఉంటుంది. ప్రదర్శనకు వచ్చే వారందరికీ ప్రవేశం ఉచితం. ఎలాంటి రుసుము ఉండదు.

# సంక్రాంతి తరువాతే ఉమ్మడి జిల్లాలో నామినేటెడ్ పదవులు

## - ఆశలు రేపుతున్న తుడా, మార్కెట్ కమిటీలు




**తిరుపతి,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** అదిగో ఇదిగో అంటూ తెలుగుతమ్ముళ్ళను ఊరిస్తూ వచ్చిన మలివిడత నామినేటెడ్ పదవులు సంక్రాంతిపండుగ తరువాతేననే ప్రకటనతో ఆశలు నీరుగారిపోతున్నాయి. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ముఖ్యంగా తుడ ఛైర్మన్ పదవితోబాటు డైరెక్టర్ పదవులకు పలువురు టిడిపి సీనియర్ నేతలు తమతమ స్థాయిలో అధినేత,సిఎం చంద్రబాబును కలసి మనసులో మాట వ్యక్తం చేసేశారు. పార్టీ కష్టకాలంలో ప్రాణాలకు తృజించి కలసి పనిచేశామని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత తమకు గుర్తింపు ఇవ్వకుంటే ఎలా అని తమ మాటగా అదినేతకు మొరపెట్టుకున్నారు. ఇప్పటికే పలువురు నేతలకు పలు కీలక పదవులను కట్టబెట్టిన ముఖ్యమంత్రి మలివిడతలో ముఖ్యంగా తుడ ఛైర్మన్ పదవికోసం టిడిపిలోనే పలువురు సీనియర్ నేతలు పట్టుబడుతున్నారు. ఈ పదవిలో ఉన్న నాయకునికి టిటిడి బోర్డులో ఎక్స్ అఫిషియో సభ్యత్వం దక్కుతుంది. అదేతగాక తుడ పరిధి విస్తరించడంతో ఇప్పుడు ఇక్కడ ప్రాధాన్యత ఉంది. ఇక తిరుపతి మార్కెటింగ్ కమిటీ,పాకాల మార్కెటింగ్, చంద్రగిరి ,పుత్తూరు ,దామలచెరువు వంటి ప్రధాన మార్కెటింగ్ కమిటీల ఛైర్మన్లు పదవులను పలువురు కూటమి నేతలు ఆశిస్తున్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో జిల్లాలో బిజెపి నాయకత్వం బలంగా లేకపోవడం, పట్టు కూడా నామమాత్రమే కావడంతో టిడిపి, జనసేన పార్టీల నేతల మధ్యే పోటీ నెలకొంది. 2024 ఎన్నికల్లో జనసేనపార్టీ, బిజెపితో కలసి టిడిపి కూటమిపార్టీగా పోటీ చేశాయి. అయితే తిరుపతి నియోజకవర్గంలో తప్ప మిగిలిన చోట్ల టిడిపి ఎంఎల్‌ఏలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తిరుపతి ఎమ్మెల్యే పార్టీలో కేవలం త్రిమూర్తులకు మాత్రమే ప్రాధాన్యత నిచ్చి, పెత్తనం చలాయించేలా చూస్తుడంటంతో టిడిపి నేతలు కస్సుమంటున్నారు. తిరుపతి ప్రజలు కూడా ఎమ్మెల్యే తీరుపై అసహనం చెందుతున్నారు. మలివిడత నామినేటెడ్ పదవులు వస్తాయని తిరుపతికి చెందిన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, పలువురు సీనియర్ నేతలు సూరాసుధాకర్‌రెడ్డి, బుల్లెట్ రమణ, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, పుష్పావతియాదవ్, మబ్బు దేవనారాయణరెడ్డి, పులిగోరు మురళి, కంకణాల రజినీకాంత్ నాయుడు పలువురు వేచిచూస్తున్నారు. నామినేటెడ్‌లో పలు కీలక పదవులు ఉన్నా టిడిపిలో ఎవరికి దక్కుతాయనేది మాత్రం ఇక సంక్రాంతి పండుగ తరువాతేనని తేలిపోయింది. తిరుపతి,శ్రీకాళహస్తి, నగరి, చంద్రగిరి, చిత్తూరు నియోజకవర్గాల నుండి కూటమి పార్టీల్లో టిడిపికే అధికసంఖ్యలో కేడర్ బలంఉంది. ప్రాధాన్యత ఉన్న నాయకులు ఉన్నారు. నామినేటెడ్ పదవులు కష్టపడిన వారికే ఇవ్వాలనే వాదన బలంగా వినిపిస్తున్నారు.

# రైల్వేలో నిరాడంబరంగా నూతన సంవత్సర వేడుకలు

## - సర్వమానవాళి హితం కోసం ప్రత్యేక ప్రార్థనలు



గుంతకల్లు ఆర్‌సిఎం చర్చిలో కేక్‌కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ప్రారంభిస్తున్న ప్యారిష్ ప్రతాపరెడ్డి

**గుంతకల్లు రైల్వే,జనవరి 1,ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రంలో 2025 నూతన సంవత్సరం వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. గుంతకల్లు రైల్వేలో ఆనందోత్సవాలతో ఆడంబరంగా ఘనంగా జరిగే నూతన సంవత్సరం వేడుకలు మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలు పాటించాలని కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఆదేశాలతో నూతన సంవత్సరాన్ని నిరాడంబరంగా జరుపుకున్నారు. రైల్వే కుటుంబాలు అధికంగా ఉండే ప్రాంతాల్లో అత్యంత పురాతనమైన ఆర్‌సిఎం క్యాథలిక్ చర్చి ప్యారిష్ ప్రతాప్‌రెడ్డి,రవి సూరిపోగుల,సిఎస్ఐ,సెయింట్ ఆంద్రూస్, ఎస్‌పిజి,గోస్పెల్,క్రిస్టియన్ అసెంబ్లీ హాల్,గుడ్ షెప్పర్డ్,బిషీబా తదితర చర్చిలలో మంగళవారం రాత్రి 11గంటల నుంచి ప్రారంభమైన క్రిస్మస్ వేడుకలు బుధవారం రాత్రి వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా పాస్టర్లు సర్వమానవాళికి,యావత్ ప్రపంచ ప్రజలు ప్రేమానురాగాలతో, ఆయురారోగ్యాలతో, శాంతిసౌభాగ్యాలతో సాటి మానవుల పట్ల దయార్థ హృదయాలతో జాలీ,కరుణ కలిగి ఉండాలని కాంక్షించారు. కుల,మతాలకు అతీతంగా హిందూ,ముస్లిం,క్రైస్తవులు ఒకరికొకరు పరస్పరం నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదుకు పెద్ద ఎత్తున స్పందన, కోటికిపైగా సభ్యత్వ నమోదు లక్ష్యం

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ సభ్యత్వ నమోదుకు పెద్ద ఎత్తున స్పందన లభిస్తోంది. ఆన్‌లైన్‌లో డిజిటల్ విధానంలో దీనిని నిర్వహిస్తుంది. కోటికి పైగా సభ్యత్వ నమోదు లక్ష్యంతో టీడీపీ కార్యచరణ చేపట్టింది. ఈ క్రమంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నేతలు, కార్యకర్తలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఈ క్రమంలోనే సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతోంది. ఇప్పటివరకు దాదాపు 94 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు పాతవారు రెన్యువల్ చేసుకుంటుండగా కొత్తవారిని చేర్చుకుంటున్నారు. . ఈ ఏడాది అక్టోబర్ 26వ తేదీన పార్టీ అధినేత చంద్రబాబు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత 63 రోజుల్లో ప్రతిరోజూ సగటున లక్షన్నర మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. డిసెంబర్ 31వ తేదీతో సభ్యత్వ నమోదు గడువు ముగిసినప్పటికీ పండుగ వరకు పొడిగించాల్సిందిగా అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ కు వినతులు అందాయి. తో పాటు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో మరో 15 రోజుల పాటు సభ్యత్వ నమోదు గడువు పెంచాలని అధిష్ఠానం నిర్ణయించింది. గతానికి భిన్నంగా ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతృత్వంలో దేశంలో మరెక్కడా లేని విధంగా గత అయిదేళ్లలో కార్యకర్తల సంక్షేమం కోసం 138 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని నేతలు తెలిపారు. సభ్యత్వ నమోదులో టీడీపీ రికార్డులు తిరగరాస్తోంది. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. సభ్యత్వ నమోదులో నెల్లూరు సిటీ మొదటి స్థానంలో నిలిచింది. నెల్లూరు సిటీ లక్ష 46 వేల 966, పాలకొల్లు లక్ష 44 వేల 992, ఆత్మకూరు లక్ష 34 వేల 584, రాజంపేట లక్ష 2 వేల 783, కుప్పం లక్ష 28 వేల 496, ఉండి లక్ష 14 వేల 443, గురజాల లక్ష 8 వేల 839, వినుకొండ లక్ష 5 వేల 158, మంగళగిరి లక్ష 4 వేల 122 సభ్యత్వాలతో ముందు వరసలో ఉన్నాయి. యువత నుంచి భారీగా స్పందన వస్తోందని, గత మూడు రోజుల్లోనే 5 లక్షల మంది సభ్యత్వాలు తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# ఆంజనేయస్వామిని దర్శించుకున్న మంత్రి పయ్యావుల కేశవ్



పూజల్లో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్

**గుంతకల్లు, జనవరి 1 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం ఉదయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. మంగళ వారం రాత్రి ఆయన నిద్ర చేసి ఉదయం నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు అర్చకులు మంత్రికి తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటం అందచేసి ఆశీర్వదించారు. రాష్ట్ర ప్రజలు ఈ ఏడాది సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడి పంటలతో సంతోషంగా వుండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్త సంవత్సరంలో భక్తి శ్రద్ధలతో దర్శనం

## సంప్రదాయాలకు పెద్దపీట

**శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త** మారుతున్న కాలం. గత ఐదేళ్ళ నుంచి మన సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తున్నారు. సంప్రదాయాలు,సంస్కృతికి వేదికలు దేవాలయాలు. అక్కడ నుంచి మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో దేవాదాయశాఖ ఆంగ్ల సంవత్సరాదికి అలంకారాలు,అర్భాటాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. దాంతో ఆలయానికి వచ్చే భక్తులు ఎంతో చక్కగా దేవుళ్ళను దర్శించుకుంటున్నారు.గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. ఆంగ్ల సంవత్సరాది రోజు మధ్యాహ్నం నుంచి ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. ఆలయాధికారులు ఏర్పాట్లు అయితే భారీ సంఖ్యలో చేపట్టారు.ఒక్కసారిగా స్థానికులు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు రావటంతో భక్తుల సునామిలా మారింది. ఆంగ్ల సంవత్సరాది సందర్బంగా పట్టణానికి చెందిన భక్తులకే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తజనానికి సుదర్శనం,సత్వర దర్శనం కల్పించిన దేవస్థానం భక్తుల ప్రశంసలందుకున్నారు.దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆంగ్లసంవత్సరాది సంవ్సతరాల సందర్బంగా ప్రత్యేకత సంతరించుకుంటుంది. భక్తులు వేలాది మంది తరలి వచ్చారు. వారికి సదుపాయాలు కల్పించటంలో అధికారులు నిమగ్నమౌతున్నారు. వేలాది మంది భక్తులు వచ్చినా ఇఓ టి.బాపిరెడ్డి సూచనలతో ఆలయ సిబ్బంది ఇక్కడి వాతావరణాన్ని బట్టి మూడు రోజులుగా ముందుజాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టారు.దాంతో వచ్చిన భక్తులకు సత్వర, సుదర్శనం లభించింది. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడు దర్శనం చేసుకున్న తరువాత ఉచిత ప్రసాదం అందించారు. అంతేకాక ఇక్కడ ఏర్పాట్లు చాలా చక్కగా ఉందని ప్రశంసించారు. గతానుభవంతో ఇంజనీర్లు చక్కటి ప్రణాళిక రూపొందించారు.. అక్కడ ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఆలయ సిబ్బంది ఎంతో జాగ్రత్తగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉచిత ప్రసాదాలతో పాటు మంచినీటి సరఫరా చేశారు. భద్రత విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్బంగా మహాశివరాత్రి పర్వదినాన వచ్చే భక్తులకు ఎలాంటి ఏర్పాట్లు చేయాలనే అంశం ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ట్రయల్‌రన్‌గా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇఓ భక్తుల మనోభావాలను గుర్తించారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా పాలన

## - దుర్గమ్మ సేవలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 1, ప్రభాత'వార్త' :** బెజవాడ దుర్గమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లుతుందని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా మా పాలన సాగుతుందని ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం ఆయన దుర్గమ్మను దరి ్శంచుకున్నారు. ఆంగ్ల నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా దుర్గమ్మను దర్శించుకున్న అనంతరం ఆయనకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం లను రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్య నారాయణ, ఇఓ కె రామచంద్ర మోహన్ లు అందించారు. వేదపండితులు వేదాశీర్వ చనాలు పలికారు. ముఖ్యమంత్రితో పాటు హోమ్‌మంత్రి అనిత దుర్గమ్మను దర్శించుకున్నారు.

**- అలరించిన నృత్యనీరా జనం :** దుర్గమ్మవారి ఆలయంలో బుధవారం జరిగిన నృత్య నీరాజనం భక్తులను అలరించింది. విజయవాడకు చెందిన శ్రీ నటరాజ నృత్యాలయం ఆచార్యులు రాయన శ్రీనివాస్ నేతృత్వంలో 30 మంది శిష్యబృందం కుంభహారతి అలరింపు, మూషిక వాహన, వినాయకకౌతం, సంధ్యాసమయం, చేరి వినవే, ముద్దుగారే యశోద, జై జగజ్జనని, దశావ తార ములు, కుంతిమాధవ తిలనా, వేణు గానారవంబు, కన్నయ్య జన్మించే, సూరతి తిల్లాన, గణపతి స్తోత్రంలను నివ్య, లక్ష్మిచైత్ర, అపర్ణ, జయశ్రీవర్ష, తనుశ్రీ, తిలోత్తమ, హర్షప్రియ, రేణుక, జస్వితా, హేమశ్రీ, విజయలక్ష్మి, హేమ హారిక, నాగ దుర్గా, పీయూష, జొస్న, అక్షయ, గీతశ్రీ, మనస్విని, రితిక, చతుర్య, హాస్విక, హాసత్యశ్రీ, మధురి మా, ప్రసన్న, కీర్తన, దుహిత, తేజ్ అనూస్, రిశీత, శ్రావణి, మీనాక్షిలు అద్భుత ప్రదర్శనలిచ్చారు.

**- దుర్గమ్మను దర్శించుకున్న విఐపిలు:** దుర్గమ్మవారిని బుధవారం నూతన ఆంగ్ల సంవత్సర ప్రారంభదినాన ఏపి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రవినాథ్ తిల్హారి, జస్టిస్ టిసిడి శేఖర్, జస్టిస్ బి కృష్ణమోహన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, దర్శించుకున్నారు. అలాగే మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వెంకట రమణ దుర్గమ్మను బుధవారం దర్శించుకున్నారు. ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# సమష్టి కృషితో డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తాం..

## - సీమ రైల్వే డిఆర్‌ఎంగా బాధ్యతలు స్వీకరించిన సిఎస్ గుప్తా




**గుంతకల్లు రైల్వే,జనవరి 1,ప్రభాతవార్త** రైల్వేలోని వివిధ విభాగాలతో పాటు,వివిధ వర్గాల సలహాలు,సూచనలను పరిగణనలోకి తీసుకుని సమీక్షించి సమన్వయంతో కలిసి సమిష్టి కృషితో గుంతకల్లు రైల్వే డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని డిఆర్ఎం సిఎస్ చంద్రశేఖర్ గుప్తా అన్నారు. రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు 35వ డివిజనల్ రైల్వే మేనేజర్‌గా నియమితులైన చంద్రశేఖర్‌గుప్తా బుధవారం వేదపండితుల ఆశీర్వచనాల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. భారతీయ రైల్వే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సర్వీసెస్(ఐఆర్‌యస్ఇఇ) క్యాడర్‌కు చెందిన గుప్తాను రైల్వే బోర్డు గుంతకల్లు డిఆర్‌ఎంగా నియమించింది. గోరఖ్‌పూర్‌లోని మదన్మోహన్ మాలవియ విశ్వవిద్యాలయం నుండి ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ లో బిఇ(హాన్స్)ను ఆగస్టు 1988-జూన్ 1992 పూర్తి చేసి 1994లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులై ఇండియన్ రైల్వే సర్వీసెస్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ క్యాడర్‌లో శిక్షణ అనంతరం విజయవాడ డివిజన్‌లో 1997జూలై నుండి 2000జూన్ వరకు ట్రాక్షన్ రోలింగ్ స్టాక్ సహాయ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు.


# ప్రకాశం జిల్లా ఎస్పీకి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు లేఖ

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ దర్యాప్తు అధికారిగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో కామేపల్లి తులసీబాబు అనే వ్యక్తికి పోలీసులు నోటీసులు పంపారు. విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. ఈ క్రమంలో, రఘురామకృష్ణంరాజు నేడు ఎస్పీ దామోదర్‌కు లేఖ రాశారు. విచారణ సమయంలో తులసిబాబును గుర్తించేందుకు తాను హాజరవుతానని రఘురామ తన లేఖలో పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో,రఘురామను రాజద్రోహం నేరం క్రింద అరెస్ట్ చేసి చిత్రహింసలు పెట్టడం సంచలనం సృష్టించింది. సీఐటి కార్యాలయంలో ముసుగు వేసుకొని వచ్చిన కొందరు వ్యక్తులు ఆయనపై దాడి చేశారు.రఘురామ గుండెలపై కూర్చున్నది బయటి వ్యక్తి అని,అతడిని తులసీబాబు అనే వ్యక్తిగా గుర్తించిన పోలీసులు అతడికి నోటీసులు పంపారు. తులసిబాబుది గుడివాడని తెలుస్తోంది.అరెస్ట్ చేసే నాటికి రఘురామ గెండకు స్టెంట్ వేసి ఉన్నారు.దాంతో తన గుండెలపై ఓ వ్యక్తి కూర్చోవడంతో బాధతో విలవిల్లాడిపోయానని రఘురామ పలు సందర్భాలలో చెప్పారు. తులసిబాబు...ఈ కేసులో నిందితునిగా ఉన్న రిటైర్డ్ సిఐడీ అదనపు ఎస్పీ విజయపాల్‌కు సన్నిహితుడిగా భావిస్తున్నారు. ఇటీవల పోలీసులు విజయ్‌పాల్‌ను అరెస్ట్ చేసి విచారించారు. విచారణ సమయంలో విజయపాల్ ఇచ్చిన సమాచారం ఆధారంగానే తులసిబాబుకు నోటీసులు పంపినట్లు తెలుస్తోంది.

# చేనేతల కల.. నెరవేరిన వేళ

## పాటూరు మినీ క్లస్టర్ ఏర్పాటుకు నిధుల మంజూరు

**కోవూరు, (నెల్లూరు) జనవరి 1 ప్రభాతవార్త :**



ఎంపీ వేమిరెడ్డి గారి కృషితో చేనేతలకు లబ్ధి నూతన సంవత్సరం రోజు పాటూరు చేనేతలకు తీపి కబురు అందింది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి గారి కృషితో కోవూరు నియోజకవర్గం పాటూరు గుమళ్లదిబ్బలో చేనేత క్లస్లర్ ఏర్పాటుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అందుకు సంబంధించి రూ. 76.32 లక్షల నిధులను మం జూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దాంతో స్థానికంగా ఉన్న 175 చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూర నుంది. తొలి విడతగా దాదాపు 28 లక్షలు మంజూ రు చేసింది.కోవూరు నియోజకవర్గంలో ఉన్న పా టూరులో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రావ్ (శీదిదీశ)లో భాగంగా ప్రత్యేక క్లస్టర్ ఏర్పాటు చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వే మిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు ఇటీవల నవంబర్ 26న ఢిల్లీలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు విన్నవించారు. పాటూరులో క్లస్టర్ ఏర్పాటు చేయా ల్సి న ఆవశ్యకతను కేంద్రమంత్రికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత జౌళి శాఖ కమీషనర్.. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం (విబీదీశ) కింద ఐదు కొత్త స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను (శీదిదీశ) చేనేత అభివృద్ధి కమిషనర్‌కు సమర్పిం చారని, అందులో పాటూరు కూడా ఒకటని తెలియజేశారు.పాటూరులో గ్రామంలో అనేక కుటుంబాలు పూర్తిగా చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని ఎంపీ వేమిరెడ్డి కేంద్రమంత్రికి వివరించారు. స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (శీదిదీశ) అంచనా వ్యయం రూ.76.32 లక్షలని నాడు ఎంపీ వేమి రెడ్డి.. కేంద్రమంత్రికి వివరించారు. పాటూరు స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎస్‌సిడిపి) ప్రతిపా దనలు అంగీకరించి నిధుల మంజూరుకు సహక రించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి.. పాటూరు గుమళ్లదిబ్బ మినీ క్లస్టర్ ఏర్పాటును నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు ఇ చ్చారు. దాంతో పాటూరు గుమళ్లదిబ్బ గ్రామాలకు చెందిన చేనేత కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తు న్నాయి. ఎన్నో ఏళ్లుగా దీని కోసం ప్రయత్ని సు ్తన్నామని, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషితో పా టూరు మినీ క్లస్టర్ ఏర్పాటుకు నిధులు మం జూరు అయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆయ నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.క్లస్టర్ ఏర్పా టుతో స్థానికంగా ఉండే చేనేతలకు ఎంతో మేలు జరుగుతుంది. క్లస్టర్ పరిధిలో ఉన్న చేనేతలకు మగ్గం సామాగ్రి అందించడంతో పాటు వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తారు. అలాగే మగ్గం వర్క్‌లో అధునాతన విధానాలు సమకూరుస్తారు. మార్కెట్ లో బాగా డిమాండ్ ఉన్న డిజైన్లపై తగిన శిక్షణ అం దించి వారికి నేర్పిస్తారు. ఎవరైనా చేనేత వ్యక్తిగతం గా సొంత స్థలం ఉండి రూమ్ ఏర్పాటు చేయాలని భావిస్తే అందుకు తగ్గనిధులు సమకూరుస్తారు. వారి ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి విలువ ఉండేలా కృషి చేస్తారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

**CIRCLE SASTRA CENTRE** డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. E Mail: cs8332@pnb.co.in

**డిమాండ్ నోటీసు** (చర/స్థిరాస్తుల కొరకు)

**ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీతకు ఈ నోటీసు జారీ చేయబడినది :** వారు బ్యాంకు నుండి పొందిన ఋణములను మరియు వడ్డీలను చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతా నిరర్ధక ఖాతా (NPA)గా వర్గీకరించబడినది. కావున మీరు చివరిగా తెలిపిన చిరునామాకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు జారీచేయబడినది. కానీ అది బట్వాడా కాకుండా తిరిగి వచ్చినది. కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

I) **ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా: శ్రీ తల్లపనేని ప్రసాద్ (ఋణగ్రహీత),** తండ్రి : తల్లపనేని కోటయ్య, డి.నెం. 1-157, పలుకూరు గ్రామం & పంచాయితీ, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523101. **శ్రీ తల్లపనేని ప్రసాద్ (ఋణగ్రహీత),** తండ్రి : తల్లపనేని కోటయ్య, ఎస్.నెం.522/2, పలూకూరు గ్రామం & పంచాయితీ, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523101. **శ్రీ ఉన్నం హరిబాబు (హామీదారు),** తండ్రి : వెంకట సుబ్బయ్య, నివాసం : ఉన్నంవారి పాలెం, ఇంటి నెం.12-54, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా, పలుకూరు, ఆంధ్రప్రదేశ్ - 523101. **వేరొక చిరునామా: శ్రీ ఉన్నవ హరిబాబు,** తండ్రి: యు. వెంకట సుబ్బయ్య, పంటవారిపాలెం, పలుకూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523101.

II) **లోన్ ఖాతా** మరియు **అకౌంట్ నెం: Housing Loan-281700NC00005789; ODMUD-281700900000230; CCAKC-2817008803024546 ,** బ్రాంచి : పలుకూరు (281700)

III) **చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.19-12-2024** నాటికి **రూ.6,31,029.51 పై** (అక్షరాల ఆరు లక్షల ముప్పై ఒక్క వేల ఇరవై తొమ్మిది రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.

IV) **డిమాండ్ నోటీసు తేది : 21-12-2024.** **ఎన్‌పిఏ తేది: 30-11-2024**

V) **ఆస్తి వివరములు: రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నెం.3958/2012, తేది.27.08.2012 మరియు ఎమ్‌ఓడి నెం.326/2014, తేది.31.01.2014 ప్రకారం శ్రీ తల్లపనేని ప్రసాద్, తండ్రి : తల్లపనేని కోటయ్య గారి పేరున గల ఆస్తి :** ఆంధ్రప్రదేశ్ - 523101, ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం, పలుకూరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, వార్డు నెం.2, కందుకూరు రెవెన్యూ మండలం, కందుకూరు సబ్-రిజిస్ట్రేషన్, మార్కాపురం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ ప్రకారం సర్వే నెం.522/2 లోని 14.3/4 గడీలు లేదా 114 చ॥గ॥లు లేదా 95.76 చ॥మీ॥ల ఏరియా విస్తీర్ణం గల నివాస స్థలం మరియు అందు నిర్మిస్తున్న భవనం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** జాయింట్ బజారు, **దక్షిణం:** గోరంట్ల మోహనరావు గారి స్థలం, **పడమర :** తల్లపనేని రాఘవయ్య గారి స్థలం, **ఉత్తరం :** గోరంట్ల వెంకటేశ్వర్లు గారి స్థలం.

పైన తెలిపిన ఋణగ్రహీత(లు) మరియు / లేదా వారి హామీదారు(లు) (వర్తించునది)ను ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 దినములు లోగా బకాయి మొత్తమును చెల్లించవలసినదిగా కోరటమైనది. అట్లు చెల్లించని ఎడల, నోటీసు తేదీ నుండి 60 దినములు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క 13వ విభాగంలోని (4)వ ఉప-విభాగం పరిధిలో తదుపరి చర్యలు చేపట్టబడతాయి. చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/పార్ట్‌నర్ తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**తేది : 01-01-2025**
**ప్రదేశం : విజయవాడ**

**సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
**పంజాబ్ నేషనల్ బ్యాంక్**

02-01pg6exHMNWJQE.qxd:02-01pg6exHMNWJQE.qxd 01/01/01 9:52 AM Page 1




## సిఎస్ విజయానంద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**విజయవాడ జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర సచివాలయంలో పలువురు ఉన్నతాధికారులు వివిధ శాఖాధిపతులు సచివాలయం, ఇతర విభాగాల అధికారులు ఉద్యోగులు, పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సిఎస్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రధానంగా డిజిపి ద్వారకా తిరుమల రావు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణబాబు, ముఖ్య కార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా, కాంతిలాల్ దండే, జయలక్ష్మి, సునీత, శశిభూషణ్ కుమార్, కార్యదర్శులు కలక్టర్లు జెసిలు, వివిధ శాఖాధిపతులు, సచివాలయ ఉద్యోగులు, ఎపి రెవెన్యూ సర్వీసెస్ ఎపి ఎన్జీఓ తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

## ముగ్గురు ఐఎఎస్‌ల పదవీ విరమణ

**విజయవాడ జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాక కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో పాటు మరో ఇద్దరు ఐఎఎస్ అధికారులు పదవీ విరమణ చేశారు. గత ఏడాది వీరు తమ బాధ్యతలనుంచి విరామం తీసుకున్నారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి పోలా భాస్కర్ పదవీ విరమణ చేశారు బీసీ సంక్షేమ శాఖతో పాటు ప్రస్తుత భాస్కర చూస్తున్న పోస్టులను పూర్తి అదనపు బాధ్యతగా ఎ.సూర్యకుమారికి అప్పగించారు. రాజశేఖర్ స్థానంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పోస్టులో ఎవరినీ నియమించలేదు. ఆయనకే కొనసాగింపు ఇస్తారని అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర కేడర్‌కు చెందిన పలువురు ఐఎఎస్ అధికారులకు పదోన్నతి లభించింది. పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ కేంద్ర ఆర్థికశాఖలో సంయుక్త కార్యదర్శిగా ఉన్న సాల్మన్ ఆరోఖ్యరాజ్‌లకు ముఖ్య కార్యదర్శి హోదా పదోన్నతి లభించింది. ముఖ్యమంత్రికి అదనపు కార్యదర్శిగా ఉన్న కార్తికేయ మిశ్రా, సెర్ప్ సీఈఓ జి.వీరపాండ్యన్ వైఎస్సార్ జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీదర్‌లకు కార్యదర్శులుగా పదోన్నతి లభించింది. ఈ అధికారులంతా పదోన్నతి తర్వాత కూడా ప్రస్తుతం వారు నిర్వహిస్తున్న పోస్టుల్లోనే కొనసాగనున్నారు.



## సిఎం చంద్రబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిఎస్

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఉండవల్లిలోని ఆయన నివాసగృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను పలువురు ఐఎఎస్,ఐపీఎస్ అధికారులు తెలిపారు. ఆయన నేతృత్వంలో సముచిత ప్రజాసేవలను, ఆదర్శవంతంంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ కార్యక్రమంలో అంకిత భావంతో పనిచేస్తామన్నారు. పభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, డీజీపీ ద్వారకా తిరుమలరావు, సమాచార పౌకసం బంధాల శాఖ సంచాలకులు హిమన్షు శుక్లా, ఆయన సతీమణి ఐఎఎస్ అధికారిణి కృతికా శుక్లా, ప్రభుత్వ పూర్వపు ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు సీఎం చంద్రబాబును కలుసుకుని, శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



## ప్రభుత్వ, ప్రైవేట్ రంగ వైద్య సేవల్లో లోపాలను తొలగించాలి: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సర దినోత్సవ సందర్భంగా రాష్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ వైద్యులు, వైద్య సిబ్బందిని ఉద్దేశించి బుధవారం నాడు బహిరంగ లేఖ రాసి వైద్య సేవల్లో ఎదురవుతున్న లోపాల్ని తక్షణమే తొలగించాల్సిన ఆవశ్యకతను నొక్కివక్కాణించారు. తన రెండు పేజీల బహిరంగ లేఖలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులకు సంబంధించి ప్రజల మనసుల్లో నెలకొన్న ఆలోచనలు, ఆందోళలను వివరించి వాటిని పరిష్కారం చేయాలని సూచించారు. నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా వైద్య సేవల నాణ్యతను పెంచి, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇటీవల విడుదల చేసిన స్వర్ణ ఆంధ్రప్రదేశ్2047 విజన్ డాక్యుమెంట్ మేరకు ఆరోగ్య, సంపన్న, ఆనంద ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణకు వైద్యులు, ఇతర సిబ్బంది పునరంకితం కావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. ప్రభుత్వాసుపత్రులకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న అభిప్రాయలు, ఆందోళనలను వివరిస్తూ....రోగుల పట్ల వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో సహా ఇతర వైద్య సిబ్బంది వైఖరి, సకాలంలో రోగుల్ని పరిశీలించడం, నిర్దేశిత పనివేళల్లో వైద్యులు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండడం, స్పెషలిస్టు మరియు సీనియర్ వైద్యులు నిర్దేశించిన విధంగా ఓపీ, ఐపీ సేవల్ని అందించడం, రోగ నిర్ధారణ పరికరాల పనితీరు, ప్రైవేట్ పరీక్షా కేంద్రాలకు రోగుల్ని పంపడం, పరిశుభ్రత వంటి విషయాల్లో లోపాలున్నాయని మంత్రి వివరించారు. అయినా.. .ప్రభుత్వాసుపత్రుల్లో రోజు రోజుకీ పెరుగుతున్న ఓపీ, ఐపీ రిజిస్ట్రేషన్లు వాటి పట్ల ప్రజలకున్న నమ్మకాన్ని వెల్లడిస్తున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. మంత్రిగా బాధ్యతల్ని స్వీకరించినప్పటి నుంచి ప్రభుత్వాసుపత్రుల్లో సమస్యల్ని పలు మార్లు సమీక్షించి వాటి పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలిచ్చామని మంత్రి తెలిపారు. గత ఆరు నెలలుగా రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం వ్యవస్థీకృతం చేసిన ఉన్నత స్థాయి పర్యవేక్షణ, క్రమానుగత సమీక్షలతో ప్రభుత్వ వైద్య సేవల్లో నాణ్యత మెరుగుపడటం పట్ల మంత్రి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులకు సంబంధించి...ఖర్చుతో కూడిన వైద్యం, రోగ నిర్ధారణ కోసం అనవసరమైన పరీక్షలు చేయించడం, రోగులతో వైద్యులు అతి తక్కువ సమయాన్ని గడపడం, నర్సింగ్ మరియు ఇతర సాంకేతిక సిబ్బందికి తక్కువ వేతనాల చెల్లింపు వంటి అంశాలు ప్రైవేట్ వైద్య రంగంలో నెలకొన్న వ్యాపార దృక్పధానికి అద్దం పడుతున్నాయని, ఈ అంశాలకు సంబంధించి ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు దృష్టి సారించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది రోగుల పట్ల సానుభూతి, సదవగాహన, ఆర్ద్రత, నిబద్ధతలతో వ్యవహరిస్తూ, వైద్యో నారాయణో హరి అన్న సూక్తికి అనుగుణంగా నడుచుకుంటూ సేవల నాణ్యతను పెంపొందించాల్సిన ఆవశ్యకతను ఆయన తన లేఖలో ఉద్ఘాటించారు.

## ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎన్‌జివో, ఉపాధ్యాయ సంఘాల నేతలు

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏపీ ఎన్‌జీజీవో నూతన నాయకత్వంలో ఏపీ ఎన్‌జీజీవో నేతలు బుధవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు అందజేశారు. నూతన సంవత్సరంలో విజన్ ఉన్న సీఎం నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అన్నివిధాలుగా సహకరించేందుకు ముందుంటారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఉద్యోగుల్లో నూతన ఉత్సాహాన్ని, ఆశలను నింపిందని అన్నారు. ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, సరెండర్ లీవ్ బకాయిలతో పీఆర్‌సీ కమిషన్‌ను నియమించాలని కోరారు. 70 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయసు గల పెన్షనర్లు,.ఫ్యామిలీ పెన్షనర్లకు రివైజ్డ్ అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ మంజూరు చేయాలని కోరారు..ఏపీ ప్రభుత్వరంగ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 సంవత్సరాలుగా పొడిగించాలన్నారు., ఆంధ్రప్రదేశ్ గురుకులాస్ (సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్స్) ఉద్యోగులకు పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పొడిగించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, 2004, సెప్టెంబర్ 1కు ముందు నోటిఫికేషన్ లో సెలెక్ట్ అయిన ఉద్యోగస్తులందరినీ పాత పెన్షన్ విధానమునకు తీసుకురావాలని,

ఇటీవల తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు తొలగించిన వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఎంపీహెచ్ఏ సిబ్బందిని తిరిగి విధులలోకి చేర్చుకోవాలని, జీపీఎస్ గెజిట్ నిలుపుదల వంటి అంశాలపై నాయకులు ముఖ్యమంత్రివర్యులకు వినతిపత్రం అందజేశారు.



ముఖ్యమంత్రికి సమస్యలపై వినతి పత్రం అందజేసిన ఎన్‌జీజీవో, ఉపాధ్యాయ సంఘాలనేతలు

ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపినవారిలో ఏపీజెఎసి చైర్మన్, ఏపీఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివారెడ్డి, రాష్ట్ర ఏపీ జేఏసీ సెక్రటరీ జనరల్ కేఎస్ఎస్ ప్రసాద్, విబివీ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తి. విద్యా సాగర్.యూటీఎఫ్ నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు, ఏపీటీఎఫ్ అధ్యక్షురాలు సీహెచ్ మంజుల, ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్, ఏపీ పీటీడీ (ఎన్ఎంయు) అధ్యక్షులు రమణారెడ్డి, ఏపీఎన్జీజీవో సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సీహెచ్ పురుషోత్తం నాయుడు, రాష్ట్ర సహాధ్యక్షులు వి.దస్తగిరి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డీవీ రమణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.జగదీశ్వరరావు,

పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చౌడగిరి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాస్ రావు, కడప జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాసులు, పశ్చిమ కృష్ణ కార్యదర్శి డి. సత్యనారాయణ రెడ్డి, ఆర్ఎస్.హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబరులో తెగ తాగేసారు..

**హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త:** తెలంగాణలో డిసెంబర్ నెలలో మద్యం అమ్మకాలు రికార్డ్ స్థాయిలో జరిగాయి. డిసెంబర్ 1 నుంచి 31 వరకు రూ.3,615 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. ముఖ్యంగా డిసెంబర్ 23 నుంచి డిసెంబర్ 31 వరకు అమ్మకాలు రోజురోజుకూ పెరిగాయి. ఈ కొద్ది సమయంలోనే రూ. 1,700 కోట్ల అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 30న అయితే ఏకంగా సగటున రోజువారీ సేల్స్ కంటే రెండింతల ఎక్కువ సేల్స్ జరిగాయి. 23వ తేదీ నుంచి 31 వరకు భారీగా అమ్మకాలు జరిగాయి. సాధారణ రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతుండగా, వారంతంలో రూ.200 కోట్ల నుంచి రూ.300 కోట్ల వరకూ చేరుకున్నాయి. ఇక డిసెంబర్ నెల చివరి వారంలో మాత్రం మద్యం అమ్మకాలు రెట్టింపు అవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 2,620 మద్యం షాపులు, 1,117 బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్స్ ఉన్నాయి. 51 కంపెనీల ద్వారా 1,000 రకాల మద్యం ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నాయి. ఆయా ప్రాంతాలకు 19 డిపోల నుంచి బేవరేజ్ సంస్థ మద్యం సరఫరా చేస్తోంది. ప్రతి నెలా 40 లక్షల నుంచి 45 లక్షల కేసుల బీర్లు, 30 లక్షల నుంచి 35 లక్షల కేసుల లిక్కర్ అమ్మకాలు జరుగుతున్నాయి. అయితే కొత్త సంవత్సరం చివరి రోజున భారీగా అమ్మకాలు జరగాయి. నూతన సంవత్సరం వేళ 2024 డిసెంబర్ 30వ తేదీన రూ.402 కోట్ల మద్యం అమ్మకాలు జరగగా, 31న రూ.282కోట్ల అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 30, 31వ తేదీ రెండు రోజుల్లో రూ.1000 కోట్ల మద్యం అమ్మకాలే లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ చర్యలు చేపట్టగా రూ.684కోట్ల రూపాయలు అమ్మకాలు జరిగాయి. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల నుంచి మద్యం రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. 2022 డిసెంబర్‌లో రూ.3,100 కోట్లు, 2023లో 4,292 కోట్లు, 2024 డిసెంబర్ 31వ తేదీ వరకు రూ.3,615 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయని అధికారులు పేర్కొన్నారు. వీటిలో 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగినట్లు అధికారులు తెలిపారు. డిసెంబర్ 23న రూ.193 కోట్లు, డిసెంబర్ 24న రూ.197 కోట్లు, డిసెంబర్ 24న రూ197 కోట్లు, డిసెంబర్ 26న రూ.192 కోట్లు, డిసెంబర్ 27న రూ.187 కోట్లు, డిసెంబరు 28న రూ.51కోట్లు, డిసెం బర్ 28న రూ.191 కోట్లు, డిసెంబర్



30న రూ.402 కోట్లు, డిసెంబర్ 31న రూ.282 కోట్ల విలువైన అమ్మ కాలు జరిగాయి. మద్యం అమ్మకాలపై ప్రొబిషన్ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇతర రాష్ట్రాల మద్యం అమ్మకాలు జరగకుండా, కల్తీ మద్యం అమ్మకాలు చేపట్టకుండా విట్రో యాప్ ద్వారా ప్రత్యేక నిఘా ఉంచారు. దీని ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ బాటిల్ ఏ రాష్ట్రానికి చెందినది, ఎక్కడ తయారు చేశారు ? వంటి వివరాలు తెలుస్తా యని అధికారులు తెలిపారు. దీంతో పాటు 42 ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, టిజిపిఎ, టిజి, నాబ్, నార్కొటిక్స్, టాస్క్‌ఫోర్స్ ఆధ్వ ర్యంలో 70 బృందాల ద్వారా తనిఖీలు చేపట్టారు.

## 152 కేసులు, 223 మంది అరెస్టు: రూ.82.78లక్షల లంచం సొమ్ము జప్తు

### లంచాలు అడిగేవారి గురించి ధైర్యంగా 1064కు ఫిర్యాదు చేయండి: ఎసిబి డిజి విజయ్ కుమార్ వెల్లడి

ఎసిబి 2024 రౌండప్



**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్ర అవినీతి నిరో ధకశాఖ చాలా కాలం తరువాత వార్షిక నివేదికను విడు దల చేసింది. 2024 యేడాదికి సంబంధించి ఎసిబి నమోదు చేసిన కేసులు, అరెస్టు చేసిన వ్యక్తులు, జప్తు చేసిన లంచం తాలూకు సొమ్ము తదితర వివరాలను ఆ విభాగం డిజి విజయ్‌కుమార్ మీడియాకు వెల్లడిం చారు. 2024లో మొత్తం మీద రాష్ట్ర వ్యాప్తంగా 152 ఎసిబి కేసులు నమోదవగా ఇందులో 129 రెడ్ హ్యాండెడ్ ట్రాప్‌లు కాగా 11 ఆదాయానికి మించి ఆస్తులు కలి గిన కేసులు, మరో 12 ఇతర కేసులున్నాయని ఆయన తెలిపారు. 129 రెడ్ హ్యాండెడ్ ట్రాప్ కేసుల్లో 200 మంది నిందితులు అరెస్టయ్యారని, వీరిలో 159 మంది ప్రభు త్వ ఉద్యోగులని, మిగతా వారు ఇతరులని ఆయన వెల్ల డించారు. 2024 ఏడాదిలో 11 అక్రమాస్తుల కేసుల రెగ్యులర్ విచారణ జరిగిందని, 29 చోట్ల ప్రభుత్వ విభాగాల్లో ఆకస్మిక తనిఖీలు చేబట్టామని దీనిపై సర్కా రుకు నివేదిక ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో 105 కేసులకు సంబంధించి విచా రణకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని, ఈ కేసుల్లో ఛార్జిషీట్ దాఖలు చేయడం జరిగిందని విజయ్ కుమార్ తెలిపారు. 2024లో 16 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయని, శిక్షల శాతం 64 శాతంగా వుందని ఆయన తెలిపారు. 2024 సంవత్సరంలో 26 పాత కేసుల విచారణ పూర్తి చేశామని, ఇందులో 2018కు సంబంధిం చి ఒక కేసు, 2019కు సంబంధించి మూడు కేసులు, 2020, 2021లకు సంబంధించి ఐదు కేసులు 2022కు సంబంధించి 12 కేసులున్నాయని ఎసిబి డిజి తెలిపా రు. ఇక 129 రెడ్ హ్యాండెడ్ ట్రాప్ కేసులకు సంబంధించి 82 లక్షల 78 వేల రూపాయల లంచం సొమ్మును జప్తు చేశామని, ఇదే సమయంలో బాధితులకు చెందిన 64 లక్షల 80 వేల రూపాయలను వారికి అందజేశామని ఆయన తెలిపారు.

ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులు, అక్రమాస్తుల కేసుల్లో 97 కోట్ల 42 లక్షల 67 వేల రూపాయల ఆస్తులను జప్తు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. డిసెంబర్ నెల మూడవ తేదీ నుంచి 12వ తేదీ వరకు అవినీతి వ్యతిరేక వారోత్సవ ం నిర్వహించి ప్రభుత్వ విభాగాల్లో అవినీతికి వ్యతిరేకంగా ప్రచారం చేశామని, ప్రజలతో పాటు విద్యార్థుల్లో చైతన్యం తెచ్చేందుకు కార్యక్రమాలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు.

కాగా సర్కారీ విభాగాల్లో ఎవరు లంచం అడిగినా అది తీవ్రమైన నేర మని ఆయన తెలిపారు. దీనిపై బాధితులు 1064 టోల్ ఫ్రీనంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

## శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలో నీరు లీక్

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో వారం రోజులుగా నీరు లేకవుతోంది. ప్రధానంగా 1వ యూనిట్ డ్రాఫ్ట్ ట్యూబ్ జీరో ఫ్లోర్ నుండి ఈ లీకేజీ జరుగుతున్నట్లు గుర్తించారు. దీంతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్కో అధి కారులు అప్రమత్తమయ్యారు. అక్కడ సిసి కెమెరాల ద్వారా ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నారు. నీరు లీకవుతున్న ప్రాంతాన్ని హైదరాబాద్ విద్యుత్ సౌధ నుండి జర్నల్ హైడెల్ అధికారులు పరిశీలించారు. తక్షణమే ఈ సంఘటనపై నివేదిక ఇవ్వాలని శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఇంజనీర్లను అదేశించారు. కాగా గత ఏడాది సెప్టెంబరు 18వ తేదీన మొదటి సారిగా సన్నటి నీటి చుక్కలు లీకేజీ కావడం ప్రారంభమైనా, నెల రోజుల నుండి నిరంతరాయంగా అధికారులు విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. అంతేకాకుండా ఇదే సమయంలో విద్యుత్ ఉత్పాదనతో పాటు, పంపు మోడ్ పద్ధతిలో శ్రీశైలం డ్యాంలోకి నీటి మళ్లింపు ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

# తిరుమల సమాచారం

## భక్తుల నూతన సంవత్సరం సందడి

### - గోవిందనామస్మరణలతో మారుమోగిన కొండ



**తిరుమల,జనవరి 1ప్రభాత వార్తప్రతి నిధి:** పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరానికి(2025) స్వాగతం పలకడంతోబాటు ఇష్టదైవం దర్శనానికి వచ్చిన అశేషసంఖ్యలో భక్తులు ఆలయం ముందే సంబరాలు చేసుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలు దాటిన తరువాత సామాన్య భక్తులు ఆలయం ముందుకు చేరి అక్కడ గోవిందనామస్మరణలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం కొత్త సాంప్రదాయంగా కనిపించింది. ఎక్కడెక్కడి నుండో వచ్చిన భక్తులు నూతన సంవత్సరం ఆరంభ సమయానికి ఆలయం ముందుకు చేరుకున్నారు. అందరూ గోవిందనామ ఉచ్చరణ చేసి అఖిలాండం వద్ద కర్పూర హారతులు పట్టారు. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇష్టదైవం చెంత నూతన సంవత్సరం స్వాగతం ఆనందంగా ఉందని పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అన్నప్రసాదభవనంలో మరో కియోస్కయంత్రం



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి ప్రతిరోజూ దేవదేవుని దర్శనం కోసం తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా అందిస్తున్న టిటిడి అన్నప్రసాదం విభాగానికి దాతలు భారీగానే విరాళాలిస్తున్నారు. సామాన్య భక్తులు కూడా తమ విరాళాలను 1రూపాయి నుండి లక్షరూపాయల లోపు అందించేందుకు వీలుగా అన్నప్రసాదం భవనంలో కియోస్కయంత్రాలు(సెల్ఫ్ ఆపరేటెడ్ ఆన్‌లైన్ పేమెంట్) ఏర్పాటవుతున్నాయి .బుధవారం ఉదయం భవనంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా అందజేసిన కియోస్క యంత్రాన్ని ఏర్పాటుచేసి దాన్ని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రారంభించారు. అన్నప్రసాదానికి విరాళాలివ్వాల్సిన భక్తుల కోసం ఇది దోహదపడుతుందని అదనపు ఇఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఇఒ రాజేంద్ర, ఐటి డిజిఎం వెంకటేశ్వరనాయుడు, యుబిఐ తిరుపతి ప్రాంతీయ అధికారి జి.రాంప్రసాద్, డిప్యూటీ రీజనల్ హెడ్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి : కేంద్రమంత్రి షెకావత్



**తిరుమల,జనవరి 1ప్రభాత వార్తప్రతినిధి:** నూతన ఆంగ్ల సంవత్స రంలో కలియుగ ప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని కోరుకున్నట్లు కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తెలిపారు. ఆయన విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరికీ శుభాలు కలగాలి - తిరుమలేశుని దర్శనంలో జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్‌సిన్హా



**తిరుమల,జనవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, కాశ్మీర్ ప్రజలకు మంచి జరగాలని వేడుకున్నట్లు ఆ రాష్ట్ర గవర్నర్ మనోజ్‌సిన్హా తెలిపారు. 2025 నూతన ఆంగ్ల సంవత్సరం అందరికీ మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ఆరంభంతో బుధఉదయం అనుచరులతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలు అందజేశారు.

## శాంతి భద్రతల్లో తెలంగాణ సర్కార్ ఫెయిల్



బుధవారం సంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాతున్న ఎమ్మెల్యే హరీష్‌రావు


**సంగారెడ్డి బ్యూరో, జనవరి 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అందించడంలో రాష్ట్ర ప్రభు త్వం విఫలమైందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. బుధవారం సంగారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టారు హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. వ్యవసాయ మంత్రి, ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రి రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు కుస్తీ పడుతున్నారని విమర్శించారు. రైతు భరోసా కోసం రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని చెప్పడం రైతులను అవమానపరచడం కాదా అని ప్రశ్నించారు. వానకాలం, వేసంగి కి కలిపి ఎకరానికి 15000 చొప్పున రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్తి సాగు చేసే రైతులకు పసుపు, అల్లం, చెరుకు రైతులకు ఒకేసారి మాత్రమే రైతు భరోసా ఇస్తామనడం రైతులను మోసం చేయ డమేనని అన్నారు. వ్యవసాయ కూలీలకు 28వ తారీఖు నాడే 12,000 రూపాయలు ఇస్తామని ప్రభుత్వం మాట తప్పిందన్నారు. వ్యవసాయ కూలీలకు కోత పెట్టేందుకు వారి సంఖ్యను తగ్గించేందుకు కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. ఎలాంటి షరతులు లేకుండా ఉపాధి హామీ కార్డు ద్వారా పనిలోకి పోతున్న కోటి నాలుగు లక్షల మందికి సంవత్సరానికి 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రైమ్ రేట్ లో తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు ఎల్లో జోన్లకు వెళ్ళిందిని, ఇది ఎంతో బాధాకరమైన విషయమన్నారు. పోలీసులను రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు కోసం వాడుకుంటు న్నాడని హరీష్ రావు ఆరోపించారు. తెలంగాణ పోలీసుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాడని ఆరోపించారు. పోలీసు లోగోలను మార్చుడు కాదు పోలీసులకు అవసరమైన సాంకేతికతను నిధులను అందించాలని డిమాండ్ చేశారు. ఇదే రేవంత్ రెడ్డి గతంలో రైతుబంధు ఏడాదికి మూడుసార్లు ఎందుకు ఇవ్వరు అని అడిగారని, ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వలేదు.

# అతిపెద్ద సోలార్ వాల్ నిర్మిస్తున్న చైనా



**బీజింగ్, జనవరి 1:** చైనా విద్యుత్ అవసరాలను అధిగమించడం, విద్యుత్ కొనుగోళ్లను తగ్గించుకుని ఆర్థిక వృద్ధికి దోహదపడేవిధంగా చైనా భారీ సోలార్ వాల్‌నునిర్మిస్తోంది. ఇన్నర్ మంగోలియాలోని కబుకీ ఎడారిలో ఈ సోలార్ వాల్‌నిర్మాణపనులు వేగంగా జరుగుతున్నాయి. గతంలో నిర్మానుష్య ఎడారి ప్రాంతాన్ని సీ ఆఫ్ డెత్‌గా వర్ణించే చైనా ఇటీవలి కాలంలో ఈప్రాంతంలో ఏర్పాటుచేసిన సోలార్ ప్యానెళ్ల కారణంగా ఫోటోవాల్టాయిక్ సముద్రంగా ఈప్రాంతం మారిపోయిందని ప్రకటించింది. ఈ సోలార్ వాల్ 400 కిలోమీటర్ల పొడవు. ఐదు కిలోమీటర్ల వెడల్పుతో నిర్మాణంచేపట్టనున్నారు. ఇక్కడినుంచి సుమారు 100 గిగావాట్లవిద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనితో బీజింగ్ విద్యుత్ అవసరాలను తీర్చనున్నారు. ఇప్పటి వరకూ సుమారు 5.4 గిగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేయగల సోలార్ ప్యానెల్స్‌ను అమర్చినట్లు చైనా ప్రకటించింది. కాగాక బుకి ఎడారిలో వేడి వాతావరణం చదునైన భూమి పారిశ్రామిక ప్రాంతాలు దగ్గరగా ఉండటం వంటి అంశాలు సోలార్‌ప్రాజెక్టుకు దానిని అనువుగాచేస్తాయన్నారు. నాసాకు చెందిన ల్యాండ్ శాట్ 8,9 ఉపగ్రహాలు ఇక్కడిపరిస్థితిని చిత్రీకరించాయి. వీటిలో 2017-2024 మధ్య డిసెంబరులో వాటిని పోల్చి చూస్తే స్పష్టమైన మార్పు కనిపించిందని చెపుతున్నారు. పరుగెడుతున్న గుర్రం ఆకారంలో జున్మా సోలార్ పవర్‌స్టేషన్‌ను ఇక్కడ నిర్మించింది.

ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ ప్యానల్స్ ఇమేజ్‌గా రికార్డు సాధించింది. ఏటా 200 కోట్ల కిలోవాట్‌ల విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేస్తుందని, నాలుగు లక్షలమంది ప్రజల అవసరాలను తీరుస్తుందని అన్నారు. ప్రస్తుతం చైనాలో సోలార్ విద్యుత్‌సంస్థలు మొత్తంగా 3,86,875 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతోఉన్నాయి. ఇదిప్రపంచం మొత్తం సామర్థ్యంలో సగానికి సమానం. ఆ తర్వాత స్థానంలో అమెరికా 79,364 మెగావాట్లను ఉత్పత్తి చేస్తుంది.



# జనంపైకి దూసుకొచ్చిన కారు

## జనసమూహంపై డ్రైవర్ కాల్పులు

## పది మంది మృతి, 30మందికిపైగా గాయాలు

**న్యూ అర్లీన్స్(యుఎస్‌ఎ),జనవరి 1:** కొత్తసంవత్సరం వేళ అమెరికాలో తీవ్ర విషాద సంఘటన చోటుచేసుకుంది. జనంపైకి ఒక వాహనం దూసుకెళ్లిన ఘటనలో పదిమంది మృతి చెందారు. మరో 30 మందికిపైగా గాయాలయ్యాయి. వేగంగా ఒక వాహనం దూసుకొచ్చింది. అనంతరం డ్రైవర్ బయటకు వచ్చి జనాలపై కాల్పులుజరిపినట్లు స్థానికులు చెపుతున్నారు. లూసియానాలోని న్యూ అర్లీన్స్‌లో ఈ ప్రమాదంజరిగింది. ఆప్రాంతంలో ఉన్న కెనాల్ అండ్ బోర్బన్‌స్ట్రీట్‌కూడలిలో కొత్త సంవత్సర వేడుకలు జరిగాయి. దీనితో అక్కడ భారీ సంఖ్యలో జనం గుమికూడారు.అదే సమయంలో వేగంగా ఒక వాహనం అక్కడున్న వారిపైకి దూసుకొచ్చింది. అందులో నుంచి బయటకు వచ్చిన డ్రైవర్ సమూహంపై కాల్పులు జరిపాడు. అప్పటికే పలువురు మృతిచెందగా సుమారు 30 మందికిపైగా గాయపడ్డారు. స్పందించిన పోలీసులు డ్రైవర్‌పై కాల్పులు జరిపారు. ఇదే తరహాలో జర్మనీలోక్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న ప్రజలపైకి ఇదే తరహాలో కారు దూసుకెళ్లింది. జర్మనీలోని మాగ్డెన్‌బర్గ్2లో ఈసంఘటన జరిగింది. ఐదుగురు చనిపోయారు. 200 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. సౌదీ అరేబియాకు చెందిన ఒక వ్యక్తి ఈ ఘాతుకానికి తెగబడినట్లు అప్పట్లో జర్మనీ పోలీసులు నిర్ధారించి పట్టుకున్నారు.



# బీహార్‌మంత్రిని ఢీకొట్టిన టెంపో

## మంత్రిసహా ముగ్గురికి గాయాలు

**పాట్నా,జనవరి 1:** బీహార్ ఎక్సైజ్‌శాఖ మంత్రి రత్నేశ్‌సదా రోడ్డుప్రమాదంలో గాయపడ్డారు. మార్నింగ్ వాక్‌కు వెళ్లిన ఆయనను టెంపో ఢీకొట్టింది. అధికారుల వివరాలప్రకారం రత్నేశ్‌సదా కొత్తసంవత్సర వేడుకలకోసం తన గ్రామానికి వెళ్లారు. తెల్లవారుజామున మంత్రి ఆయన సోదరుడు భద్రతా సిబ్బందితో కలిసి మార్నింగ్ వాక్‌కువెళ్లారు. ఆ సమయంలో వారిని ఓ టెంపో ఢీకొట్టింది. దీనితో ముగ్గురికి గాయాలయ్యాయి. వెంటనే వారిని సదర్ ఆసుపత్రికి తరలించగా వారికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. చికిత్స అనంతరం మంత్రి ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయ్యారు. అతివేగమే ప్రమాదానికి కారణమని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు ముందు ఆ టెంపో మరో ఇద్దరిని ఢీకొట్టిందని పోలీసులు తెలిపారు. అయితే నిందితుడు మాత్రం పరారీలో ఉన్నాడని గాలింపుజరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# డ్రగ్స్ కేసులో అరెస్టయిన ఎనిమిది మంది పాకిస్థానీయులకు 20 యేళ్ల జైలు శిక్ష!



**ముంబయి, జనవరి 1:** డ్రగ్స్ కేసులో ముంబయి కోర్టు ఎనిమిది మంది పాకిస్తాన్ పౌరులకు జైలు శిక్ష విధించింది. 2015లో దాదాపు రూ.7 కోట్ల విలువైన 200 కిలోల డ్రగ్స్ కేసులో ఒక్కొక్కరికి 20 ఏళ్ల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద ఎనిమిది మందిని దోషులుగా నిర్ధారించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి వారికి శిక్షలు ఖరారు చేశారు. గరిష్టంగా 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.2లక్షల చొప్పున జరిమానా విధించారు. 2015లో గుజరాత్ తీరంలో హెరాయిన్‌ను తరలిస్తున్న బోటును భారత కోస్ట్‌గార్డు అధికారులు పట్టుకున్నారు. ఆ బోటులో 11 డ్రమ్ములు, గోధుమ వర్ణం పొడితో కూడిన 20 ప్లాస్టిక్ పౌచ్‌లను గుర్తించారు. ఆ ప్యాకెట్లలోని పదార్థాన్ని గుర్తించగా హెరాయిన్ అని తేలింది. ఎనిమిది మంది పాకిస్తాన్ జాతీయులతో పాటు మూడు శాటిలైట్ ఫోన్‌లు, జిపిఎస్ నావిగేషన్ చార్ట్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశారు.

అనంతరం నిందితులను దక్షిణ ముంబయి పోలీసులకు అప్పగించారు. అయితే ఈ కేసులో నిందితులకు గరిష్టంగా శిక్ష విధించాలని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా చేసేవారికి ఈ తీర్పు హెచ్చరికగా ఉండేలా చూడాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుమేశ్ పుంజ్వానీ కోర్టును అభ్యర్థించారు. ఇరు పక్షల వాదనలు విన్న జడ్జి ఈ కేసులో దోషులకు శిక్షలు ఖరారు చేశారు.

# సంస్కరణల సంవత్సరంగా 2025

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, జనవరి 1:** భారత రక్షణ దళాల్లో సమీకృత థియేటర్ కమాండ్ల ఏర్పాటు దిశగా ఈ యేడాది మరిన్ని అడుగులు పడే అవకాశం ఉంది. తాజాగా నూతన సంవత్సరం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆధ్వర్యంలో కీలక సమావేశం జరిగింది. 2025 నుంచి సంస్కరణల సంవత్సరంగా ప్రకటించారు. కీలక ప్రాజెక్టులు, సంస్కరణలు, ఇతర అంశాల పురోగతిని ఈ సందర్భంగా సమీక్షించారు. సమష్టిగా వివిధ రకాల ఆపరేషన్లు నిర్వహించగల సామర్థ్యమున్న టెక్ ఫోర్స్‌గా మార్చే దిశగా పని చేయనున్నారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను గుర్తించారు. సైబర్, స్పేస్, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, హైపర్ సోనిక్ రోబోటిక్స్ రంగాలపై సంస్కరణలు దృష్టిసారించాలని ఈ భేటీలో రక్షణశాఖ నిర్ణయించింది. ఆపరేషన్ల అవసరాలకు తగినట్లు దళాల మధ్య సమన్వయం, సహకారం పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకొన్నారు. అవసరాలకు తగినట్లు వెంటనే సమకూర్చుకోవడం, అభివృద్ధి చేయడానికి వీలుగా కీలకమైన ఆయుధ కొనుగోళ్ల ప్రొసీజర్స్ సరళీకరించాలని నిర్ణయించారు. సాయుధ దళాల ఆధునీకరణ ప్రయాణంలో సంస్కరణల సంవత్సరం కీలకమైన ముందడుగని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. దేశ రక్షణ సన్నద్ధతలో ఈ చర్యలు ఊహించని ముందడుగుకు పునాదిగా మారతాయి అని ఆయన వ్యాఖ్యానించారు.

# ఓటింగ్ సమయంలో ప్రజలు మమ్మల్ని విస్మరిస్తున్నారు

## మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్‌సేన అధినేత రాజ్‌ఠాక్రే ఆవేదన



**ముంబయి, జనవరి 1:** మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్‌సేన అధినేత రాజ్‌ఠాక్రే కీలక వ్యాఖ్యలు చేశారు. ఏదైనా సమస్య పరిష్కారానికి తమ పార్టీ ఎంఎన్‌ఎస్‌ను ఆశ్రయించేందుకు మొగ్గు చేసిన ప్రజలు ఓటింగ్ సమయంలో మాత్రం విస్మరిస్తున్నారని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఏదైనా సమస్యకు పరిష్కారం కావాలనుకున్నప్పుడు ప్రజలు మా పార్టీ గురించి ఆలోచిస్తారు. కానీ, ఎన్నికల రోజు మాత్రం పట్టించుకోవడంలేదు. అయితే ఎన్నికల ఫలితాలను పట్టించుకోకుండా ముందుకు సాగాలి అని రాజ్‌ఠాక్రే పోస్టు చేశారు. త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు పార్టీ శ్రేణులకు నూతన సంవత్సరం సందర్భంగా తెలిపారు. కాగా మహారాష్ట్రలో 200 అసెంబ్లీ స్థానాలుండగా 230 సీట్లను గెలుచుకుని మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే 125 స్థానాల్లో ఎంఎన్‌ఎస్ పోటీ చేసింది. కానీ ఒక్కసీటు కూడా గెలుచుకోలేకపోయింది. ముంబయిలోని మాహిం స్థానం నుంచి బరిలోకి దిగిన రాజ్ ఠాక్రే కుమారుడు అమిత్ ఠాక్రే సైతం ఓటమి చవి చూశారు.



# పలు రైలు వేళల్లో మార్పులు

## ఒకటి నుంచే అమలులోకి

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్త ప్రతినిధి:** దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు రైళ్ల ప్రయాణ వేళల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు ట్రైన్ టైమింగ్స్, నెంబర్ల మార్పుపై సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పులు జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది. రైల్వే సర్వీసులను మరింత మెరుగుపరిచేందుకు, ప్రయాణికులకు బెస్ట్ సర్వీసెస్ అందించేందుకు ఈ మార్పులు చేసినట్లు పేర్కొంది.

దాదాపు 94 రైళ్ల టైమింగ్స్‌లో మార్పులు చేసింది. ఇందులో విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లాల్సిన రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ సైతం ఉంది. విజయవాడ స్టేషన్‌లో ఇక నుంచి 15 నిమిషాలు ముందుగానే రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరుతుంది. పాత షెడ్యూల్ ప్రకారం విజయవాడ రైల్వే స్టేషన్‌లో ఉదయం 6.15 గంటలకు బయలుదేరాల్సిన ట్రైన్, మార్చిన షెడ్యూల్ ప్రకారం ఉదయం 6 గంటలకే బయలుదేరనుంది. నిత్యం విజయవాడ నుంచి విశాఖ వెళ్లే ప్రయాణికులు భారీ సంఖ్యలో రత్నాచల్ ట్రైన్‌లో ప్రయాణిస్తుంటారు. ఈ మార్పులను ప్రయాణికులు గమనించాలంటూ దక్షిణ మధ్య రైల్వే సూచించింది. అదే విధంగా మరిన్ని ట్రైన్లలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి.

**రైళ్లు నెంబర్లు మార్పు**

దక్షిణ మధ్య రైల్వేలో సుమారు 88 రైళ్ల నెంబర్లను సైతం మార్పులు చేశారు. మరికొన్ని రైళ్లకు ఆగే స్టేషన్ల పెంచారు. వీటిని ప్రయోగాత్మకంగా కొన్ని స్టేషన్లను సెలక్ట్ చేసినట్లు పేర్కొన్నారు. వీటితో పాటు 14 ఎక్స్‌ప్రెస్ ట్రైన్లు, 21 ప్యాసింజర్ రైళ్ల వేగాన్ని పెంచుతున్నట్లు ప్రకటనలో తెలిపారు. విజయవాడ మీదుగా కొన్ని కొత్త రైళ్లను సైతం ప్రవేశపెట్టారు.

**ఎంఎంటీఎస్ రైళ్ల సమయాల్లోనూ మార్పులు**

జనవరి 1వ తేదీ నుంచి ఎంఎంటీఎస్ రైళ్ల ప్రయాణ వేళల్లోనూ దక్షిణ మధ్య రైల్వే మార్పులు చేసింది. ప్రయాణికుల సౌకర్యార్థం, కొత్తగా ప్రవేశపెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను అనుసంధానం చేసేందుకు వీలుగా ఈ మార్పులు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్), ఐఆర్ సిటిసి వెబ్ సైట్‌లో మారిన ప్రయాణ వేళలు చూసుకోవచ్చని తెలిపింది.

# పదోనెలలో కూడా పెరిగిన జిఎస్టీ వసూళ్లు

## డిసెంబరులో రూ.1.77 లక్షలకోట్ల రాబడి




**న్యూఢిల్లీ, జనవరి 1:** జీఎస్టీ వసూళ్లు వరుసగా పదోనెలలో కూడా 1.7లక్షల కోట్లను దాటేసాయి. డిసెంబరు నెలలో జీఎస్టీ రూపేణా మొత్తం 1.77 లక్షలకోట్ల రూపాయలు వసూలయినట్లు ప్రభుత్వం ప్రకటించింది. గత ఏడాది డిసెంబరునెలలో వసూళ్లు 7.3శాతం వృద్ధిని నమోదుచేసాయి. గతఅంతకుముందు ఏడాది అంటే 2023 డిసెంబరునెలలో 1.65 లక్షల కోట్లు మాత్రమే వసూలుకాగా నాటి డిసెంబరు గత ఏడాది డిసెంబరుమధ్య 7.3శాతం వృద్ధి కనిపించింది. అయితే 2024 ఏప్రిల్‌లో నమోదయిన 2.1 లక్షలకోట్ల గరిష్ట వసూళ్లకంటే తక్కువగానే ఉన్నాయి. అలాగే గత ఏడాది నవంబరునెలలో కూడా 1.82 లక్షలకోట్ల జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. అయితే 1.70 లక్షలకోట్లు దాటిన నెల మాత్రం వరుసగా పదోనెలగా డిసెంబరును నమోదుచేసారు. సిజిఎస్టీ వసూళ్లు 32,836 కోట్లుకాగా ఎస్జీఎస్టీ వసూళ్లు, ఐజిఎస్టీ వసూళ్లు వరుసగా 40,499 కోట్లు, రూ.47,783 కోట్లుగా ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. అలాగే సెస్‌లు సుంకాలపేరిట 11,471 కోట్లరూపాయలు వసూలయినట్లు తేలింది. దేశీయ లావాదేవీలపరంగా చూస్తే డిసెంబరునెలలో 1.32 లక్షలకోట్లుగా ఉన్నాయి. 8.4శాతం పెరిగాయి. ఇక దిగుమతులద్వారా జీఎస్టీకూడా నాలుగుశాతం వార్షికవృద్ధిని సాధించి 44268 కోట్లు వసూలుచేసారు. ఇక డిసెంబరునెలకు సంబంధించి రీఫండ్‌లు 22,490 కోట్లు చేసినట్లు తేలింది. 2023 డిసెంబరుతోపోలిస్తే 31శాతంపెరిగాయి. ఇక రీఫండ్ల సర్దుబాటు తర్వాత నికర జీఎస్టీ వసూళ్లు 3.3శాతం వార్షికవృద్ధితో 1.54 లక్షలకోట్లుగా ఉన్నట్లు కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించింది. నవంబరునెలలో జీఎస్టీ వసూళ్లు పటిష్టమైన రాబడుల వృద్ధితో పెరిగాయి. దేశీయ లావాదేవీల్లోనే 9.4శాతం వృద్ధిని నమోదుచేసి 1.40 లక్షలకోట్లు రూపాయలు వసూళ్లు జరిగాయి. ఇక దిగుమతుల సంబంధిత విభాగంలో జీఎస్టీ రాబడులు ఆరుశాతంపెరిగి 42,591 కోట్లవరకూ వసూళ్లు ఉన్నట్లు కేంద్ర పరోక్షపన్నులశాఖ ప్రకటించింది. కేంద్ర జీఎస్టీ 34,141 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ., ఐజిఎస్టీలు 43,047 కోట్లు,రూ.91,828 కోట్లు చొప్పున వసూళ్లయ్యాయి. సుంకాలతో కూడా రాబడులు 13,253కోట్లవరకూ ఉన్నాయి. నవంబరులో రీఫండ్స్‌కూడా 19,259 కోట్లుగా ఉన్నాయి. అంతకు ముందు ఏడాది రీఫండ్‌లతోపోలిస్తే 8.9శాతం తగ్గినట్లు తేలింది. జిఎస్టీ రాబడులు ఆర్థికవృద్ధికి సంకేతాలుగా నిలుస్తాయి.




# ఎయిరిండియా విమానాల్లో వైఫై సేవలు!

**న్యూఢిల్లీ, జనవరి 1:** టాటాసన్స్ ధీనంలోని ఎయిర్ ఇండియా కీలకమైన నిర్ణయాన్ని కొత్త ఏడాది ప్రకటించింది. తన దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల్లో వైఫై ఇంటర్నెట్ కెనెక్టివిటీ సర్వీసులు అందించనున్నట్లు బుధవారం వెల్లడించింది. ఎయిర్‌బస్ ఎ 350, బోయింగ్ 787-9, సెలెక్ట్ ఎయిర్‌బస్ ఎ 321 నియో విమానాల్లో వైఫై కనెక్టివిటీ అందిస్తున్నట్లు వివరించింది. దేశీయంగా విమానాల్లో ఇన్‌ఫ్లైట్, వైఫై ఇంటర్నెట్ కనెక్టివిటీ ఆఫర్‌చేస్తున్న తొలి సంస్థగా టాటాసన్స్ ఎయిర్ ఇండియా నిలిచింది. గత ఏడాదిజులైలో అంతర్జాతీయ రూట్లలోనడిచే విమానాల్లో వైఫై సర్వీస్ ఆఫర్‌చేసింది విస్తారా ఎయిర్‌లైన్స్. అయితే నవంబరులో ఎయిర్ ఇండియాలో విలీనం అయింది. విమానప్రయాణీకులకు మొబైల్‌ఫోన్లు, లాప్‌టాప్‌లవంటి పరికరాల్లో వైఫైద్వారా ఇంటర్నెట్ సేవలు వినియోగించుకునేందుకు వెసులుబాటు కల్పించాలని టెలికాం గత నవంబరునెలలోనే ప్రకటించింది. పదివేల అడుగుల ఎత్తున ప్రయాణిస్తున్న విమానాల్లో ఈ వైఫై సేవలు అందుబాటులోకి తీసుకురావాలని వెల్లడించింది. ఈక్రమంలోనే దేశీయ రూట్లలోని విమానసర్వీసుల్లో వైఫై కనెక్టివిటీ తెస్తామని ఎయిర్ ఇండియా తెలిపింది. న్యూయార్క్, అండన్, పారిస్, సింగపూర్‌వంటి అంతర్జాతీయ రూట్లలోనడిచే ఎయిర్‌బస్, ఎ350, సెలెక్ట్ ఎయిర్‌బస్ ఎ 321 నియో, బోయింగ్ బి 787-9విమానాల్లో ఎయిర్ ఇండియా వైఫై సేవలుంటాయని తెలిపింది. పరిచయ కాలంలోభాగంగా దేశీయ సర్వీసుల్లో వైఫై సేవలు కాంప్లిమెంటరీ సేవలుగా అందిస్తారు. ప్రయాణీకులు విమానంలో ఉంటే ఒకటికంటే ఎక్కువ పరికరాలతో ఇంటర్నెట్‌తో కనెక్ట్ కావచ్చు. నెట్‌బ్రౌజింగ్; సోషల్‌మీడియా చాటింగ్ చేయవచ్చు. బంధు మిత్రులకు టెక్స్ట్ మెసేజ్‌లు పంపించవచ్చని ఎయిర్‌ఇండియా వెల్లడించింది.

# వేడుకల సందర్భంగా ముంబయిలో భారీగా ట్రాఫిక్ ఉల్లంఘనలు..

**ముంబయి, జనవరి 1:** కొత్త సంవత్సరం వేళ భారీ సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి సంబరాలు చేసుకునే విషయం తెలిసిందే. అయితే అదే సమయంలో వారు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. ఇలా దేశ ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో కొత్త యేడాది సంబరాల వేళ పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయి. ఒక్క రాత్రిలోనే 17,800 వాహనాదారులు నిబంధనలు ఉల్లంఘించినట్లు పోలీసులు పేర్కొన్నారు. న్యూఇయర్ వేడుకల సందర్భంగా నగరంలో పోలీసులు తెల్లవారుఝాము వరకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి వద్ద నుంచి మొత్తం రూ.89.19 లక్షలను జరిమానాల రూపంలో విధించినట్లు చెప్పారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, సిగ్నళ్లు జంప్ చేయడం, డ్రంకన్ డ్రైవ్ కేసులు వీటిల్లో ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నగరంలో 8 మంది అదనపు కమిషనర్లు, 29 మంది డిప్యూటీ కమిషనర్లు, 53 మంది అసిస్టెంట్ కమిషనర్లు, 2,184 మంది ఇన్‌స్పెక్టర్లు, 12 వేలకుపైగా కానిస్టేబుళ్లు రోడ్లపై విధులు నిర్వర్తించారని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

# సైబర్ నేరాలకు అడ్డాగా మారిన వాట్సప్

## కేంద్ర హోం శాఖ నివేదిక

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** సైబర్ నేరాలకు వాట్సప్ గ్రూపులు అడ్డాగా మారాయని కేంద్ర హోం శాఖ పేర్కొంది. ముఖ్యంగా మేసేజింగ్ యాప్ వాట్సప్ లోనే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆయా రాష్ట్రాలలో జరిగిన నేరాలపై విచారించిన హోం శాఖ ఈ మేరకు ఒక నివేదికను తయారు చేయడంతో పాటు దీనిపై అన్ని రాష్ట్రాలు అప్రమత్తంగా వుండాలని హెచ్చరించింది. సైబర్ నేరాలు పెరగడానికి ఇంటర్నెట్ వినియోగం కూడా ఒక కారణమని తేల్చిన హోం శాఖ దీనిని అరికట్టడం లేదా తక్కువగా వాడడం జరిగేది కాదని పేర్కొంది. ఈ క్రమంలోనే ఇంటర్నెట్‌లోని లొసుగులను ఆధారంగా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పంథాలో రెచ్చిపోతున్నారని, ఒక కోణంలో జరిగే నేరాలపై విచారణ కొలిక్కి వచ్చేలోగా మరో కోణంలో నేరాలు సాగుతున్నాయని హోం శాఖ అంతర్గత విచారణ తేల్చింది. ట్రేడింగ్ ఇన్వెస్ట్‌మెంట్, బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్, డిజిటల్ అరెస్టు ఈ తరహాలోనే పుట్టుకొచ్చాయని హోంశాఖ తన నివేదికలో తెలిపింది. ఇటీవలకాలంలో డిజిటల్ అరెస్టు పేరుతో దేశ వ్యాప్తంగా వందలాది మందిని భయపెట్టి వందల కోట్ల రూపాయలను సైబర్ నేరగాళ్లు దోచుకున్న విషయాన్ని ఈ సంద ర్భంగా హోం శాఖ ఉదహరించింది. ఈ తరహా మోసాలకు సైబర్ నేరగాళ్లు ఎక్కువగా మెసేజింగ్ ప్లాట్‌ఫాట్ వాట్సప్‌ను వాడుతున్నారని సైబర్ నిపుణులు తేల్చినట్లు హోం శాఖ వెల్లడించింది. వాట్సప్ వేదికగా నేరగాళ్లు ఎక్కువగా ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారని, దీని తరువాత ఈ జాబితాలో టెలిగ్రాం, ఇన్‌స్టాగ్రాం వున్నట్లు హోం శాఖ వెల్లడించింది. 2023..2024 ఏడాదిలో సైబర్ నేరాల జాబితాను హోం శాఖ తాజాగా వెల్లడించింది. 2024 మొదటి మూడు నెలల కాలంలో వాట్సప్ వేదికగా జరిగిన మోసాలకు సంబంధించి 43,797 ఫిర్యాదులు అందాయని ఆ నివేదికలోవుంది. టెలిగ్రాం మోసాలకు సంబంధించి 22,680, ఇన్‌స్టాగ్రాం వేదికగా జరిగే నేరాలకు సంబంధించి 19,800 ఫిర్యాదులు అందాయని హోంశాఖ వెల్లడించింది. కాగా ఈ నేరాలకోసం గూగుల్ సర్వీసెస్ ప్లాట్‌ఫాంలను మోస గాళ్లు ఉపయోగిసున్నట్లు హోం శాఖ తెలిపింది. కొంతమందిని లక్ష్యం చేసుకుని ప్రకటనలు ఇచ్చేందుకు గూగుల్ అడ్వర్టైజ్‌మెంట్ ప్లాట్‌ఫాంను వినియోగిస్తున్నట్లు హోంశాఖ విచారణలో తేలింది. ఈతరహామోసాలు, నేరాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. డిజిటల్ లెండింగ్ యాప్‌ల గురించి ఎప్పటికప్పుడు తెలు సుకునేందుకు ఆయా సామాజిక మాద్యమాలతో కలిసి పనిచేస్తున్నట్లు హోం శాఖ పేర్కొంది.

# భారత్-పాకిస్థాన్ మధ్య ఖైదీల అప్పగింతకు సంప్రదింపులు

**న్యూఢిల్లీ, జనవరి 1:** భారత్ పాకిస్థాన్‌లు రెండుదేశాలు కూడా ఖైదీలుగా చిక్కిన అమాయక పౌరులను విడిపించి పరస్పరం మార్చుకునేందుకు సంప్రదింపులు ప్రారంభించాయి. భారత్ మొత్తం 381 మంది పాక్‌లో ఖైదీలుగా ఉన్నారని, వారిలో 81 మంది మత్స్యకారులున్నట్లు తెలిపింది. అదే క్రమంలో పాకిస్థాన్‌కూడా 49 మంది ఖైదీలు, 217 మంది మత్స్యకారులు భారత్ జైళ్లలో ఉన్నట్లు వెల్లడించింది. తమ ఖైదీలు, మత్స్యకారులను సత్వరమే విడుదలకు సహకరించాలని భారత్ పాకిస్థాన్‌ను కోరింది. 2014నుంచి మొత్తం 2639 మంది మత్స్యకారులు, 71 మంది ఖైదీలను పాకిస్థాన్ భారత్‌కు అప్పగించింది. ద్వైవార్షిక పద్ధతిలో ఇలా పరస్పరం ఖైదీలను అప్పగించుకునే ప్రక్రియకు ఒప్పందం ఉంది. ఇప్పటికే భారత్ తమజాబితాను పాక్ విదేశాంగశాఖకు అందచేసింది. అలాగేపాకిస్థాన్‌కూడా 49 మంది పౌర ఖైదీలు, 217 మంది మత్స్యకారులు భారత్‌లో ఉన్నారని జాబితాను భారత్‌కు అంద చేసింది. మత్స్యకారులతోపాటు వారి పడవలు, ఆచూకీ గల్లంతయినట్లు చెపుతున్న రక్షణ సిబ్బంది వివరాలను కూడా అందించాలనికోరింది. ఇప్పటికే 183 మంది భారతజాతీయులు వారి శిక్షలను పూర్తిచేసుకున్నారని, అదనంగా భారత్ మరో 18 మంది భారత జాతీయులకు కాన్సులర్ కార్యాల యంతో సంప్రదించేందుకు వారిని అనుమతించాలని విజ్ఞప్తిచేసింది. వీరంతా ఇప్పటికీ పాక్ అధీనం లోనే ఉన్నారు. పాకిస్థాన్‌కూడా తమ ఖైదీల సంక్షేమం భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని కోరింది. భారత్ ఇప్పటికే వీరి పౌరసత్వ వివరాలను పరిశీలనచేస్తోంది. 76 మంది పాకిస్థానీలు ఖైదీలుగా ఉంటే మరికొందరు మత్స్యకారులు కూడా ఉన్నట్లు తెలిపింది. వారి జాతీయత ధృవీకరణ జరిగిన వెంటనే అప్పగింత కార్యక్రమం ప్రారంభం అవుతుంది. 2014 నుంచి 2639 మంది మత్స్యకారులు, 71 మంది పౌరులు కూడా పాకిస్థాన్‌నుంచి భారత్‌కు వచ్చేసారు. ప్రభుత్వం సంప్రదింపులు ఇతర చర్యల ద్వారానే వీరంతా రాగలిగారు. అలాగే 2023 సంవత్సరంలోనే 478 మంది మత్స్యకారులు, 13 మంది పౌర ఖైదీలను పాకిస్థాన్ భారత్‌కు అప్పగించింది.

# రోహిత్, కోహ్లీలపై వేటు

## ఆస్ట్రేలియాతోనే ఆఖరి టెస్టు



**ఢిల్లీ:** అద్భుత బ్యా టింగ్‌తో జట్టును ముందుకు నడిపించాల్సిన ఈఇద్దరు అగ్రశేణి ఆటగాళ్ల వరుసగా విఫలమవడం, అదీ ఆస్ట్రేలియా వంటి కీలకమైన సిరీస్‌లో మరీ పేలవంగా ఆడటంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సిడ్నీలో జరగనున్న ఆఖరిదైన ఐదో టెస్టులో వారిని కొనసాగిస్తారా లేదా అనేది సందిగ్ధం నెలకొంది. భారత్ జట్టును తమ భుజస్కంధాలపై నడిపించిన ఇద్దరు బ్యాటింగ్ అతిరథుల టెస్ట్ క్రికెట్ జీవితానికి త్వరలో తెరపడే అవకాశం ఉంది. ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సిరీస్ లో కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీల బ్యాటింగ్ ప్రదర్శన చూస్తే అది నిజమే అనిపిస్తుంది. పెర్త్‌లో జగిన తొలి టెస్టులోని రెండో ఇన్నింగ్స్ సెంచరీతో అజేయంగా నిలిచిన 36 ఏళ్ళ కోహ్లీ, ఆ తర్వాత చెప్పుకో దగ్గ రీతిలో రాణించలేకపోయాడు. ఇక వ్యక్తిగత కారణాల వల్ల తొలి టెస్టుకి దూరమైన రోహిత్ శర్మ ఈ సిరీస్‌లో దారుణంగా విఫలమవుతున్నాడు. నిజానికి కోహ్లీ, రోహిత్ దశాబ్దానికిపైగా భారత బ్యాటింగ్‌ను తమ భుజాలపైమోస్తున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే ఈ ఇద్దరు సూపర్ స్టార్లు టెస్టుల్లో ఆడటం ఇక కష్టమే అనిపిస్తోంది. ఇక సోమవారం మెల్బోర్న్లో జరిగిన నాలుగో టెస్టులో ఓటమితో భారత్ వచ్చే ఏడాది లార్డ్స్‌లో జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అర్హత సాధించడం కష్టంగానేక నిపిస్తోంది. ఏదో అద్భుతం జరిగితేనే తప్ప ప్రపంచ టెస్ట్ ఛాంపి యన్‌షిప్ ఫైనల్స్‌కు భారత్ అర్హత సాధించడం దాదాపు లేనట్టే. నాలుగో టెస్టులో ఓటమితో భారత్ అవ కాశాలు దాదాపు మృగ్య మయ్యాయనే చెప్పాలి. ఈ నేపథ్యంలో రోహిత్, కోహ్లీలను జట్టులో కొనసాగించడం జట్టు మేనేజెమెంట్‌కు తలకు మించిన భారం కావచ్చు. కనీసం చివరి టెస్టులో విజయం సాధిస్తే, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అర్హత సాధించడానికి భారత్‌కి కొద్దిపాటి అవకాశమన్నా ఉంటుంది. మెల్‌బోర్న్‌లో రెండో ఇన్నింగ్స్ లో 40 బంతుల్లో 9 పరుగులు చేసిన రోహిత్, ఈ సిరీస్‌లో మొత్తం ఐదు ఇన్నింగ్స్‌లో 6.20 సగటుతో మొత్తం 31 పరుగులు మాత్రమే సాధించాడు. ఈ నేపథ్యంలో రోహిత్‌పై వేటు తప్పనిసరిగా కనిపిస్తోంది.

## మహిళల వన్డే ర్యాంక్‌ల్లో
# దీప్తి నం.5



**ఢిల్లీ:** టీమిండియా ఆఫ్‌స్పిన్నర్ దీప్తి శర్మ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) విమెన్స్ వన్డే ర్యాంక్‌ను మెరుగుపరుచుకుంది. ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకుల్లో దీప్తి 665 పాయింట్లతో ఒక స్థానం మెరుగుపరచుకుని ఐదో ర్యాంక్‌లో నిలిచింది. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్ల సిరీస్‌లో దీప్తి 8 వికెట్లు తీయడం ర్యాంక్ మెరుగుపరచుకునేందుకు దోహదం చేసింది. ఇక బ్యాటింగ్ విభాగంలో స్మృతి మంధాన 720 పాయింట్లతో గతంలో ఉన్న ర్యాంక్ కంటే ఒకటి కిందకు పడి మూడో స్థానంలో నిలిచింది. కాగా లారా వోల్‌వర్త్ 733 పాయింట్లు, చామిరి ఆటపట్టు 733 పాయింట్లుతో వరుసగా తొలి రెండు ర్యాంక్‌ల్లో ఉన్నారు. జెమీమా రొడ్రిగ్స్ 537 పాయింట్లతో 22వ ర్యాంక్‌లోకి దూసుకురాగా, రిచా ఘోష్ 448 పాయింట్లతో ఏడు స్థానాలు పైకి ఎగబాకి 41వ ర్యాంక్‌ను సాధించింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ మూడు స్థానాలు దిగజారి 13వ ర్యాంక్‌లో నిలిచింది.

## ఇయర్ ఆఫ్ ది బెస్ట్ ఉమెన్ క్రికెటర్స్..
# భారత్‌కు దక్కని చోటు
### నామినేషన్లను ప్రకటించిన ఐసిసి

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) 2024 సంవత్సరానికి సంబంధించి బెస్ట్ వుమెన్స్ క్రికెటర్స్ నామినేషన్ జాబితాను విడుదల చేసింది. అయితే, ఈ జాబితాలో ఒక్క ఇండియన్ వుమెన్ క్రికెటర్ సైతం చోటు దక్కించుకోలేకపోయింది. ఈ జాబితాలో శ్రీలంక కెప్టెన్ చమరి అటపట్టు, న్యూజిలాండ్ క్రికెటర్ అమేలియా కెర్, ఆస్ట్రేలియాకు చెందిన అన్నాబెల్ సదర్లాండ్, దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ పేర్లు ఉన్నాయి. కాగా టీమిండియా తరఫున స్మృతిమంధాన ఈఏడాది అత్యుత్తమ ప్రదర్శన కనబరి









చింది. అయినా బెస్ట్ ప్లేయర్‌గా అవార్డుకు నామినేట్ కాలేకపోయింది. శ్రీలంక కెప్టెన్ చమరి అటపట్టు చాలాకాలంగా బ్యాట్‌తో అద్భుతాలు చేస్తుందని ఐసీసీ పేర్కొంది. ఐసీసీ వుమెన్స్ర్యాకింగ్స్‌లో వన్డేలతోపాటు, టీ20ల్లోనూ బ్యాట్స్‌వుమెన్, ఆల్ రౌండర్స్‌లో టాప్10 ప్లేయర్లలో చమరి కొనసాగుతున్నది. ఆమె ఈ ఏడాది అన్ని ఫార్మాట్లలో 1000 కంటే ఎక్కువ పరుగులు చేయడంతో పాటు, 30 వికెట్లు పడగొట్టింది. ఈ ఏడాది మహిళా క్రికెట్‌లో అత్యంత ప్రభావవంతమైన క్రీడాకారిణిగా చమరి తన స్థానాన్ని నిలుపుకున్నది. చమరి తొమ్మిది వన్డేల్లో 65.42 సగటుతో 458 పరుగులు చేసి, తొమ్మిది వికెట్లు పడగొట్టింది. 21 టీ20 ఇంటర్నేషనల్స్‌లో 720 పరుగులు చేసి.. 21 వికెట్లు తీసింది. అమేలియా కెర్ తన అద్భుతమైన ఆటతీరుతో ఇక న్యూజిలాండ్ వుమెన్స్ టీమ్‌ను టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలుపవడంతో కీలకపాత్ర పోషించింది. దక్షిణాఫ్రికా క్రికెటర్ లారా వోల్వార్డ్ వన్డేలతో పాటు, టీ20 ప్రపంచకప్‌లో అత్యధికంగా పనులు చేసి బెస్ట్ క్రికెటర్ అవార్డు రేసులో నిలిచింది. వోల్వార్డ్ 12 వన్డేల్లో 87.12 సగటుతో 697 పరుగులు చేసింది. అత్యధిక స్కోరు 184 నాటౌట్. మూడు టెస్టుల్లో 223 పరుగులు చేసింది. 9 టీ20 మ్యాచ్‌లలో 39.58 సగటుతో 673 పరుగులు చేయగా, బెస్ట్ స్కోర్ 102. అలాగే, ఆస్ట్రేలియా క్రికెటర్ అన్నాబెల్ సదర్లాండ్ సైతం అవార్డు రేసులో నిలిచింది. ఈ ఏడాది 12 వన్డేల్లో 369 పరుగులు, 13 వికెట్లు తీసి ఆల్ రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది.







# చెస్ ఛాంపియన్‌షిప్‌లో.. వైశాలికి కాంస్యం

### కోనేరు హంపికి చేజారిన అవకాశం
### క్వార్టర్స్‌కు చేరకుండానే వెనుకబడిన అర్జున్

**ఢిల్లీ:** భారత గ్రాండ్మాస్టర్ ఆర్ వైశాలి ఫిడ్డే వరల్డ్ బ్లిట్జ్ చెస్ చాంపియన్‌షిప్‌లో సత్తా చూపి కాంస్య పతకాన్ని సాధించింది. క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టిన అమె మహిళల విభాగంలో చైనాకు చెందిన జు జినార్‌తో బుధవారం న్యూయార్క్‌లో జరిగిన టోర్నీలో తలపడగా, 2,5-1,5 తేడాతో గెలిచింది. ఇక తొలి రోజు క్వాలిఫయింగ్ దశలో 11 గేమ్‌లలో కలిపి ఆమెకు మొత్తం 9.5 పాయింట్లతో అగ్ర స్థానంలో నిలిచింది. 8 గేముల్లో గెలిచిన వైశాలి 3 గేమ్‌లను డ్రా చేసుకుంది. తొలి నాలుగు గేమ్‌లను వరుసగా గెలుచుకొని 23 ఏళ్ల వైశాలి శుభారంభం చేసింది. ఐదో గేమ్‌లో ఆమెకు రష్యాకు చెందిన మాజీ బ్లిట్జ్ వరల్డ్ చాంపియన్ కేటరీనా లాగ్నోతో గట్టిపోటీ ఎదురైంది. హోరాహోరీ సమరం తర్వాత ఈ గేమ్ డ్రాగా ముగిసింది. ఆ తర్వాత వైశాలి వరుసగా ఆరు, ఏడు, ఎనిమిదో గేమ్‌ల్లో విజయాలు సొంతం చేసుకుంది. ఎనిమిదో రౌండ్లో ప్రస్తుత వరల్డ్ బ్లిట్జ్ చాంపియన్ వలెంటినా గునీనా (రష్యా) పైగెలవడం ఆమె ముందంజ వేయడంలో కీలకంగా మారింది. 9వ రౌండ్‌ను డ్రా గా ముగించుకున్న అనంతరం, 10వ గేమ్‌లో పొలినా షువలోవా (రష్యా)ను ఓడించడంతో వైశాలికి అగ్ర స్థానం ఖాయమైంది. దాంతో అమెరికాకు చెందిన కారిసా ఇపోత్ జరిగిన 11వ గేమ్‌ను చకచకా 9 ఎత్తుల్లోనే డ్రా చేసుకొని వైశాలి క్వాలిఫయింగ్ దశలో నంబర్ వన్‌గా నిలిచింది. కాగా వరల్డ్ ర్యాపిడ్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన కోనేరు హంపి నాకౌట్‌కు చేరలేకపోయింది. 11 రౌండ్ల తర్వాత మొత్తం 8 పాయింట్లతో ఆమె 9వ స్థానంతో ముగించింది. 8 గేమ్‌లను గెలిచిన హంపి మరో 3 గేమ్‌ల్లో పరాజయం పాలైంది. ఎనిమిదో రౌండ్‌లో మరో భారత ప్లేయర్ దివ్య దేశ్ముఖ్ చేతిలో అనూహ్యంగా ఓడటం హంపి అవకాశాలను దెబ్బ తీసింది. ఇతర భారత క్రీడాకారిణులు దివ్య దేశ్ముఖ్ (7 పాయింట్లు) 18వ ర్యాంక్‌లో, వంతిక అగర్వాల్ (7 పాయింట్లు) 19వ ర్యాంక్‌లో, ద్రోణవల్లి హారిక (7 పాయింట్లు) 22వ ర్యాంక్‌లో, నూతక్కి ప్రియాంక (5 పా యింట్లు) 70వ ర్యాంక్‌లో, పద్మిని రౌత్ (5 పాయింట్లు) 71వ ర్యాంక్‌లో, సాహితి వర్షిణి (4.5 పాయింట్లు) 76వ ర్యాంక్‌లో నిలిచారు. కాగా పురుషుల (ఓపెన్) విభాగంలో భారత ఆటగాళ్లలో ఎవరూ క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించలేకపోయారు. మొత్తం 13 రౌండ్ల తర్వాత భారత్ నుంచి అత్యుత్తమంగా ప్రజ్ఞానందమ 8.5 పాయింట్లతో 23వ స్థానంతో ముగించగా, రౌనక్ సాధ్వానికి 35వ స్థానం (8 పాయింట్లు) దక్కింది. ఇరిగేశి అర్జున్ 7 పాయింట్లు మాత్రమే సాధించి 64వ స్థానంతో సరిపెట్టుకున్నాడు. తొలి 5 గేమ్‌లో గెలిచి అగ్ర స్థానంతో ముందుకు దూసుకుపోయిన అర్జున్‌కు ఆ తర్వాత 5 రౌండ్లలో 2 ఓడి, 2 డ్రా చేసుకున్న అతను ఒకటే గేమ్ గెలవగలిగాడు. ఆఖరి 3 రౌండ్లలో వరుసగా అనీశ్ గిరి (నెదర్లాండ్స్), డెనిస్ లజావిక్ (రష్యా), కజీబెక్ నొగర్బెక్ (కజకిస్తాన్)ల చేతుల్లో ఓడటంతో రేసులో అర్జున్ పూర్తిగా వెనుకబడిపోయాడు.

## టెస్ట్ ర్యాంకింగ్స్‌లో
# బుమ్రాదే అగ్ర స్థానం
### 907 రేటింగ్ పాయింట్లతో భారత్ బౌలర్‌గా రికార్డు



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ టెస్టుర్యాకింగ్‌లో (ఐసీసీ) టీమిండియా పేసుగుర్రం జస్ప్రిత్ బుమ్రా సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన భారత బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. తాజాగావిడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా 907 రేటింగ్ పాయింట్లు సాధించి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. బుమ్రాకు ముందు అత్యధిక రేటింగ్ పాయింఉట్ల కలిగిన భారత్ బౌలర్‌గా రవిచంద్రన్ అశ్విన్ ఉన్నాడు. యాష్ 2016లో 904 రేటింగ్ పాయింట్లు సాధించాడు. తాజాగా బుమ్రా అశ్విన్ రికార్డును బద్దలు కొట్టి భారత్ తరఫున అల్ టైమ్ గ్రేట్ రికార్డును నెలకొల్పాడు. బుమ్రా తర్వాత స్థానంలో జోష్ హాజిల్ వుడ్ 843 పాయింట్లతో ఉన్నాడు. వీరిద్దరికి మధ్య 64 రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం ఉంది. వీరిద్దరి తర్వాత 837 పాయింట్లతో కమిన్స్, 832 పాయింట్లతో రబాడ, 803 పాయింట్లతో మార్కో జెన్సెన్, 782 పాయింట్లతో మ్యాట్ హెన్రీ, 772 పాయింట్లతో నాథన్ లియోన్, 768 పాయింట్లుతో ప్రభాత్ జయసూర్య, 751 పాయింట్లతో నౌమన్ అలీ, 750 పాయింట్లతో రవీంద్ర జడేజా ఉన్నారు. ఇక మొత్తంగా టెస్ట్ క్రికెట్ చరిత్రో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన బౌలర్ల జాబితాలో ఇంగ్లండ్ సీమర్లు సిడ్నీ బార్న్స్ 932 పాయింట్లు, జార్జ్ లోమన్ 931 పాయింట్లు, పాక్ మాజీ పేసర్ ఇమ్రాన్ ఖాన్ 922 పాయింట్లు, శ్రీలంక స్పిన్ దిగ్గజం ముత్తయ్య మురళీధరన్ 920 పాయింట్లుతో మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నారు. కాగా బ్యాటింగ్ విభాగంలో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన భారత్ బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ కొనసాగుతున్నాడు. గతంలో 937 పాయింట్లు సాధించి, భారత్ తరఫున ఏ ఇతర బ్యాటర్ ఇన్ని పాయింట్లు సాధించ లేదు. ఇక భారత్ స్టార్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ 4వ స్థానానికి ఎగబాకాడు. ఆస్ట్రేలియాతో నాలుగో టెస్టులో రెండు భారీ అర్థ సెంచరీలు చేసిన జైస్వాల్ తన రేటింగ్ పాయింట్లను 854కు పెంచుకున్నాడు. అలాగే ఇంగ్లండ్ స్టార్ జో రూట్ 895 పాయింట్లతో నంబర్ వన్ టెస్ట్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. 876 పాయింట్లతో హ్యారీ బ్రూక్, 867 పాయింట్లతో కేన్ విలియమ్సన్, 780 పాయింట్లతో జైస్వాల్, ట్రవిస్ హెడ్ టాప్-5 టెస్ట్ బ్యాటర్లుగ ఖకొనసాగుతున్నారు.

## వాణిజ్యం

# కొత్త యేడాది లాభాలతో బోణీ



**ముంబై, జనవరి 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు 2025 జనవరి 1న మంచి లాభాలు నమోదు చేశాయి. ముంబై స్టాక్ ఎక్స్ఛేంజీ సూచి సెన్సెక్స్ 368 పాయింట్లు పెరిగి 78,507.41 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచి నిఫ్టీ 98 పాయింట్లు పుంజుకొని 23,742.90 వద్ద సెషన్ ముగించింది. ఈక్రమం లోనే ప్రముఖ రియాల్టీ స్టాక్ ప్రోజోన్ రియాల్టీ లిమిటెడ్ ఇన్వెస్టర్లకు కాసుల పంట పండించింది. ఒక్క సెషన్లోనే 20 శాతం దూసుకెళ్లింది. ముందటి సెషన్లో అంటే 2024, డిసెంబర్ 31న రూ.27.71 వద్ద ముగియగా బుధ వారం మంచి లాభాలతోనే రూ.29.85 వద్ద ఓపెన్‌అయింది. తర్వాత కాసేపటికే 20శాతం అప్పర్ సర్క్యూట్ కొట్టింది. చివరకు 19.99 శాతం లాభంతో రూ.33.25 వద్ద సెషన్ ముగించింది. ఇక కంపెనీ మార్కెట్ విలువ ఈ క్రమంలోనే రూ. 507.40 కోట్లకు చేరింది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 44.80 వద్ద ఉండగా.. 52 వారాల కనిష్టధర రూ.20.91 గా ఉంది. కంపెనీ ఇప్పుడు చేసిన ఒక్క ప్రకటనతోనే భారీగా దూసుకెళ్లింది. దాదాపు 3.96 కోట్ల ఈక్విటీ షేర్లను ఓపెన్ ఆఫర్‌లో కొనుగోలు చేసేందుకు ప్రకటించింది. కంపెనీ మొత్తం ఈక్విటీలో ఇది 26 శాతం వాటాకు సమానం. ఇక్కడ ఒక్కో షేరు ధరను రూ. 25గా ప్రకటించింది. ఇక ఇందులో భాగంగా మొత్తం రూ. 99.19 కోట్లు వస్తాయని తెలుస్తోంది. అయితే ఈ స్టాక్ ఇప్పటికీ 52 వారాల గరిష్ఠ ధర అయిన రూ.44.90కి 26 శాతం దూరంలోనే ఉంది. 2024 ఫిబ్రవరిలో ఇలా ఆల్ టైమ్ హైని తాకిందని చెప్పొచ్చు. ఇక గత 5 రోజుల్లో ఈ షేరు 32 శాతం పుంజుకుంది. నెల రోజుల్లో 37 శాతం పుంజుకుంది. 6 నెలల్లో చూస్తే 10 శాతానికిపైగా పెరిగింది. ఏడాదిలో చూస్తే ఒక శాతానికిపైగా పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరం సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఈ కంపెనీ రూ.1.33 కోట్ల నికర నష్టం ప్రకటించింది. ఇక ఇదే అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ.1.39 కోట్ల లాభం ఉండేది.

## అదానీ స్మార్ట్ మీటర్ల ప్రాజెక్ట్ రద్దు



**చెన్నై, జనవరి 1:** ఆదానీ గ్రూప్‌నకు తమిళ నాడు ప్రభుత్వం షాకిచ్చింది. స్మార్ట్‌మోటర్ల కొనుగోలుకు సంబంధించిన గ్లోబల్ టెండర్లను రద్దు చేసింది. అందరికంటే తక్కువ ధరకు అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ కోట్ చేసినప్పటికీ, అధిక ధర ఉందన్న కారణంతో టెండర్లను తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ ఈ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే కొత్త టెండరును ఆహ్వానించనున్నారు. చెన్నై సహా తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టుతో పాటు ఎనిమిదిలో ప్యాకేజీ1లో భాగంగా 82 లక్షల స్మార్ట్ మీటర్ల కొనుగోలుకు టెండరు ఆహ్వానించారు. సెంటర్ ఫండెడ్ రివామ్ప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ పథకం కింద రూ.18వేల కోట్లతో డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఓన్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో స్మార్ట్ మీటర్లను టార్గెడ్కో ఏర్పాటు చేయనుంది. ఏప్రిల్, ఆగస్టులో టెండర్లు ఆహ్వానించగా.. ఏఈఎస్ఎల్ తక్కువధరతో టెండరు వేసింది. ధర తగ్గింపుపై ఏఈఎస్ఎల్ సంస్థతో మంతనాలు కూడా జరిగాయి. సంస్థ ఆమోదయోగ్యంగా లేకపోవడంతో టెండరును రద్దు చేసింది. మొదటి ప్యాకేజీతో ఇతర మూడు ప్యాకేజీల టెండరు రద్దుచేశారు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాల విషయంలో అదానీ గ్రూప్ గౌతమ్‌అదానీపై ఆరోపణలు వచ్చినవేళ తమిళనాడు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ ఖండించింది.

## అమల్లోకి వచ్చిన మార్పులు ఇవే..

**న్యూఢిల్లీ, జనవరి 1:** విధానాల మెరుగుదల, సేవలవిస్తరణ, సులభతరం చేయడంలో భాగంగా పలు ప్రభుత్వ విభాగాలు చేపట్టిన ఆర్థిక సంబంధమైన కొన్ని మార్పులు (జనవరి 1, 2025) నుంచి అమల్లోకి వచ్చాయి. సామాన్యుల నుంచి పన్ను చెల్లింపుదార్ల వరకు ప్రభావితం కానున్న ఆ రూల్స్‌పై అవగాహన పొందడం ప్రయోజనకరం. మరి, ఆ వివరాలు మీరూ తెలుసుకోండి.

**ఈపీఎఫ్‌వో కొత్త రూల్** కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థలో (సీపీపీఎస్) భాగంగా పెన్షన్ ఉపసంహరణను ఈపీఎఫ్‌వో క్రమబద్ధీకరించిది. దీంతో, పెన్షన్ ఉపసంహరణ మరింత సులభంగా మారింది. పెన్షనర్లు ఇకపై దేశంలోని ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్‌ను ఉపసంహరించుకోవచ్చు. అదనపు ధ్రువీకరణ ఇబ్బందులు కూడా తొలగిపోనున్నాయి. మరోవైపు, ఈపీఎఫ్‌వో త్వరలోనే ఏటీఎం కార్డులను జారీ చేయనుంది. ఈ విధానం అందుబాటులోకి వస్తే ఈపీఎఫ్‌వో చందాదారులు 24 గంటలపాటు డబ్బును విత్‌డ్రా చేసుకునే అవకాశం దక్కుతుంది. అంతేకాదు, ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్ పరిమితిని కూడా ప్రభుత్వం ఈ ఏడాది తొలగించే అవకాశాలు ఉన్నాయి.

**జీఎస్టీ విధానంలో కీలక మార్పులు** జీఎస్టీ పోర్టల్‌లో మెరుగైన భద్రత కోసం పన్ను చెల్లింపుదారులు జనవరి 1 నుంచి మల్టీఫ్యాక్టర్ అథెంటికేషన్‌ను పాటించడం తప్పనిసరి అని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. మరోవైపు, 180 రోజుల కంటే పాత బేస్ డాక్యుమెంట్లకు ఈవే బిల్లులు (ఈడబ్ల్యూబీలు) జనరేట్ కావు.




**ఫీచర్ ఫోన్లలో యూపీఐ పేమెంట్స్ పరిమితి పెంపు** యూపీఐ 123పే ద్వారా ఫీచర్ ఫోన్లలో పేమెంట్లు చేస్తున్నవారు రోజుకు గరిష్ఠంగా రూ.10,000వరకు చెల్లింపులు చేసుకోవచ్చు. ఇందుకుఅనుగుణంగా మునుపటి రూ.5,000 పరిమితిని ఆర్బీఐ పెంచింది. ఇటీవలే సర్క్యులర్‌ను కూడా జారీ చేసింది.

**రూ.2 లక్షల వరకు హామీ లేని రైతు రుణం** దేశంలోని రైతులు ఇకపై రూ.2లక్షల వరకు హామీలేని బ్యాంక్ రుణాన్ని పొందవచ్చు. ఈ మేరకు మునుపటి రూ.1.60 లక్షల పరిమితిని ఆర్బీఐ పెంచింది. ఈ కొత్తనిబంధన రైతులకు మరింత ఉపశమనం కల్పించనుంది. రైతుపెట్టుబడికి ఈవిధానం మరింత దోహదపడనుంది.

**హెచ్1బీ వీసా ప్రక్రియలో మార్పులు** భారతదేశంలోని నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా దరఖాస్తుదారులు తమ వీసా అపాయింట్‌మెంట్‌ను ఉచిత రీషెడ్యూల్ చేసుకోవచ్చు. అయితే, రెండవసారి రీషెడ్యూల్ చేయాలనుకుంటే కొత్త దరఖాస్తుతో పాటు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం ఉంటుంది. అపాయింట్‌మెంట్ షెడ్యూలింగ్ ప్రక్రియను సజావుగా కొనసాగించేందుకు ఈ విధానాన్ని తీసుకొచ్చారు. మరోవైపు, జనవరి 17నుంచి హెచ్1 వీసా ప్రక్రియ అప్‌డేట్ కానుంది.

## ఈజ్‌మై ట్రిప్ సిఇఒ నిశాంత్ పిట్టి గుడ్‌బై




**ముంబై, డిసెంబరు 1:** దేశీయ ప్రయాణ సంస్థ ఈజ్ మైట్రిప్ మాతృసంస్థ అయిన ఈజ్ మై ట్రిప్ ప్లానర్స్ లిమిటెడ్ సీఈఓ నిశాంత్ పిట్టి తన పదవికి రాజీనామా చేశారు. కో- ప్రమోటర్లలో ఒకరైన నిశాంత్.. వ్యక్తిగత కారణాల రీత్యా జనవరి 1 పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు (జనవరి 1) రాజీనామా చేశారు. దీంతో తన సోదరుడు రికాంత్ పిట్టిని సీఈఓగా కంపెనీ నియమించింది. ఈ విషయాన్ని తన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ సంస్థలో ప్రదర్శించింది. నిశాంత్ పిట్టి 2008లో కంపెనీ బోర్డులో చేరారు. గతేడాది మేలో ఐదేళ్ల కాలానికిగానూ ఆయన్ని తిరిగి బోర్డులోకి తీసుకున్నారు. పిట్టి డిసెంబరు 31న 1.4 శాతం వాటాను ఓపెన్ మార్కెట్ ద్వారా విక్రయించారు. వాటాను తగ్గించుకున్న మరుసటి రోజే పదవికి రాజీనామా చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు నష్టాల్లో జారుకున్నాయి. ప్రస్తుతం కంపెనీ షేర్ విలువ 15.77రూపాయలుగా ట్రేడయింది.

## దిగివచ్చిన వంట గ్యాస్ ధరలు

**ముంబై, జనవరి 1:** వంటింటి మహిళలకు కొత్త ఏడాది 2025 మొదటి రోజున కేంద్ర ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. దీంతో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధర ఇప్పుడు తగ్గింది. ఏంటంటే ప్రభుత్వ చమురు కంపెనీలు జనవరి 1 తేదీ నుంచి ఎల్‌పీజీ సిలిండర్ల ధరలను రూ.14.50 తగ్గించాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో ఎల్‌పీజీ సిలిండర్ కొత్త ధర రూ.1818.50 నుంచి రూ.1804కి చేరింది. అయితే డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ల ధరలో ఎలాంటి మార్పు లేదు. తక్కువ ధరకే ఎల్‌పీజీ సిలిండర్ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రతి నెలా ఒకటో తేదీన 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ల ధరలను సమీక్షించి కొత్త ధరను ప్రకటిస్తాయి. అలాగే కొత్త సంవత్సరం సందర్భంగా గ్యాస్ కస్టమర్లకు రిలీఫ్ ఇస్తూ ఆయిల్ కంపెనీలు 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ల ధరలను తగ్గించాలని నిర్ణయించాయి. దింతో 1 జనవరి 2025 నుండి ఢిల్లీలో 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ రీఫిల్ ధర ఇప్పుడు రూ. 1804, అయితే అంతకుముందు మీరు రూ. 1818.50 చెల్లించాల్సి ఉండేది. కోల్‌కతాలో కూడా ధరలు తగ్గి రూ.1911కి చేరాయి, దీనికి ముందుగా రూ.1927గా ఉంది. దేశ రాజధాని ముంబైలో సిలిండర్ ధర రూ.1756 కి తగ్గింది, ఇంతకుముందుగా రూ.1771గా ఉండేది. చెన్నైలో సిలిండర్ ధర రూ. 1966 చేరింది, దీనికి ముందు మీరు రూ.1980.50గా ఉంది. బీహార్ రాజధాని పాట్నాలో 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ ధర రూ.2095. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో రూ.1925, నోయిడా అంటే గౌతమ్‌బుద్ధనగర్‌లో రూ.1802.50 చెల్లించాల్సి ఉంటుంది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ ను ధర రూ.2073, జార్ఖండ్ రాజధాని రాంచీలో రూ. 1962.50. హైదరాబాద్‌లో దేశీయ ఎల్‌పిజి (14.2 కిలోలు) ధర రూ.855.00గా ఉంది. కమర్షియల్ 19 కేజీల సిలిండర్ ధర రూ.16 తగ్గి రూ.2,028గా ఉంది. ఇప్పుడు హోటల్ రెస్టారెంట్లలో ఫుడ్ తింటే మీజేబుపై బిల్లు భారంగా ఉండదు.



## యూరప్‌కు ఆగిన గ్యాస్ ఎగుమతులు

**మాస్కో, జనవరి 1:** రష్యా నుంచి ఉక్రెయిన్ మీదుగా యూరప్‌కు పైప్‌లైన్ ద్వారా జరిగే సహజవాయువు (నేచురల్ గ్యాస్) ఎగుమతులు కొత్త సంవత్సరం వేళ నిలిచిపోయాయి. రష్యా, ఉక్రెయిన్ల మధ్య ప్రస్తుతం యుద్ధం జరుగుతుండడంతో రెండు దేశాల మధ్య కొత్త ఒప్పందం కుదరలేదు. ఐదు సంవత్సరాల గ్యాస్ సరఫరా ఒప్పంద కాలపరిమితి బుధవారం (జనవరి1) ఉదయం ముగిసింది. దీంతో రష్యాఉక్రెయిన్ రూట్‌లో గ్యాస్ ఎగుమతులు నిలిచిపోయాయి. రష్యా నుంచి మా దేశం ద్వారా యూరప్కు సహజవాయువు సరఫరాను ఆపివేశాం. దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాం. దీనితో రష్యాకు భారీ నష్టం రావచ్చు. అయినా రష్యా గ్యాస్ వాడకాన్ని చాలా వరకు యూరప్ దేశాలు తగ్గించాయి అని ఉక్రెయిన్ ఇంధన శాఖ మంత్రి తెలిపారు. అయితే రష్యా యూరప్‌లోని తన మిగిలిన కస్టమర్లకు టర్కీ మీదుగా పైప్లైన ద్వారా గ్యాస్ ఎగుమతులు కొనసాగుతున్నాయి. గ్యాస్ సరఫరా నిలిపివేయడం వల్ల ఉక్రెయిన్‌కు ఏడాదికి రూ.7వేల కోట్ల వరకు పైడ్‌లైన్ ఫీజు నష్టం రానుండగా రష్యాకు రూ.45వేల కోట్ల వరకు నష్టం రావచ్చని అంచనా వేస్తున్నారు. 2022 ఫిబ్రవరి నుంచి రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps